www.voodayam.com

Estd.1999

వుదయం

గుంటూరు | గురువారం, డిసెంబర్ 11, 2025 | VOODAYAM TELUGU DAILY | సంపుటి : 12 | సంచిక : 291 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

Simultaneously Published from Guntu, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal | www.voodayam.com | Follow us on Social Media : /voodayam

శాఖలు చేసిన పనులన్నీ రికార్డుల్లో ఉన్నాయి

ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు, చేర్పులు : సీఎం చంద్రబాబు

పథకాలు, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి

హెచ్‌వోడీల సదస్సులో మంత్రులకు చంద్రబాబు దిశానిర్దేశం

వుదయం, అమరావతి:

ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు, చేర్పులు జరగాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి శాఖ చేసిన పనులన్నీ తన వద్ద రికార్డు రూపంలో ఉన్నాయని చెప్పారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీల సదస్సు నిర్వహించారు. వృద్ధిరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని దిశానిర్దేశం చేశారు. ''అనంతపురం వేరుశనగ రైతులకు దేశంలోనే తొలిసారి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. ఆ జిల్లాలో కరవు తీర్చేందుకు ఇజ్రాయెల్ సాంకేతికతను పరిశీలించాం. రాయలసీమలో పశువులకు గడ్డి కూడా దొరకని పరిస్థితి ఉండేది. అనంతపురం జిల్లాలో నాణ్యమైన వేరుశనగ పండేలా చర్యలు చేపట్టాం. అన్నా హజారే, రాజేంద్ర సింగ్ స్ఫూర్తితో జలసంరక్షణ చేపట్టాం. రాయలసీమలో ఇప్పుడు భూగర్భజలాలు పైకి వచ్చాయి. భూగర్భజలాలు 3 మీటర్లకు చేరితే ఖర్చుపెట్టే బడ్జెట్ తగ్గుతుంది. సౌరశక్తి వినియోగించుకుంటే విద్యుత్ డిమాండ్ బాగా తగ్గుతుంది. ఈ ఏడాది కరెంట్ ఛార్జీలు పెంచం. దేశంలో ఇండస్ట్రియల్ పార్కులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం మనదే'' అని చంద్రబాబు అన్నారు.

ఏపీ విద్యావిధానం భేష్

కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రశంస

న్యూ ఢిల్లీ:

ఆంధ్రప్రదేశ్‌లో మంచి విద్యా విధానాలు అమలు చేస్తున్నారని కేంద్రవిద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రశంసించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో పాఠశాలలు అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. బుధవారం రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ.. ''సీఎస్ఆర్ నిధులతో ఏపీలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం బాగుంది. ఇతర రాష్ట్రాలకు కూడా అలాంటి విధానాలు అవలంభించవచ్చు. ఆంధ్రా మోడల్ బాగుంది, ఇతర రాష్ట్రాలూ మంచి సృజనాత్మక విధానాలు అవలంభిస్తున్నాయి. ఏపీలో నాణ్యమైన విద్యా విధానం అమల్లో చంద్రబాబు, లోకేశ్ చొరవ బాగుంది'' అని కితాబిచ్చారు.

'పల్లెల కోసమే'

పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నా..

ఉద్యోగులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాటామంతీ

- పంచాయతీరాజ్‌లో పదివేల మందికి పదోన్నతులు
- పనులు చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లించాలి
- జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలి

వుదయం, మంగళగిరి:

పల్లెలే దేశానికి వెన్నెముక అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో ఆయన మాటామంతీ నిర్వహించారు. ఉద్యోగులు శాఖాపరమైన సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడారు. ''పల్లెల కోసమే పంచాయతీరాజ్ శాఖ తీసుకున్నా. పదేపదే సమీక్షలు నిర్వహించి సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. పంచాయతీరాజ్ శాఖలో పదోన్నతులు ఇవ్వకపోవడం సరికాదనిపించింది. గత ప్రభుత్వంలో ప్రతి పోస్టుకు, బదిలీకి ఓ రేటు పెట్టారు. ఈ పద్ధతిని పూర్తిగా నిర్మూలించాలని చెప్పాను. పనులు చేసిన కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లుల చెల్లింపు చేయాలని ఆదేశించాను. పంచాయతీరాజ్ అనుబంధ శాఖల్లో 2లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. సీనియారిటీ, సిన్సియారిటీ, పనితీరు ఆధారంగా పదోన్నతులు ఇవ్వాలని అధికారులకు చెప్పా. మంత్రులు, ఎమ్మెల్యేలు సిఫార్సులు కూడా ఆ పరిధిలో ఉంటేనే చెప్పాలని సూచించాను. 10 వేల మందికి పదోన్నతులు కల్పించాం. పదోన్నతి వచ్చిన ఉద్యోగి ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుంది. జీతాలు ఇంకా పెరగాలంటే రాష్ట్ర ఆదాయం పెరగాలి. ఆదాయం పెంపుపై అధికారులు దృష్టి పెట్టాలి. శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, వెంకట కృష్ణ వంటి అధికారుల కృషి ప్రశంసనీయం. నా తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగే.. అందుకే ఉద్యోగులపై సానుకూల భావన ఉంది'' అని పవన్ అన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు సొంత మండలంలో పనిచేసే అవకాశం కల్పించండి: పవన్‌కు విజ్ఞప్తి

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగులతో ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాఖాపరమైన సమస్యలను ఉద్యోగులు, అధికారులు పవన్‌కు వివరించారు. పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులుగా మార్చడంపై వారు కృతజ్ఞతలు తెలిపారు. డీడీవో వ్యవస్థ ఏర్పాటును స్వాగతించారు. చాలాకాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులు లభించడంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులను సొంత మండలంలో పనిచేసే అవకాశం కల్పించాలని కోరారు. గ్రామ సచివాలయ ఉద్యోగులను పంచాయతీ విభాగం నుంచి వేరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీరాజ్‌శాఖలోనే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పెట్టడం సరికాదని పవన్ దృష్టికి తీసుకెళ్లారు. జోనల్ వ్యవస్థలో కొన్ని ఉద్యోగాల పదోన్నతులకు ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన ముందు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు శశిభూషణ్‌కుమార్, కృష్ణతేజ, రేవు ముత్యాలరాజు పాల్గొన్నారు.

తల్లి ప్రేమ ఎంత మధురం

అమ్మ కట్టిన అద్భుత మహల్!

వుదయం, రాజమహేంద్రవరం

అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు పదమూడున్నరేళ్ల ప్రాయంలో అనారోగ్యంతో దూరమయ్యాడు. ఆ వేదన నుంచి తల్లిదండ్రులు కోలుకోలేకపోయారు. బిడ్డపై వారి ప్రేమనంతా ఓ గుడిలా మార్చారు. కుమారుడి విగ్రహానికి నిత్యం ధూపదీప నైవేద్యాలు సమర్పిస్తున్నారు. రాజమహేంద్రవరానికి చెందిన కందిమళ్ల వేణుగోపాల్, శ్రీదేవి దంపతులకు ఇద్దరు సంతానం. కుమార్తె సాయి తేజస్విని, కుమారుడు వేదసాయిదత్త. కుమారుడు అనారోగ్యానికి గురై, 2016లో కన్నుమూశాడు. కుమారుడి మరణాన్ని తల్లి శ్రీదేవి తట్టుకోలేకపోయింది. దీంతో తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కణుపూరు సమీపంలో తమ పొలంలో కుమారుడిని సమాధి చేసిన చోట గుడి కట్టించారు. రూ.45 లక్షలతో టైల్స్, మార్బుల్స్, విలువైన వస్తు సామగ్రితో సుందరంగా తీర్చిదిద్దారు. చుట్టూ ఉద్యానాన్ని పెంచారు. కుమారుడి స్మృతిలో ఓంకారేశ్వర్ అనే ట్రస్టు పేరిట ఇప్పటి వరకు రూ.50 లక్షల విలువైన సేవా కార్యక్రమాలు చేపట్టారు. నెలనెలా 5, 19 తేదీల్లో అన్నసమారాధన నిర్వహిస్తున్నారు. 'గుడి కట్టాలని బాబు చెప్పినట్లు అనిపించింది. అందుకే సమాధిపైనే బాబు పాలరాతి విగ్రహం ఏర్పాటు చేసి ఆలయానికి వేదసాయి దత్త మందిరం అని పేరు పెట్టాం' అని తల్లి తెలిపారు.

ప్రతి పౌరుడు తన సొమ్మును తిరిగి పొందేందుకే

ఈ మూమెంట్

- మీ డబ్బు.. మీ హక్కు
- క్లెయిమ్ చేయని ఆస్తులపై ప్రధాని మోదీ పోస్ట్

న్యూ ఢిల్లీ:

క్లెయిమ్ చేయని ఆస్తుల గురించి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్డిన్' ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు అందుకోసం 'మీ డబ్బు.. మీ హక్కు' మూమెంట్‌లో పాల్గొనాలని సూచించారు. భారతీయ బ్యాంకుల్లో రూ.78 వేల కోట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో రూ.14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో రూ.3వేల కోట్లు, డివిడెండ్లు రూ.9వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆస్తుల గురించి తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్లను ఆయన పంచుకున్నారు. ప్రతి పౌరుడు తనకు చెందిన సొమ్మును తిరిగి పొందేందుకే ఈ మూమెంట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. ''మర్చిపోయిన ఆస్తులను కొత్త అవకాశంగా మార్చుకోండి. ఈ మూమెంట్‌లో భాగం కండి అని పిలుపునిచ్చారు.

భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలను చూస్తారు

- టారిఫ్‌లపై సుప్రీంకోర్టు ఇచ్చే రూలింగ్‌తో అమెరికా భద్రతకే ముప్పు: ట్రంప్

వాషింగ్టన్ :

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విదేశాలపై విధించిన టారిఫ్‌లపై ఆ దేశ సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. పెన్సిల్వేనియాలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. టారిఫ్‌లకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఏదైనా నిర్ణయం తీసుకుంటే దానివల్ల అమెరికా భద్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. సుంకాలను వ్యతిరేకిస్తూ కొందరు న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలు చేస్తుండడాన్ని విమర్శించారు. తాను విధించిన టారిఫ్‌ల ద్వారా వందల బిలియన్ డాలర్లు సృష్టించినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో తాను చేసే మరిన్ని అద్భుతాలను చూస్తారని వెల్లడించారు. తనకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఏదైనా నిర్ణయం తీసుకుంటే అమెరికాకు ఆర్థిక రక్షణ లేకుండా పోతుందని ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర దేశాలు తమ దేశం విషయంలో ఎలా అయితే ప్రవర్తిస్తున్నాయో తాము కూడా అలాగే బదులు చెబుతామని.. ఆ విధంగా ప్రవర్తించవద్దని తమను ఎవరూ అడ్డుకోవద్దని వ్యాఖ్యానించారు. తమతో వాణిజ్య సంబంధాలు కొనసాగించే దేశాలపై సుంకాలు అమలు చేయడం వల్ల అమెరికా జాతీయ భద్రత మెరుగుపడిందన్నారు.

ట్రంప్ నిర్ణయాన్ని అడ్డుకున్న న్యాయస్థానాలు

అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికార చట్టాన్ని ఉపయోగించి ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై సుంకాలతో విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. అయితే, ఈ చట్టాన్ని వినియోగించే క్రమంలో అధ్యక్షుడు ఫెడరల్ చట్టాలను ఉల్లంఘించారనే ఆరోపణలు రావడంతో ట్రంప్ నిర్ణయాన్ని కొన్ని న్యాయస్థానాలు అడ్డుకున్నాయి. ఈ క్రమంలోనే అమెరికా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఈ విషయంపై విచారణ కొనసాగుతోంది.

గూగుల్ సీఈవో సుందర్‌తో మంత్రి లోకేశ్ భేటీ

విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ పనుల పురోగతిపై సమీక్ష

వుదయం, అమరావతి

అమెరికాలో ఏపీ మంత్రి నారా లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. శాన్‌ఫ్రాన్సిస్కోలో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్‌తో ఆయన భేటీ అయ్యారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రతి కుటుంబంలో ఏఐ ప్రొఫెషనల్ ఉండాలనేది చంద్రబాబు విజన్ అని అన్నారు. ఏపీలో గూగుల్ పెట్టుబడి ప్రారంభం మాత్రమేనని చెప్పారు. మార్చిలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేస్తామన్నారు. డ్రోన్ సిటీలో అసెంబ్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఇంటెల్ ఐటీ సీటీవో శేష కృష్ణపురతోనూ మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఇంటెల్ ఏటీఎంపీ యూనిట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అమరావతిలో ఇంటెల్ ఏఐ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఎన్ విడియా ప్రతినిధి రాజ్‌మిర్ పురితో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలో ఎన్ విడియా స్మార్ట్ ఫ్యాక్టరీ పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభించాలని కోరారు. భాగస్వామ్య సంస్థలు పెట్టుబడులు పెట్టేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అడోబ్ సీఈవో శంతను నారాయణ్ భేటీ అయ్యారు. ఏపీలో అడోబ్ జీసీసీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. జూమ్ ప్రెసిడెంట్ శంకరలింగంతో మంత్రి సమావేశమై ఏపీలో జూమ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఆయా సంస్థల ప్రతినిధులు హామీ ఇచ్చారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపండి

కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసిన వైఎస్ఆర్ సీపీ ఎంపీల బృందం

ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రంలో వైద్యుల కొరత

ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను దెబ్బతీసేలా ఉన్నాయని వ్యాఖ్య

17 న గవర్నర్ దృష్టికి సేకరించిన కోటి సంతకాల సమర్పన



వుదయం, న్యూ ఢిల్లీ :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థాపించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే చర్యల పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ పేరుతో భారీ ర్యాలీలు, ఉద్యమాలు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీల బృందం బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారిని కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

ఈ భేటీలో వైయస్ఆర్ సీపీ పార్లమెంటరీ పార్టీ లీడర్ వైవి. సుబ్బా రెడ్డి, వైయస్ఆర్ సీపీ లోక్ సభ ఫ్లోర్ లీడర్ మిథున్ రెడ్డి, రాజ్యసభ ఫ్లోర్ లీడర్ పిల్లి సుభాష్ చంద్ర బోస్, రాజ్యసభ ఎంపీలు మేడా రఘునాథ రెడ్డి, అయోధ్య రామిరెడ్డి, గొల్ల బాబురావు, లోక్ సభ ఎంపీలు మద్దిల గురుమూర్తి, గుమ్మా తనూజ రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రైవేటీకరణ తక్షణమే ఆపాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు టీడీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, దీనివల్ల పేద, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు వైద్య విద్య అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఎంపీలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్మించిన మెడికల్ కాలేజీల భూములను తక్కువ ధరలకు ప్రైవేటు సంస్థలకు లీజ్ కు ఇవ్వాలనే ఆలోచనలు కూడా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయని, ఇదే సమయంలో ప్రభుత్వ వైద్య సేవలలో నాణ్యత లోపించి, సామాన్య ప్రజలకు వైద్యం దూరమవుతుందని వారు పేర్కొన్నారు.

వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 17 కొత్త మెడికల్ కాలేజీలలో 7 ఇప్పటికే పూర్తి చేసి, పేద మరియు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్యను అందుబాటులోకి తీసుకువచ్చిన విషయం ఎంపీలు మంత్రికి గుర్తుచేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్రంలో వైద్యుల కొరత సృష్టించి, ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను దెబ్బతీసేలా ఉన్నాయని వారు తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజల ఆందోళన వ్యక్తమవుతున్నదని, ఇప్పటివరకు ఒక కోటి కంటే ఎక్కువ సంతకాలు సేకరించబడినట్లు ఎంపీలు వివరించారు. ఈ సంతకాలను రాష్ట్ర గవర్నర్‌కు ఈ నెల 17వ తేదీన సమర్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వకూడదనే ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ, ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలంటూ వైయస్ఆర్ సీపీ ఎంపీలు కేంద్ర మంత్రిని విజ్ఞప్తి చేశారు.

పరకామణి చోరీ కేసులో చర్యలకు హైకోర్టు ఆదేశం

వుదయం, అమరావతి

అమరావతి: తిరుమల పరకామణి చోరీ కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు సీఐడీ, ఏసీబీ డీజీలకు హైకోర్టు వెసులుబాటు కల్పించింది. పరకామణి కేసు లోక్ అదాలత్ వద్ద రాజీ వ్యవహారం, నిందితుడు రవికుమార్ ఆస్తులపై దర్యాప్తును కొనసాగించాలని ఆదేశించింది. ఈ కేసులో సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు సూచించింది. తితిదే మాజీ ఏవీఎస్‌వో సతీష్ శవపరీక్ష నివేదికను సీల్డు కవర్‌లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు అందించాలని సీఐడీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేసు దర్యాప్తులో భాగంగా ఐటీ, ఈడీతో సమాచారం పంచుకోవలని స్పష్టం చేసింది. సీఐడీ, ఏసీబీ డీజీలు ఇచ్చిన నివేదికలు పరిశీలించిన తర్వాత హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఉన్నత న్యాయస్థానం 16కు వాయిదా వేసింది.

వుదయం సంపాదకీయం

కాలుష్య నిలయం న్యూఢిల్లీ

'రష్యా అధినేత పుతిన్ ఢిల్లీ సందర్శించారు' అ ని ఇది చారిత్రక యాత్ర అని జబ్బలు చరుచుకుంటున్న ప్రభుత్వం, విశ్వనగరాలలో నివాసయోగ్యం కాని నగరం ఏదైనా ఉందా అంటే అది ఢిల్లీ అని పిల్లల దగ్గర నుంచి చాట్‌జిపిటి ఒకే సమాధానం చెబుతున్నారు. ఢిల్లీ, శనివారం నాడు మరోసారి విషజన్య వాయువు పొగతిమ్మ టుతో మగ్గిపోయింది. నగరంలో వాయు ప్రమాణం 330 వద్ద నిలి చిపోయింది. ఇది 'చాలా చెడు' విభాగంలో ఉంటుందని సూచిస్తుంది. ఇది 24 గంటల సగటు ఎక్యుఐ గా నమోదయింది. ఢిల్లీ నగరంలో 40 వాయు గమన కేంద్రాల్లో 31 కేంద్రాలు 'చాలా చెడు' స్థాయిలో నమోదయ్యాయి. సిబిపిబి సమీర్ యాప్ ప్రకారం నెహ్రూనగర్ అతి పెద్ద ఎక్యుఐ స్థాయిని 369గా నమోదుచేసింది. శనివారం ఉదయం ఢిల్లీవాసులు మరోసారి గాలి కంటే చూర్ణమైన వాయు ద్రవ్యరాశిని తట్టుకున్నారు. ఉదయం 9 గంటలకు ఎక్యుఐ 335కి చేరుకుంది. మొత్తం 36 గమన కేంద్రాలు 'చాలా చెడు' స్థాయిలో ఉన్నాయి. ముంధకా 387వరకు అత్యంత హానికరమైన గాలి నాణ్యతను నమోదు చేసింది. వాయు నాణ్యతపై ప్రభావం వరుసగా చాలా రోజులు దరిద్రంగా తయారైంది. సిబిపిబి ప్రకారం, 0–50 ఎక్యుఐ మంచి గా, 51–100 సంతృప్తికరమైనగా, 101–200 మోడరేట్‌గా, 201–300 చెడుగా, 301–400 చాలా చెడుగా, 401–500 తీవ్రమైనగా పరిగణించబడుతుంది. శనివారం రాత్రి, ఢిల్లీ వాయు నాణ్యత 330 వద్ద నమోదైంది. ఇది ఢిల్లీ గురించి తీవ్రమైన కాలుష్యాన్ని సూచిస్తుంది. వాయు నాణ్యత దిగజారడానికి అనేక కారణాలు ఉన్నాయని సమాచారం. ఢిల్లీ వాయు నాణ్యత నిర్వహణ కోసం నిర్ణయ సహాయ వ్యవస్థ ప్రకారం, రవాణా వాయు కాలుష్యానికి ప్రధాన కారణం కావడం గమనించ బడింది. ఇది మొత్తం కాలుష్యలో 14.8% కంటే ఎక్కువ బాధ్యత వహిస్తుంది. దీనికి తరువాతి కారణాలు ఢిలీ, పరిసర ప్రాంతాలలో ఉన్న పరిశ్రమలు (7.3%), గృహకాలుష్య మూలాలు (3.6%), నిర్మాణాలు (2%) అని గుర్తించబడ్డాయి. గత రెండురోజులు ప్రజా రోగ్యపట్ల భయంకరమైన ప్రభావం చూపుతోంది. దీని కారణంగా ఢిల్లీవాసుల ఆరోగ్యం తీవ్రమైన ప్రభావాలను ఎదుర్కొంటున్నాయి. 2022, 2024 మధ్య ఢిల్లీలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో 2,00,000కి పైగా ప్రాథమిక శ్వాసకోశ సంబంధిత రోగాల కేసులు నమోద య్యాయి.

ఈ గడువులో 30,000 మందికిపైగా ప్రజలు ఆసుపత్రిలో చేరినట్లు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పేర్కొంది. పార్లమెంట్ లో ఇచ్చిన సమాచారం ప్రకారం, ఢిల్లీలో ఉన్న శ్వాసకోశ సంబంధిత కేసులు 2022లో 67,054, 2023లో 69,293, 2024లో 68,411 గా నమోదు అయ్యాయి. 2025 నవంబర్ నాటికి లక్ష దాటినట్లు అధి కారిక గణాంకాలు తెలియజేస్తున్నాయి. దీనికి తోడు చల్లని వాతా వరణం ఢిల్లీని మరింత ఇబ్బందిపెడుతోంది. పరిసర వాతావరణం కూడాఢిల్లీని బాధిస్తోంది.

శుక్రవారం ఉదయం ఢిల్లీ వాతావరణ శాఖ ప్రకారం, ఢిల్లీ నూతన సంవత్సరానికి ముందు చల్లని ఉదయం గమనించింది. బుధవారం 5.6 డిగ్రీల సెల్సియస్ (3.9 డిగ్రీలు సాధారణం కంటే తక్కువ) నమోదైంది. వాతావరణం కారణంగా ఢిల్లీ వాయు నాణ్యత మరింత దిగజారిపోయింది. శనివారానికి వాయు నాణ్యత ఇంకా పడిపోయింది. ప్రభుత్వాలు అవలంబిస్తున్న పారిశ్రామిక, సాంకేతిక విధానాలు ప్రకృతి విధ్వంసానికి కారణాలు అవుతు న్నాయి.

ఆక్సిజన్, నైట్రోజన్, కార్బన్ డయాక్సైడ్, ఆర్గాన్, నీటి ఆవిరి సమ తుల్యంగా ఉంటేనే వన్యప్రాణి, వ్యవసాయానికి, మానవుని అభివృ ద్ధికి తోడ్పడుతుంది. వాయు కాలుష్యం తీవ్రమైన ఆరోగ్య ప్రమాదా లకు కారణమయ్యే పియం 2.5, పియం 0.5 వంటి చక్కటి రేణువుల హానికరమైన పదార్థాలను కలిగి ఉంది. ఎసిలు, రిఫ్రిజిరే టర్లు విపరీతంగా వాడడం వలన క్లోరోఫ్లోరో కార్బన్లు, ద్రావకాలు, రిఫ్రిజిరేటర్లకు ఉపయోగించే వాయువుల ద్వారా ఓజోన్ పొరను నాశనం చేసి వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ వాయువు సాంద్రత పెరగడం వల్ల గ్రీన్హౌస్ ప్రభావం వాతావరణంలో పర్యావ రణ విధ్వంసం సమస్యగా దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఢిల్లీని పాలిస్తున్న ప్రభుత్వాలు కాలుష్య సమస్యను పరిష్కరించడానికి తక్షణ చర్యలు చూపాల్సిన అవసరం ఉంది. దీనితో పాటు ప్రభుత్వాలు, పరిశ్రమలు, మీడియా, ప్రజల సహకారం అవసరం.

బహుముఖ ప్రజ్ఞాశాలి

ప్రణబ్ ముఖర్జి

సీనియర్ నాయకుడు, భారత మాజీ రాష్ట్రపతి, బహుముఖ ప్రజ్ఞాశాలి ప్రణబ్ కుమార్ ముఖర్జీ వ్యక్తిత్వం స్వతంత్ర భారతావనిలో చెరగని ముద్ర. రాజకీయ కురువృద్ధుడైన ప్రణబ్ భారత దేశానికి 2012 నుండి 2017 వరకు 13వ రాష్ట్రపతిగా బాధ్యతలను నిర్వ ర్తించాడు. తన ఆరు దశాబ్దాల రాజకీయ జీవితంలో అయన భారత జాతీయ కాంగ్రెస్ లో సీనియర్ నాయకునిగా ఉన్నాడు. కేంద్రప్ర భుత్వంలో అనేక మంత్రిత్వ పదవులను నిర్వ హించాడు. మేధావిగా, సంక్షోభ పరిష్కర్తగా ఆయనకెవరూ సాటి రారని రాజకీయ పక్షాలు అంటూంటాయి. ప్రణబ్ ముఖర్జీ డిసెంబరు 11, 1935న పశ్చిమ బెంగాల్ లోని బిర్భుమ్ జిల్లా మిరాతీ గ్రామంలో బెంగాలీ కులీన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఆయన తండ్రి కమద కింకర ముఖర్జీ భారత స్వాతం త్ర్యోద్యమంలో క్రియాశీల సభ్యుడు. ఆయన తండ్రి 1952 నుండి 1964 వరకు పశ్చిమ బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ లో భారత జాతీయ కాంగ్రెస్ తరపున సభ్యునిగా, ఎఐసిసి సభ్యునిగా ఉన్నాడు. తల్లి రాజ్యలక్ష్మీ ముఖర్జీ. అప్పటి కాలంలో కలకత్తా విశ్వ విద్యాలయా నికి అనుబంధంగా ఉన్న సూరి (బిర్భుమ్) లోని సూరి విద్యాసాగర్ కళాశాలలో చదివాడు. తరువాత రాజనీతి శాస్త్రం, చరిత్రలో ఎం.ఎ. చేసాడు. కలకత్తా విశ్వ విద్యాలయం నుండి ఎల్.ఎల్.బి డిగ్రీని పొందాడు. 1963 లో కలకత్తా లోని డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ (తపాలా, టెలిగ్రాఫ్) కార్యాలయంలో అప్పర్ డివిజనల్ క్లర్క్ (యు.డి.సి) ఉద్యోగంలో చేరాడు. తరువాత విద్యానగర్ కళాశాలలో రాజనీతి శాస్త్రం బోధించే అధ్యాపకునిగా విధులను నిర్వర్తిం చాడు. రాజకీయాలలోనికి రాక పూర్వం దేషెర్ దక్ పత్రికకు జర్నలిస్టుగా ఉండేవాడు. 1969 లో మిడ్నాపూర్ ఉప ఎన్నికకు సంబం ధించిన రాజకీయ ప్రచారంలో భాగంగా స్వతంత్ర అభ్యర్థి వి.కె.కృష్ణ మేనన్ కు ప్రచార బాధ్యతలు చేపట్టడం ద్వారా ఆయన రాజకీయ జీవితం ప్రారంభ మయింది. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ అతని ప్రతిభను గుర్తించి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో స్థానం కల్పించింది. ఆలా 1969 లో రాజ్యసభకు ఎన్నికయ్యాడు. ఆ తర్వాత 1975, 1981, 1993, 1999 లలోనూ రాజ్యసభకు ఎన్నికవుతూ వచ్చాడు. గాంధీ కుటుంబ విధేయునిగా తనకుతాను అభివ ర్ణించుకున్నాడు. 1973లో తొలిసారిగా ఇందిరా గాంధీ కేబినెట్ లో పరిశ్రమల అభివృద్ధి శాఖకు కేంద్ర ఉప మంత్రిగా బాధ్యతలు చేపట్టడం ద్వారా ఆయన రాజకీయ జీవితం వేగంగా ఎదిగింది. 1975–77 లలో వివాదాస్పద అంతర్గత అత్య వసర పరిస్థితి వచ్చినపుడు కేబినెట్‌లో క్రియా శీలకంగా ఉన్నాడు. 1979లో రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ నాయకునిగా ఉన్నాడు. 1980లో సభానాయకుడిగా ఎన్నికై బాధ్యతలు చేపట్టాడు. ప్రణబ్ ముఖర్జీ అగ్ర శ్రేణి క్యాబినెట్ మంత్రిగా పరిగణింప బడ్డాడు. ఆయన ప్రధాన మంత్రి లేని సమయంలో కేబినెట్ సమావేశాలకు అధ్యక్షత వహించే స్థాయికి ఎదిగాడు. 1978 జనవరి 27 న కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీలో సభ్యునిగా ఉన్నాడు. అదే సంవత్సరం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఎఐసిసి) సెంట్రల్ పార్లమెంటరీ బోర్డులో సభ్యునిగా చేరాడు. 1978లో ఎఐసిసికి కోశా ధికారిగా పనిచేసాడు. 1984, 1996, 1998 జరిగిన భారత సార్వత్రిక ఎన్నికలలో ఎఐసిసి ప్రచార కమిటీకి చైర్మన్ గా నియమింపబ డ్డాడు. 1999 జూన్ 28 నుండి 2012 వరకు ఎఐసిసి సెంట్రల్ కోఆర్డినేషన్ కమిటీకి చైర్మన్ బాధ్యతలను నిర్వహించాడు. 2001 డిసెంబరు 12 న అతను సెంట్రల్ ఎన్నికలు కమిటీకి నియమింప బడ్డాడు. 1998 లో ఎఐసిసి జనరల్ సెక్రటరీగా నియమితుడు అయినాడు. 1997 లో ముఖర్జీ భారత పార్ల మెంటరీ సమూహంచే "అత్యుత్తమ పార్లమెం టేరియన్"గా గుర్తింపబడ్డాడు. సోనియా గాంధీ రాజకీయాల్లో చేరడానికి అయిష్టంగా అంగీకరించిన తరువాత, ముఖర్జీ ఆమె సల హాదారులలో ఒకరిగా మారాడు. ఇందిరా గాంధీ ఏయే సమస్యను ఎలా పరిష్కరించే వారో, ఏ సంక్షోభంలో ఎలా వ్యవహరించే వారో ప్రణబే సోనియాకు చెప్పాడు. అలా సోనియాకు మొట్టమొదటి రాజకీయ గురువుగా వ్యవహరించాడు. అదే సమయంలో పార్టీకీ, సోనియాకూ విధేయం గానూ ఉంటూ వచ్చాడు. కాంగ్రెస్ సీనియర్ నాయకునిగా 1998 లో సోనియా గాంధీ పార్టీ అధ్యక్షురాలిగా కావడానికి ప్రధాన పాత్ర పోషించాడు. 2005 ప్రారంభంలో పేటెంట్ సవరణ బిల్లు కోసం జరిగిన చర్చల సమయంలో అయన ప్రతిభను ప్రదర్శిం చాడు. 2008–09 లో భారత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు బై–పాస్ సర్జరీకి వెళ్లిన పుడు ముఖర్జీ లోక్‌సభ ఎన్నికలకు ముందు క్యాబినెట్ ను నడిపించే కీలక పాత్రను పోషించాడు. ఈ సమయంలో ఆయన రాజకీయ వ్యవహారాలు కేబినెట్ కమిటీకి చైర్మన్ గాను, ఆర్థిక మంత్రిత్వ శాఖకు కేంద్ర మంత్రిగా అదనపు బాధ్యతలను స్వీకరిం చాడు. 2011లో "ఉత్తమనిర్వహణాధికారి" పురస్కారాన్ని పొందాడు. 2012 జూన్ 15న ముఖర్జీ అనేక రాజకీయ ఎత్తుగడల తరువాత యు.పి.ఎ తరపున రాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ చేయ బడ్డాడు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం రాష్ట్రపతి ఎన్నిక 2012 జూలై 19 న జరగాలని, ఫలితాలను 2012 జూలై 22 న ప్రకటించాలని ఉంది. 81 మంది ఇతర సభ్యులు ఎన్నికలలో పోటీచేస్తూ నామినేషన్లు వేసారు. కానీ నేషనల్ డెమోక్రటిక్ అలియన్స్ (ఎన్.డి.ఎ) ప్రతిపాదిత అభ్యర్థి పి.ఎ.సంగ్మా నామినేషన్ తప్ప మిగిలినవన్నీ తిరస్కరించ బడ్డాయి. జూన్ 28 న నామినేషన్ వేయడం కోసం జూన్ 2012 జూన్ 26 న తన మంత్రి పదవికి రాజీనామా చేసాడు. ఎన్నికలలో అతను 713,763 ఓట్లను సాధించగా, సంగ్మాకు 315,987 ఓట్లు వచ్చాయి. ముఖర్జీ 2012 జూలై 25న అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తిచే భారత 13వ రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసాడు. అయన ఈ పదవి నిర్వహించిన వారిలో బెంగాల్ రాష్ట్రానికి చెందిన మొదటి వ్యక్తి. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ, అప్పటి ప్రధాన మంత్రి మన్ మోహన్ సింగ్లు అతనికి శుభా కాంక్షలు తెలిపారు. పూర్వపు కమ్యూనిస్టు నాయకుడు సోమనాథ్ ఛటర్జీ ముఖర్జీని "భారతదేశ ఉత్తమ పార్లమెంటేరియన్, రాజనీతిజ్ఞుడు"గా కొనియాడి రాజకీయాలలోనికి రాక పూర్వం దేషెర్ దక్ పత్రికకు జర్నలిస్టుగా ఉండేవాడు. 1969 లో మిడ్నాపూర్ ఉప ఎన్నికకు సంబం ధించిన రాజకీయ ప్రచారంలో భాగంగా స్వతంత్ర అభ్యర్థి వి.కె.కృష్ణ మేనన్ కు ప్రచార బాధ్యతలు చేపట్టడం ద్వారా ఆయన రాజకీయ జీవితం ప్రారంభ మయింది. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ అతని ప్రతిభను గుర్తించి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో స్థానం కల్పించింది. ఆలా 1969 లో రాజ్యసభకు ఎన్నికయ్యాడు. ఆ తర్వాత 1975, 1981, 1993, 1999 లలోనూ రాజ్యసభకు ఎన్నికవుతూ వచ్చాడు. గాంధీ కుటుంబ విధేయునిగా తనకుతాను అభివ ర్ణించుకున్నాడు. 1973లో తొలిసారిగా ఇందిరా గాంధీ కేబినెట్ లో పరిశ్రమల అభివృద్ధి శాఖకు కేంద్ర ఉప మంత్రిగా బాధ్యతలు చేపట్టడం ద్వారా ఆయన రాజకీయ జీవితం వేగంగా ఎదిగింది. 1975–77 లలో వివాదాస్పద అంతర్గత అత్య వసర పరిస్థితి వచ్చినపుడు కేబినెట్‌లో క్రియా శీలకంగా ఉన్నాడు.

ప్రతిపక్ష నేత శరద్ యాదవ్ "దేశానికి ప్రణబ్ ముఖర్జీ లాంటి అధ్యక్షుడు అవసరం." అని వ్యాఖ్యానించాడు. ఢిల్లీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ ముఖర్జీ "తెలివైన అధ్యక్షుల్లో ఒకరు" అని వ్యాఖ్యానించింది.

రామ కిష్టయ్య సంగన భట్ల,

ఎన్నికల తీరు మారితేనే కల నెరవేరేది!

తెలంగాణలోని గ్రామాల్లో రాజకీయ వాతావ రణం వేడిగా నడుస్తున్నది. ఎన్నికలు మూడు దశల్లో నడుస్తున్న తరుణంలో ప్రజల హృద యాలను గెలుచుకునేందుకు రాజకీయ పార్టీలు కాలంతో పోటీపడి పనిచేస్తూ సర్వశ క్తులు ఒడ్డుతున్నాయి. రెండు సంవత్సరాల నుండి పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపో వడంతో ఎక్కడికక్కడ నిలిచిపోయిన సమస్య లకు పరిష్కారాల్ని చూపే అసలైన గ్రామ స్వప రిపాలన కోసం పల్లెలన్నీ ఆశగా ఎదురుచూ స్తున్నాయి. తెలంగాణలో 12,728 గ్రామ పంచాయతీలకు, 1,12,242 వార్డులకు 1 కోటి 60 లక్షల ఓటర్లతో ఎన్నికల రణరంగం సిద్ధమైనది. గ్రామంలోనే దేశం ఉంది. అవి అంతరించిపోతే దేశమే అంతమయ్యే ప్రమాదం ఉన్నది. పల్లెసీమలు సర్వతోముఖా భివృద్ధి సాధిస్తేనే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుంది. అలా నడవాలంటే ఎన్నికల పక్రియనే కీలకం. అలాంటి కీలకమైన ఈ దేశ ఎన్నికల పక్రియలో గ్రామస్థాయినుంచే సమూ లమైన మార్పులు తేవాలి. కానీ మన దగ్గర అది పంచాయతీ ఎన్నికలైనా, అసెంబ్లీ ఎన్నికలైనా వాటి తీరు 'ప్రలోభాల' పర్వమే తప్ప ప్రగతి సూత్రంగా లేదు. రోజులు గడుస్తున్నా కూడా పార్టీల జెండాలే తప్ప ప్రజా 'ఎ'జెండాలు ముందుకు వెళ్లే పరిస్థితులు కనబడడం లేదు. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల స్తంభంగా, నాయకుడి ఎంపికలో నిర్ణయాత్మకమైన శక్తిగా నిలిచే 'ఓటు'ను డబ్బుతో, మద్యంతో, పరపతి, ప్రలోభాలతో చట్టవిరుద్ధమని తెలిసిన కూడా యథేచ్ఛగా లాక్కుంటున్నారు. ప్రజల నిజాయితీని పక్కదారిపట్టించి ప్రలోభాల రొంపిలోకి దించారు. వీరి ప్రవర్తన, విధానాల వలన ఈతరమే కాదు భవిష్యత్తు తరాలు కూడా తీవ్రంగా నష్టపోతాయి. ఈ ధోరణి ఇప్పటికే సమాజంలో తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. ఇది ఇలానే కొనసాగితే రానురాను ఎటువైపు దారి తీస్తుందో..? ఏ రూపు దాలుస్తుందో..? రేపటికి ఏ సంకేతం ఇస్తుందో..? ఊహిస్తేనే ఆందోళన కలిగిస్తు న్నది. మనదేశ ప్రజాస్వామ్య వ్యవస్థనే మరింత ప్రమాదంలోకి నెట్టుతున్నది. వీటన్నిటికి మన రాజకీయ పార్టీల ఎన్నికల విధానాలు, వైఖరినే కారణం. స్వరాజ్యం కొద్దిమంది అధికారాన్ని చేజిక్కించుకున్నంత మాత్రానరాదు, అధికార దుర్వినియోగాన్ని అడ్డుకున్నచోట అడ్డుపడన

ప్పుడు మాత్రమే వస్తుంది. నేడు ఆ స్వరాజ్యం లేదు.. రాజ్యం చేజిక్కించుకోవడం కోసం ఎలాంటి అధికార దుర్వినియోగానికైనా సిద్ధప డడమే ఉంది. వ్యూహ, ప్రతివ్యూహాలు, ఎత్తులకు పైఎత్తులు, పొత్తులు, జిత్తులు, జిమ్మిక్కులు, రాజకీయాల సహజ స్వభావాన్ని మార్చేశారు. ఎవరు ఏ పార్టీలో ఉంటారో.. ఎప్పుడు మారుతారో.. అధికార దాహం కోసం ఏం చేయడానికి అయినా ఎలా సిద్ధపడతారో ఎవరికి అర్థం కానీ స్థితి ఉన్నది. ఈనాటి రాజకీయ పక్రియలో తమ స్వార్థం, రాజకీయ దాహం తప్ప ప్రజల కోణం లేదు. కుట్రలు, కుతంత్రాలు, స్వార్థం, స్వప్రయోజనాలే కానీ మంచికి మానవత్వానికి, నీతికి, నిజాయితీకి అవకాశం లేదు అన్నట్టుగా ఉంది. నేటి రాజకీయ పరిస్థితులను గమనిస్తే, సామాన్యు డికి రాజకీయాల్లో స్థానం లేదని, భవిష్యత్తులో కూడా రాదని స్పష్టంగా కనబడుతున్నది. ఎన్నికల్లో పోటీకి నిలబడితే ఏం చేస్తావు..? ఎలా చేస్తావు..? అని అడిగే పద్ధతులు పోయి నీ వద్ద ఎన్ని పైసలు ఉన్నాయి..? ఎంత పెడతావు..? ఎంత ఇస్తావు..?అని బహిరం గంగా మాట్లాడే దుస్థితికి వచ్చింది. అభివృద్ధికి పాటుపడే వ్యక్తుల విధానపరమైన ప్రవర్తన, పని విధానం, నిజాయితీ, నిబద్ధతలను పరిగ ణనలోకి తీసుకోకుండా అభ్యర్థుల కుల, ధన, బల, బలగాలను బేరీజు వేసుకొని ప్రజాభిప్రా యానికి విరుద్ధంగా నడిచే దుస్థితి ఉన్నది. అభ్యర్థులను ఎంపికచేసే దగ్గర కూడా కొద్దిమంది వ్యక్తులే కూర్చొని శాసిస్తూ అభ్యర్థుల భవితవ్యాన్ని ఖరారు చేసే రాచరికపు పోకడలకు నిలయంగా మారింది. చివరికి విలువలతో బతకాల్సిన విద్యావంతులు సైతంజెండా, ఎజెండాలు ఏమీ లేక ఎవరికి పడితే వారికి జై కొట్టే అయోమయ పరిస్థితి వచ్చింది. ఇవన్నీ కూడా సమాజ అభివృద్ధికి పురోగమనం కాదు తిరోగమనమే. మనదే శంలో రాజకీయ వ్యవస్థ పెట్టుబడిదారి వ్యవస్థగా రూపాంతరం చెందుతుంది. ఎలక్షన్ అంటేనే కలెక్షన్ అన్నట్టుగా ఎంత పెట్టాలి..? గెలిచిన తర్వాత తిరిగి ఎంత రాబట్టాలి ..? అని ముందే లేక్కలు వేసుకొని రంగంలోకి దిగే పరి స్థితులు వచ్చాయి. సేవ చేసేందుకు కాదు సంపాదించేందుకే రాజకీయాలను వాడుకుం టున్నారు. రాజకీయాల్లో వ్యక్తి, గుణగణాలు, వయస్సు తదితర రాజ్యాంగ నియమాలకు సంబంధించిన హక్కులు పోయి 'డబ్బే' ప్రధాన హక్కుగా నేడు మారింది. ఎన్నికల్లో పోటీ చేయాలంటే డబ్బే ఉండాలి, డబ్బు ఉన్నోళ్లే కావాలి అనే పరిస్థితులు వచ్చాయి. డబ్బు చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయి.

ఇవన్నీ చూస్తుంటే సామాన్యులకు రాజకీ యాల్లో స్థానం లేదని, భవిష్యత్తులో కూడా రాదనేది అక్షర సత్యం. కాళోజీ లాంటి మహ నీయులు జరుగుతున్న తీరును గమనించే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు, ఏ పాటివాడో చూడు, ఎన్నుకుంటే ఏం చేస్తాడో కాదు ఇప్పటివరకు ఏం చేశాడో చూడు, పెట్టిన టోపీని కాదు.. పెట్టే టోపీని చూడు అంటూ చైతన్యం చేశాడు. అయినా ప్రజలు చైతన్యం కాలేదు.. ప్రజల్ని విభజించి వారి ఆలోచన శక్తిని చంపి తమ అనుచరు లుగా మలుచుకున్నారు. కాబట్టే పార్టీల జండాలే తప్ప వారికి మరొకటి అర్థం కాదు. వారి అభివృద్ధి, అభ్యున్నతి ఆలోచన రాదు. అందుకే ప్రజలు ఎక్కడ ఉన్నారో అక్కడనే మిగిలారు. అభివృద్ధి కూడా అలానే మిగిలింది. కానీ మనల్ని ఏలే నాయకులు మాత్రం కోట్లాది రూపాయలకు అధిపతు లుగా మారారు. అందువల్లనే నాయకుల్లో ఎదుగుదల ఉన్నది కానీ ప్రజల్లో ఎదుగుదల లేదు. ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజలే ఎన్ను కోబడే మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే న్యాయ నిర్ణేతలు. వారి నిర్ణయాధికారం మీదనే పాలన వ్యవస్థ ఆధారపడి ఉన్నది. కానీ ప్రజలు ఆ నిర్ణయాధికార శక్తి ఏంటో..? ఒక్కసారి ఉప యోగిస్తే ఎలా ఉంటుందో..? ఎలాంటి మార్పులు తెస్తుందో.. తెలుసుకోలేని స్థితిలో ఉన్నారు. తాత్కాలిక ప్రయోజనాల గురించి ఆలోచించడం మాని దీర్ఘకాలిక ప్రయోజ నాలు మార్పుపై దృష్టిపెటి ప్రజాస్వామ్యయు తంగా, విశ్వజనీయమైన, స్వేచ్ఛాయుత నిష్ప క్షపాత పద్ధతిలో ప్రజలు ప్రలోభాలకు గురికా కుండా ఓటును వినియోగించుకుంటే మహో త్తరమైన మార్పులు ఎన్నో జరుగుతాయి. ఆ మార్పులన్నింటికీ వజ్రాయుధం మన ఓటే. నా జాతి ప్రజలకు కత్తిని ఆయుధంగా ఇవ్వలేదు.. ఓటునే ఆయుధంగా ఇచ్చాను, పోరాడి రాజు లవుతారో లేక ఓడిపోయి (అమ్ముకొని) బానిసలు అవుతారో తేల్చుకోవాలని అంబేద్కర్ సందేశం ఇచ్చారు.. ఓటు హక్కు సాధించిన అనంతరం ఓటు ఆవశ్యకతను, అవసరతను వివరించారు. కానీ దురదృష్టవ శాత్తు రాజ్యాంగంలో ఓటు హక్కు వచ్చి 75 ఏళ్లు దాటిన కూడా ఇంకా ఓటు అవసరతను, ఆవశ్యకతను ప్రజలు గ్రహించడం లేదు. ప్రభుత్వ పరిధిలో ఉన్న అన్ని రాజ్యాంగ సంస్థలు, అధికారులు ఓటుపై ప్రజల్లో అవగా హన పెంచాలి. ఫోటో వరకే పరిమితమై చైతన్యం తెచ్చామంటే కాదు ఫోటో షూట్లు మానీ అధికార యంత్రాంగమంతా పల్లెబాట బట్టి ప్రజలకు ఓటు ఆవశ్యకతను వివరించాలి. 'ఓటర్లు చైతన్యమైనప్పుడు మాత్రమే పరిపాలన వ్యవస్థలో కానీ, పాలకుల ఆలోచన ధోరణుల్లో కానీ మార్పు వస్తుంది. ఓటరులో మార్పు రానంత కాలం సమాజంలో మార్పురాదు..' కాబట్టి ఓటరు పూర్తిగా మారాలి.. ఆ దిశగా మార్పు జరగాలి. నాయకుడి ఎంపికలో ఓటరే కీలకమైనప్పుడు అసమర్థున్ని ఎన్నుకొని బాధపడే కంటే ఎన్నికకు ముందే అన్ని ఆలోచించి సమర్థవంతమైన నాయకుడిని మాత్రమే ఎన్నుకోవాలి. అలా ఎన్నుకున్న ప్పుడు మాత్రమే ఈ వ్యవస్థలో మార్పుతో పాటు ప్రజల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమ వుతుంది. ప్రశ్నించే స్వభావం పెరుగుతుంది. పాలనలో కూడా జవాబుదారీతనం ఉంటుంది. పాలన సరిగ్గా చేయకపోతే ప్రజలు నిలదీస్తారని భయం పాలకుల్లో కూడా ఉంటుంది. ఇవన్నీ ఓటు మీదనే ఆధారపడి ఉంది. ఇది జరగాలంటే ప్రస్తుత రాజకీయా లను పూర్తిగా ప్రక్షాళన చేయాలి. స్వార్థంతో కాదు సామాజిక బాధ్యతతో పరిపాలించే వ్యవస్థ రావాలి. ప్రజలకు జవాబుదారీగా లేకుంటే, ప్రజలు వద్దనుకుని పాలకులను నేరుగా తొలగించే 'రీకాల్ సిస్టం' రావాలి. మన రాజకీయ వ్యవస్థలో వారసత్వ పోకడలు పోవాలి. అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాల్లో ఉన్నట్టుగా పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు రెండుసార్లు మాత్రమే పోటీ చేసేలా నిబంధనలతో పకడ్బందీ చట్టాన్ని తేవాలి. రాజకీయాల్లో యువతరం, కొత్త రక్తం ఎదిగేలా ప్రోత్సహించాలి. ప్రజల్లో రాజకీయా లపై పేరుకుపోయిన చెత్తను, భ్రమల్ని పోగొట్టాలి. క్షేత్రస్థాయిలో వీటిని ఆచరణలో అమలు చేయాలి. అలా సంస్కరించినప్పుడే రాజకీయాలు రేపటి తరానికి ఆదర్శవం తంగా, స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి.. ఇలా జరిగినప్పుడే ధనంతో సంబంధం లేకుండా చట్టం ప్రకారం ఒక సామాన్యుడు కూడా సమాజం కోసం పాటుపడతాడని, సేవ చేస్తాడనే విశ్వాసం పెరుగుతుంది. పార్టీలు సైతం ఎన్నికల్లో పోటీ చేయాలంటే అర్హత సేవా గుణమే కానీ ధనం కాదని గుర్తిస్తే, సంపాదన కోసం కాదు సమాజ బాగు కోసమే రాజకీ యాలు అన్నట్టుగా మారితేనే అవి నీతివంత మైన రాజకీయాలు అవుతాయి.

వాటివల్ల రేపటి తరానికి మేలు జరుగుతుంది. ప్రజలకు కూడా సమన్యాయం, సామాజిక న్యాయం అందుతుంది. కావున రేపటి తరం నిలబడాలంటే ఎన్నికల తీరు పూర్తిగా మారాలి, అది పంచాయతీ ఎన్నికల నుండే ప్రారంభం కావాలి. ఆ దిశగా పాలకవర్గం క్షేత్రస్థాయిలో పలు సంస్కరణలు తీసుకురా వాలి. అలా చేస్తేనే ఎన్నికల తీరు మారుతుంది. ప్రగతి వైపు నడుస్తుంది.

సంస్కరణలకు ఆద్యుడు సుబ్రహ్మణ్య భారతి

కవిత్వంలో ప్రగతి శీలమైన, సంస్కరణాత్మక మైన ఆదర్శాన్ని వ్యక్తీకరించిన కవి సుబ్రహ్మణ్య భారతి. ఆధునిక తమిళ సాహి త్యానికి ఆయనను మార్గదర్శకునిగా భావిస్తారు. ప్రాచీన, సమకాలీన అంశాల మేలు కలయికగా నిలిచే కవిత్వ శైలి ఆయన సొంతం. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినా తన కుల గుర్తింపును విడిచి పెట్టేశారు. జీవించే ప్రతి జీవం సమానమేనని భావించారు. దీన్ని చూపించేందుకు ఒక యువ దళితునికి ఉపన యనం చేసి బ్రాహ్మణుని చేశారు. అప్పట్లో తర్వాతి తరాల వారి మనస్సులోకి పెద్దలు విభజన బీజాలు నాటడాన్ని వెక్కిరించారు. వేదాలను, గీతను బోధించేప్పుడు తమ స్వంత ఆలోచనలు దానిలో చేర్చి కువ్యాఖ్యానాలు చేయడాన్ని బహిరంగంగా ఖండించారు. దళి తులను హిందూ ప్రధాన స్రవంతిలోకి తీసుకు రావడానికి ఆయన గట్టిగా మద్దతిచ్చారు. తమిళనాట సుబ్రహ్మణ్య భారతి భావాత్మక విప్లవాన్ని సాధించారు. ఆధునిక తమిళ సాహిత్యంలో ఆయన ఆలోచన, ఊహ, పద్యంలోని పటుత్వం కొత్తపుంతలు తొక్కాయి. వేలాది కవితలు...భారత జాతీయ గీతాలు, ప్రణయ గీతాలు, బాలల కవితలు, ప్రకృతి గీతాలు, తమిళ భాష గొప్పతనాన్ని ఉగ్గడించే కవితలు, భారత స్వాతంత్ర్య పోరాట ప్రముఖులైన తిలక్, గాంధీ, లజపతిరాయ్ వంటివారిని ప్రస్తుతించే కవితలు వంటి విస్తా రమైన, విభిన్నమైన అంశాలను స్వీకరించి అద్భుతమైన రీతిలో రాశారు. శక్తి, కాళి, వినా యకుడు, సుబ్రహ్మణ్యుడు, శివుడు, కృష్ణుడు వంటి వారినే కాక ఇతర మతదేవతలైన అల్లా,

అమెరికాలో విషాదం.. మంచులో జారిపడి హైదరాబాదీ యువకుడు మృతి

ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన హైదరాబాద్‌కు చెందిన యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందారు. మల్కాజిగిరికి చెందిన పినుమళ్ల సంకీర్త్ (24) ఈ నెల 6న అమెరికాలో జరిగిన ప్రమాదంలో మృతి చెందాడు. ఉదయం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా, దట్టంగా కురుస్తున్న మంచు కారణంగా కాలు జారి కిందపడిపోవ డంతో మరణించినట్లు ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం మీడియాకు తెలిపారు. సంకీర్త్ తండ్రి సుధాకర్, దాచేపల్లిలోని అంబుజా సిమెంట్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తుండటంతో, సంకీర్త్ పదో తరగతి వరకు అక్కడి దుర్గా పబ్లిక్ స్కూల్‌లోనే చదువుకున్నాడు. ఇంటర్, బీటెక్ హైదరాబాద్‌లో పూర్తి చేసి, ఒహియోలోని యూనివ ర్సిటీ ఆఫ్ డేటన్‌లో ఎమ్మెస్ పూర్తి చేశారు. చదువు పూర్తయ్యాక అక్కడే ఉద్యోగంలో చేరాడు. సంకీర్త్‌కు ఒక సోదరి ఉండగా, ఆమె కూడా అమెరికాలోనే ఎమ్మెస్ చదువుతోంది. సంకీర్త్ మృతదేహాన్ని నేడు హైదరాబాద్‌కు తీసుకురానున్నట్లు తండ్రి సుధాకర్ తెలిపారు. అంత్యక్రియలు మల్కాజిగిరిలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సంకీర్త్ మరణ వార్త తెలియగానే, దాచేపల్లిలోని ఆయన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, సంతాపం తెలిపారు.

యూఎన్ఆర్‌డబ్ల్యూ ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయిల్ దళాలు దాడి

ఆక్రమిత తూర్పు జెరూసలేంలోని పాలస్తీనా శరణార్థుల కోసం ఏర్పాటుచేసిన యునైటెడ్ నేషన్స్ రిలీఫ్ అండ్ వర్క్స్ ఏజెన్సీ ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయిల్ దళాలు దాడికి పాల్పడ్డాయి. ఈ క్రమంలో అక్కడి సామగ్రిని స్వాధీనం చేసుకోవడంతో పాటు.. కార్యాలయంపై ఉన్న ఐరాస జెండాను తీసేసి ఇజ్రాయిల్ జెండాను పెట్టారు. ఈ విషయాన్ని ఆ సంస్థకు చెందిన కమిషనర్ జనరల్ ఫిలిప్ లజారిని ఎక్స్ ద్వారా వెల్లడించారు. షేక్ జర్రాలోని సంస్థ ప్రాంగణంలోకి ఇజ్రాయిల్ దళాలు, మున్సిపల్ అధికారులు బలవంతంగా ప్రవేశించా రని తెలిపారు. అన్ని కమ్యూనికేషన్లను నిలిపివేసి.. ఫర్నీచర్, ఐటీ పరి కరాలతో సహా ఇతర వస్తువుల న్నింటినీ స్వాధీనం చేసుకున్నట్టు వెల్ల డించారు. కార్యాలయంపై ఉన్న యూఎన్ జెండాను తీసేసి.. దాని స్థానంలో ఇజ్రాయిల్ జెండాను ఉంచారన్నారు. ఈ ఘటన ను ఆయన తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. అంతర్జాతీయ చట్టాలను ఇజ్రాయిల్ ప్రత్యక్షంగా ఉల్లంఘించిందని మండిపడ్డారు. ఐరాసలో సభ్యదేశమైన ఇజ్రాయిల్ తన బాధ్యతను విస్మరించిందన్నారు. ఐరాస సంస్థ తమ దేశంలోఎలాంటి కార్యకలాపాలు నిర్వహించకూడదని టెల్‌అవీవ్ అధి కారులు ఆదేశించినప్పటి నుంచి యూఎన్ఆర్‌డబ్ల్యూఏ తన భవనాన్ని ఉపయోగించడంలేదు. 2023అక్టోబరు 7న హమాస్ జరిపిన దాడుల్లో ఆసంస్థ ఉద్యోగులుపాల్గొన్నారని ఇజ్రాయిల్ ఆరోపించింది. ఈ క్రమం లో తమ దేశంలో యూఎన్ఆర్‌డబ్ల్యూఏ కార్యకలాపాలను నిలిపివే సింది. అయితే, టెల్‌అవీవ్ ఆరోపణల ను ఇది ఖండించింది. అంతర్జా తీయ న్యాయస్థానం ఈ ఆరోపణలు నిరాధార మైనవిగా పేర్కొంది.

'సర్'ను నిలిపేయాలి..

న్యూఢిల్లీ: ప్రస్తుత సర్ పక్రియను నిలిపివేయాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు, సీపీఐ(ఎం) ఎంపీ అమ్రారామ్ డిమాండ్ చేశారు. లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన ప్రత్యేక చర్చలో అమ్రారామ్ ప్రజల పౌరసత్వాన్ని ధ్రువీకరించే అధికారం ఎన్నికల కమిషన్‌కు లేదని అన్నారు. సర్ పక్రియ అనేది కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు కమిషన్ చర్య తీసుకున్నట్టు స్పష్టంగా తెలుస్తుంద న్నారు. ''బీహార్‌లో 65 లక్షల మందిని జాబితా నుంచి తొలగించారు. సర్ పక్రియ ద్వారా చొరబాటుదారులను తొలగించడమేనని ప్రధాని, హౌంమంత్రి అంటున్నారు. బీహార్‌లో ఎంత మంది చొరబాటుదారు లను తొలగించారో ప్రభుత్వం స్పష్టం చేయాలి. జాబితాలో ఎవరైనా చొరబాటుదారులు ఉన్నట్టు తేలిందా? జాబితా నుంచి తొలగించబడిన వారందరూ జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన పేదలు. వారి స్థానంలో లేని ధనవంతులందరూ తమ పేర్లను ఆన్‌లైన్‌లో నవీకరిం చారు. పని కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన పేదలకు ఇది తెలియకపోవ డంతో వారు దూరంగా ఉంచబడ్డారు. ఇది బీహార్‌లోనే కాదు, ఇతర రాష్ట్రాలలో కూడా జరుగుతుంది. ఎన్నికల కమిషన్, ఎన్నికల పక్రియ విశ్వసనీయత దెబ్బతింది. ఎన్నికల కమిషన్ నియామకం కోసం సుప్రీంకోర్టు ఒక వ్యవస్థను తీసుకువచ్చింది. కేంద్ర ప్రభుత్వం దానిని దెబ్బతీసింది. ఇప్పుడు కమిషన్ పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలో ఉంది.

బెదిరిస్తే మా దృష్టికి తీసుకురండి.. ఎస్ఐఆర్‌పై సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను రాష్ట్రాలు కొనసాగించా ల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎస్ఐఆర్?ను సవాల్ చేస్తూ, దాని నిర్వహణలో ఎదురవుతోన్న పరిస్థితులపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వచ్చే ఏడాది బెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ రాష్ట్రంలో ఎస్ఐఆర్ జరుగు తోంది. ఈ ప్రకియలో భాగమైన బీఎల్ఓలు ఇతర అధికారులకు బెది రింపులు వచ్చాయి. ఈ అంశంపై సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణిం చింది. బెంగాల్ లో ఎస్ఐఆర్ కొనసాగుతుందని స్పష్టం చేసిన సర్వోన్నత న్యాయస్థానం.. బీఎల్వోలు, అధికారులపై బెదిరింపు ఘట నలను తమ దృష్టికి తీసుకురావాలని ఈసీకి సుప్రీంకోర్టు ఆదేశిం చింది. ఎస్ఐఆర్ పక్రియలో బెదిరింపులు, అంతరాయాల గురించి తమ దృష్టికి తీసుకువస్తే వారి భద్రతకు సంబంధించిన తగిన ఆదేశాలు జారీ చేస్తాని స్పష్టం చేసింది. ఒక వేళ బీఎల్?వోలు అధికా రులు ఒత్తిడికి గురైతే వారి స్థానంలో వేరే వారిని తీసుకుని ఎస్ఐఆర్ జరిగేలా చూడాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశిం చింది. కాగా ప్రస్తుతం తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో రెండో దశ ఎస్ఐఆర్ కొనసాగుతోంది.

ఘోర రోడ్డు ప్రమాదం: కంటైనర్ ఢీకొని నలుగురు కానిస్టేబుళ్లు మృతి

భోపాల్: ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు కానిస్టేబుళ్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ ఘటన మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాలో చోటు చేసుకుంది. విధి నిర్వహణలో ఉన్న నలుగురు కానిస్టే బుళ్లు తమ వాహనంలో ప్రయాణిస్తుండగా, ఎదురుగా వస్తున్న భారీ కంటైనర్ ట్రక్కు వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదం ధాటికి కాని స్టేబుళ్లు ప్రయాణిస్తున్న వాహనం నుజ్జునుజ్జు అయింది. నలుగురు కానిస్టేబుళ్లు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీసి పోస్ట్‌మార్టం కోసం తర లించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదానికి ట్రక్కు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ప్రాథమి కంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ప్రమాదానికి కారణమైన ట్రక్కు డ్రైవర్ కోసం గాలిస్తు న్నారు. రోడ్డు ప్రమాదంలో నలుగురు పోలీసు సిబ్బందిని కోల్పోవ డంపై ఉన్నతాధికారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన కానిస్టేబుళ్ల కుటుంబాలకు ప్రభుత్వం తరపున సహాయం అందించేం దుకు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం.

మరో స్లీపర్ బస్సు ప్రమాదం.. ముగ్గురు మృతి, ఏడుగురి పరిస్థితి విషమం



జైపూర్: ప్రయాణికులతో వెళ్తున్న స్లీపర్ బస్సు ట్రక్కును ఢీ కొట్టడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ ఘటన రాజస్థాన్‌లోని సికార్ జిల్లాలో జైపూర్-బికనీర్ జాతీయ రహదారిపై అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. ఫతేపూర్ సమీపంలో ఒక స్లీపర్ బస్సు ట్రక్కును బలంగా ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన సంభవించింది. మృతులతో పాటు 28 మంది గాయపడ్డారు, వీరిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉందని ఫతేపూర్ ఎస్.హెచ్.ఓ మహేంద్ర కుమార్ వెల్ల డించారు. ప్రమాద సమయంలో బస్సులో దాదాపు 50 మంది ప్రయా ణికులు ఉన్నారు. ఈ బస్సు యాత్రికులతో వైష్ణో దేవి యాత్ర ముగిం చుకుని, ఖాటు శ్యామ్ జీ వైపు పయనిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ఆస్పత్రులకు తర లించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అధి కారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భూభాగాల అప్పగింతకు జెలెన్‌స్కీ ససేమిరా

రష్యాకు తమ భూభాగాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అప్పగించబో మని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ తేల్చిచెప్పారు. అలా అప్పగించేందుకు తమకు అధికారాలు లేవని కూడా స్పష్టం చేశారు. ''మేం మా భూభాగాలను వదులుకోవాలని రష్యా ఒత్తిడి చేస్తోంది. కానీ మేం వాటిని వదులుకోబోం. పోరాటం కొనసాగిస్తాం. భూభాగాల అప్పగింత హక్కు మాకు లేదు. ఉక్రెయిన్ చట్టాలు, రాజ్యాంగం, అంతర్జాతీయ చట్టాల ప్రకారం చూసుకున్నా అంతే'' అని జెలెన్‌స్కీ సోమవారం రాత్రి మీడియా ప్రతినిధులతో వాట్సప్ చాట్‌లో పేర్కొన్నారు. మరోవైపు- శాంతి ప్రణాళికకు అంగీకారం తెలపాలంటూ అమెరికా నుంచి ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో.. ఉక్రెయిన్‌కు అనుకూలంగా ఐరోపా దేశాల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలను జెలెన్‌స్కీ ముమ్మరం చేశారు.

తాజాగా ఆయన పోప్ లియో-14తోనూ భేటీ అయ్యారు. వివిధ దేశాల్లో సుడిగాలి పర్యటనలతో తీరిక లేకుండా గడుపుతుండటంతో.. జెలెన్‌స్కీ సంప్రదాయ విధానాల్లో జరిగే విలేకర్ల సమావేశాలకు దాదాపు దూరంగా ఉంటున్నారు. విమాన ప్రయాణంలో ఉండగా మీడియా ప్రతినిధులతో వాట్సప్ చాట్ ద్వారా పలు వివరాలు పంచు కుంటున్నారు.

ఇండోనేషియాలో అగ్నిప్రమాదం..

ఇండోనేషియా రాజధాని జకార్తాలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఏరియల్ సర్వే కోసం ఉపయో గించే డ్రోన్లు తయారు చేసే ఏడంతస్తుల కార్యాలయంలో మంగళవారం ఒక్కసారిగా మంటలు చెల రేగాయి. ఈ ఘటనలో 22 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు మంటల్లో చిక్కు కుని గాయపడినట్టు తెలు స్తోంది. అగ్నికీ లలు సమీపంలోని భవనాలకూ వ్యాపించ డంతో అక్కడి ప్రజలను ఇండ్లు ఖాళీ చేయిం చి.. సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు అధికారులు వెల్లడించారు. కార్యాలయ భవ నంలోని మొదటి అంతస్తులో ఉన్న గోదాం లోని బ్యాటరీ పేలడంతో ఈ మంటలు చెల రేగినట్టు అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. మంటలు పైఅంతస్తులకు వ్యాపిం చడంతో భవనంలో అనేక మంది చిక్కుకు న్నారని.. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తు న్నామని తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక బృందాలు మంటలు ఆర్పడానికి శ్రమిస్తున్నాయన్నారు.

ఫేక్ ఓట్లపై ఎలక్షన్ కమిషన్ ఇంత వరకూ క్లారిటీ ఇవ్వలేదు

న్యూఢిల్లీ: ఎస్ఐఆర్‌పై లోక్‌సభలో వాడీ వేడీ చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ఎస్ అనేది ఎన్నికల వ్యవస్థతో పాటు సీబీఐ, ఈడీ సంస్థలను ప్రభుత్వం తన గుప్పిట్లో పెట్టుకుందన్నారు. సీబీఐ చీఫ్‌ను సీజేఐ ఎందుకు ప్రతిపాదించడం లేదని అడిగారు. కేంద్రం విద్యా వ్యవస్థను పూర్తిగా మార్చేసిందని మెరిట్‌తో సంబంధం లేకుం డా యూనివర్సిటీలకు వీసీలను నియమిస్తు న్నారని ప్రశ్నించారు. ఎలక్షన్ కమిషనర్ లకు ఇంత పెద్ద గిఫ్ట్ ఏ ప్రధాని, హోంమంత్రి ఇవ్వలేదన్నారు. 45 రోజుల్లో సీసీటీవీ ఫుటేజ్ ధ్వంసం చేసే నిబంధన ఎందుకని?.. ఇది డేటా సంరక్షణ కాదు డేటా చోరీ అని రాహుల్ విమర్శించారు. ఉత్తరప్రదేశ్, హర్యానాలో ఓటు చోరీ జరిగిందన్నారు. ఫేక్ ఓట్లపై ఎలక్షన్ కమిషన్ ఇంత వరకూ క్లారిటీ ఇవ్వలేదని తెలిపారు. ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా వ్యవహరించేవారిని ప్రభుత్వం టార్గెట్ చేస్తోందని రాహుల్ ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ అన్ని వ్యవస్థలను తన గుప్పెట్లో ఉంచడానికి ప్రయత్నిస్తుందని రాహుల్ అన్నారు. ఎన్నికల వ్యవస్థ ఆర్ఎస్ఎస్ చేతుల్లో ఉందని విమర్శించారు.

లిథువేనియాలో నేషనల్ ఎమర్జెన్సీ తెచ్చిన బెలూన్లు

బెలారస్ ప్రయోగిస్తున్న వాతావరణ బెలూన్ల వల్ల లిథువేనియాలో నేషనల్ ఎమ ర్జెన్సీ విధించాల్సి వచ్చింది. బెలారస్ ప్రయో గిస్తున్న బెలూన్లతో తరచూ లిథువేనియా గగనతల మార్గాల్లో సమస్యలు తలెత్తుతుం డడంతో ఆ దేశ ప్రభుత్వం నేషనల్ ఎమర్జెన్సీ ప్రకటించింది. ఇందులోభాగంగా పోలీసు లు, భద్రతా బలగాలతో పాటు సైన్యం కూడా సరిహద్దు ప్రాంతాల్లో గస్తీ నిర్వహి స్తుందని ఆ దేశాధ్యక్షుడు తెలిపారు. ఈ సమ యంలో పార్లమెంట్ నుంచి వచ్చే అదనపు హక్కుల ద్వారా సైన్యం అనుమానాస్పద ప్రదేశాల్లో సోదాలు నిర్వహించడం, నిబం ధనలు ఉల్లంఘించిన వారిని అదుపులోకి తీసుకోవడం వంటి చర్యలు చేపడుతుంది. పౌరులపై దీని ప్రభావం పరిమితంగా ఉం టుందని ప్రభుత్వం తెలిపింది. ఇరుదేశాల సరిహద్దు ఉద్రిక్తతలపై చర్చలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు లిథువేనియా అధ్యక్షుడు గిటానస్ ప్రకటించారు. బెలూన్ల తో తమపై బెలారస్ చేస్తున్న హైబ్రిడ్ దాడిని ఎదుర్కోవడానికి కఠిన చర్యలు తీసుకుంటు న్నట్లు ప్రధాని ఇంగా రుగినియెక్ పేర్కొన్నా రు. బెలూన్లపై ఉన్నతాధికారులు దర్యాప్తు ప్రారంభించారని.. వీటి వెనక ఉన్న కుట్ర త్వరలోనే బయటపడనుందని అంత ర్గత మంత్రి వ్లాడిస్లావ్ కొంద్రాటోవిచ్ అన్నారు.

కేరళలో లోకల్ బాడీ పోల్స్..

భారీ పోలింగ్ నమోదు

కేరళ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మంగళవారం జరిగిన తొలి దశలో భారీగా పోలింగ్‌నమోదయింది. మంగళవారం ఏడు జిల్లాల్లో తొలి దశ పోలింగ్‌ను నిర్వహిం చారు. సాయంత్ర 6 గంటల సమయానికి మూడు జిల్లాల్లో పోలింగ్ 70శాతానికి పైగా పోలింగ్ నమోదయింది. తిరువనంతపురం, కొల్లాం, పథనంథిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఇడుక్కి, ఎర్నాకుళం జిల్లాల్లో తొలి దశ జరిగింది. వీటిలో ఎర్నాకుళం జిల్లాలో అత్య ధికంగా 73.36శాతం, అలప్పుజలో 72.74 శాతం, ఇడుక్కిలో 70.26 శాతం నమోద యింది. కొట్టాయంలో 69.77శాతం, కొల్లాంలో 69.32 శాతం, తిరువనంతపు రంలో 65.93శాతం, పథనంథిట్టలో 65.91శాతం పోలింగ్ నమోదయింది. మంగళవారం ఉదయం 7 గంటలకే పోలిం గ్ ప్రారంభమయింది. 595 స్థానిక సంస్థ లకు ఈ తొలి దశలో ఎన్నికలు జరిగాయి. రెండో దశ ఈ నెల 11న జరగనుంది. ఈ నెల 13న ఫలితాలు వెల్లడించనున్నారు. తిరువనంతపురంలో క్యూలైన్‌లో నిల్చున్న ఒక వృద్ధ మహిళా ఓటర్ మృతి చెందారు. పట్టణంలోని తిరువల్లంవార్డులోని పచలూర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన బూత్ నంబర్6 లో 73ఏళ్ల శాంత అనే ఓటర్ తన ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం క్యూలైన్‌లో వేచిచూస్తున్నారు. అయితే ఒక్క సారిగా కుప్పకూలిపోయారు. స్తానికులు ఆసుపత్రికి తీసుకుని వెళ్లారు.

వందేమాతర గేయాన్ని మత ఆయుధంగా మార్చేలా 'సంఘ్' కుట్ర

న్యూఢిల్లీ: వందేమాతరం మనకు గొప్ప జాతీయ ఉద్యమ చరిత్రను గుర్తు చేస్తుందని సీపీఐ(ఎం) ఎంపీ వి.శివదాసన్ అన్నారు. రాజ్యస భలో మంగళవారం వందేమాతరంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. వందేమా తరం గేయాన్ని సంఘ్ పరివార్ మతత త్వానికి ఆయుధంగా మార్చడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ''భారత్ మాత ఎవరు ? అనే ప్రశ్నతలెత్తుతోందని అన్నారు. గుజరాత్, మధ్య ప్రదేశ్‌లలో తమ పిల్లలను పోషించడానికి ఇబ్బంది పడుతున్న తల్లులు, మహారాష్ట్ర, రాజస్థాన్‌లో తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడిచే తల్లులు, బుల్డోజర్లతో తమ ఇండ్లను కూల్చివేయడంతో చలిలో వీధుల్లో పడిన తల్లులు భారత్‌మాతలని అన్నారు. రైతుల పోరాట సమయంలో వారు నాసిక్ నుంచి ముంబయికి, అమృత్‌సర్ నుంచి ఢిల్లీకి కాలినడ కన నడిచారని తెలిపారు. ''మనమందరం భారత్ మాత బిడ్డలం'' అని నెహ్రూ అన్నారని చెప్పారు. ''వందేమాతరంలో ప్రస్తావించిన 'స్వచ్ఛమైన నీరు' ఎక్కడీ గంగా, యమున చెత్తతో నిండి ఉన్నాయి. 'సుఫల్' ఎక్కడీ ఆపిల్ రైతులు, దానిమ్మ రైతులకు సరైన ధర లేదు. మార్కెట్లో ధర భరించలేనిది. మార్కెట్లో పండ్లు రసాయనాలతో నిండి ఉన్నాయి. 'మలయజ శీతలాం సస్యశ్యామలం' కూడా విదేశీయులదే. దేశరాజధాని గ్యాస్ చాంబర్‌గా మారింది. ఢిల్లీవాసులు అత్యంత కలు షితమైన గాలిని పీల్చుకుంటున్నారు. కేంద్ర ప్రాజెక్టు కోసం అండ మాన్‌లో కోటి చెట్లను నరికివేస్తున్నారు'' అని అన్నారు. ''వందేమా తరం అనేది మధురమైన భాష అని చెబుతున్నారు. కానీ గాడ్సే వార సులు ద్వేషపూరిత ప్రసంగాలు చేస్తున్నారు. ఆహారం పేరుతో, రచన మతం పేరుతో ప్రజలను చంపుతున్నారు. గౌరీ లంకేశ్, దభోల్కర్, పన్సారే లందరినీ చంపారు. రచన పేరుతో వారిని జైలులో పెడుతు న్నారు. ఆనంద్ తేల్తుంబ్డే, ప్రబీర్ పుర్కాయస్థ, స్టాన్ స్వామి, తీస్తా సెతల్వా ద్‌లను జైలులో పెట్టారు. వందేమాతరం అనేది జాతీయ గేయం. కానీ గాడ్సే వారసులు వందేమాతరంను మతం పేరుతో చిత్రీ కరిస్తున్నారు. మనది భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వారసత్వం. ఇది 16ఏండ్ల వయసులో బ్రిటీష్‌జెండాను కూల్చివేసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన హరి కిషన్ సింగ్ సూర్జిత్ వారసత్వం. ఇది స్వాతంత్ర్య దినోత్సవం నాడు జైలులో ఉన్న ఎకె గోపాలన్ వారసత్వం. జాతీయ పోరాటానికి ద్రోహం చేసిన సావర్కర్ వారసత్వం కాదు. సావర్కర్, మౌదుడి అనుచరులపైపోరాటం కొనసాగాలిఅని శివదాసన్ అన్నారు.

సోనియా గాంధీకి కోర్టు నోటీసులు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీకి కోర్టు నోటీసులు జారీ చేసింది. భారత పౌరసత్వం రాక ముందే ఓటరు జాబితాలో ఆమె పేరును చేర్చారన్న ఆరోపణల నేపథ్యంలో దాఖలైన పిటిషన్‌పై రౌజ్ అవెన్యూలోని సెషన్స్ కోర్టులో మంగళవారం విచా రణ జరిగింది. అనంతరం సెషన్స్ కోర్టు సోనియాకు నోటీసులు జారీ చేసింది. పిటిషనర్ తరఫు న్యాయవాది పవన్ నారంగ్ దీనిపై వాది స్తూ.. సోనియాగాంధీకి పౌరసత్వం రాకముందే ఆమె పేరును ఓటరు జాబితాలో చేర్చారని, అందుకోసం అవకతవకలకుపాల్పడ్డారని ఆరో పించారు. దీనిపై పునఃపరిశీలన అవసరమన్నారు. 1980లో ఓటర్ల జాబితాలో పేరు కోసం కొన్ని నకిలీ పత్రాలను సృష్టించి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఆమె పేరును తొలగించి.. మళ్లీ 1983లో తిరిగి చేర్చారన్నారు. ఈ రెండు కూడా సోనియాకు పౌరసత్వం రాకముందే జరిగాయన్నారు. దీనికి సంబంధించిన కొన్ని ఆధారాలను సమర్పించారు. వీటన్నింటినీ పరిశీలించిన కోర్టు.. వివ రణ ఇవ్వాలని సోనియాతో పాటు ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు జారీ చేసింది. ఈ కేసుపై తదుపరి విచారణ వచ్చే ఏడాది జనవరి 6న జరగనుంది. ఇక, గతంలో ఇదే విషయంలో మెజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఈ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిష నర్ కోరారు. ఈ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. దీనిని పిటిషనర్ సెషన్స్ కోర్టులో సవాల్ చేయగా.. ఈ నోటీసులు జారీ అయ్యాయి.

ఇండిగో అంతర్గత తప్పిదాలే కారణం

న్యూఢిల్లీ: దేశీయ అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగోపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. తీవ్రమైన పైలట్ల కొరత, కొత్త ఫ్లైట్ డ్యూటీ నిబంధనల కారణంగా ఆ సంస్థ భారీగా విమానాలను రద్దు చేస్తున్న నేపథ్యంలో ఇండిగో నడపగల విమానాల సంఖ్యపై 10 శాతం కోత విధిస్తూ కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ మంగళ వారం ఉత్తర్వులు జారీ చేసింది.అంతకుముందు, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఇండిగో కార్యకలాపాలను 5 శాతం తగ్గించా లని ఆదేశించగా, తాజాగా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ కోతను 10 శాతానికి పెంచింది. ఈ విషయంపై కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ''ఇండిగో మొత్తం రూట్లను తగ్గించడం అవసరమని మంత్రిత్వ శాఖ భావిస్తోంది. ఇది సంస్థ కార్యకలాపాలను స్థిరీకరించడానికి, విమానాల రద్దును తగ్గించ డానికి సహాయపడుతుంది. అందుకే 10 శాతం కోత విధించాం అని వివరించారు.ఈ ఆదేశాలను పాటిస్తూనే, ఇండిగో తన అన్ని గమ్యస్థా నాలకు యథావిధిగా సర్వీసులు నడుపుతుందని ఆయన తెలిపారు. ఛార్జీల పరిమితి, ప్రయాణికుల సౌకర్యాల విషయంలో ఎలాంటి మిన హాయింపులు లేకుండా మంత్రిత్వ శాఖ ఆదేశాలను పాటించాలని ఇండిగోకు స్పష్టమైన సూచనలు ఇచ్చినట్లు వెల్లడించారు.గత వారం రోజులుగా సిబ్బంది రోస్టర్లు, ఫ్లైట్ షెడ్యూళ్ల నిర్వహణలో ఇండిగో అంతర్గత తప్పిదాల వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని మంత్రి పేర్కొన్నారు. దీనిపై విచారణ కొనసాగుతోందని, పరిస్థితిని సమీక్షించేందుకు ఇండిగో ఉన్నత యాజమాన్యంతో మరోసారి సమా వేశమైనట్లు తెలిపారు. మంగళవారం కూడా ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్‌ను మంత్రిత్వ శాఖకు పిలిపించి వివరాలు అడిగినట్లు చెప్పారు. డిసెంబర్ 6 వరకు రద్దయిన విమానాలకు 100 శాతం రిఫండ్‌లు పూర్తి చేశామని సీఈఓ ధృవీకరించారని, మిగిలిన రిఫండ్‌లు, బ్యాగేజీ అప్పగింత పక్రియను వేగవంతం చేయాలని కఠిన ఆదేశాలు జారీ చేశామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.దేశీయ విమాన యాన మార్కెట్‌లో ఇండిగో 65 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉండగా, ఎయిర్ ఇండియా 27 శాతం వాటాతో రెండో స్థానంలో ఉంది. నవంబర్ నెలలో ఇండిగో మొత్తం 951 విమానాలను రద్దు చేయడం గమనార్హం.

పల్లె ప్రగతికి కూటమి బాటలు

- మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు నియోజకవర్గంలో 41 కి.మీల 21 రహదారి మరమ్మతులు, నిర్మాణ పనులకు రూ.28.89 కోట్ల పరిపాలన అనుమతులు జారీ
- సీఎం, డిప్యూటీ సీఎంలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేష్
- త్వరలోనే నూతన రోడ్లపై సురక్షిత ప్రయాణం చేయవచ్చని వెల్లడి
- అభివృద్ధికి పర్యాయపదంగా కూటమి ప్రభుత్వం నిలిచింది



నిడదవోలు డిసెంబర్ 10 వుదయం ప్రతినిధి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఏపీ రూరల్ రోడ్స్ స్ట్రెంతింగ్ ప్రాజెక్టు (ఏపీఆర్ఎస్పీ) తొలి దశ క్రింద నిడదవోలు నియోజక వర్గంలో 41 కి.మీల 21 రహదారి మరమ్మతులు, నిర్మాణ పనులకు గానూ రూ.28.89 కోట్ల ప్రత్యేక పీఆర్ఆర్ (ప్లాన్) నిధులను కేటాయిస్తూ వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా కూటమి ప్రభుత్వం పరిపాలన అనుమతులు జారీ చేయడంపై మంత్రి కందుల దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు. అందులో భాగంగా ఉండ్రాజవరం మండలంలో 9 పనులకు రూ.15.56 కోట్లు, పెరవలి మండలంలో 5 పనులకు గానూ 8.71 కోట్లు, నిడదవోలు మండలంలో 7 పనులకు గానూ రూ.4.62 కోట్లు కేటాయించిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో రూ.72.39 కోట్లతో 125 కి.మీల గ్రామీణ రహదారులకు మహర్దశ రానుందని అన్నారు. మెరుగైన నాణ్యతతో రోడ్లు నిర్మించడం, మరమ్మతులు చేయడం తద్వారా రవాణా సౌకర్యాలను మెరుగు పర్చే ఉద్దేశంతో అభివృద్ధికి పర్యాయపదంగా కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో ఏపీ గ్రామీణ ప్రాంతాల రోడ్లు పట్టణ రోడ్లకు ధీటుగా నిర్మాణం జరుపుకో నున్నాయని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

రోడ్ల అభివృద్ధికి మోక్షం

గడిచిన ఐదేళ్లలో నిడదవోలు నియోజకవర్గంలోని గ్రామీణ రహదారులు పూర్తిగా అధ్వాన్నస్థితికి చేరుకొని వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో ఆ పరిస్థితిని గమనించి ఆయా రోడ్ల అభివృద్ధికి మోక్షం కలిగించాలని మంత్రి కందుల దుర్గేష్ తొలి నుండి కృతనిశ్చయంతో ఉన్నారు. తట్టెడు మట్టి కూడా వేయని గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో అడుగుకొక గుంత ఏర్పడి ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు వర్ణనాతీతం అన్నారు. ఈ క్రమంలో రోజూవారీ ప్రయాణాలతో పాటు పంట ఉత్పత్తులు తరలించేందుకు రైతులు, ప్రజలు, వాహనదారులు పడ్డ ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని మార్చాలని నిర్ణయించిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి సంబంధిత అంశాన్ని మంత్రి దుర్గేష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల వినతి మేరకు నిడదవోలు నియోజకవర్గం లోని మూడు మండలాల్లో దెబ్బతిన్న రహదారులు నిర్మించి ప్రజలకు సురక్షితమైన ప్రయాణానికి బాటలు వేయాలని కోరుతూ పదుల సంఖ్యలో ప్రభుత్వానికి ఇచ్చిన అన్ని ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు అంగీకరించి రోడ్లను మంజూరు చేయడంపై మంత్రి దుర్గేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ క్రింద కొన్ని రహదారులు మరమ్మతులకు నోచుకున్నాయని, ప్రస్తుతం అధునాతన పరిజ్ఞానంతో నిర్మించే రోడ్లతో రహదారి వ్యవస్థ మరింత పటిష్టంగా కానుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిడదవోలు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట మాట ప్రకారం అందమైన రహదారులు నిర్మిస్తానని చెప్పిన మంత్రి కందుల దుర్గేష్ ఆ దిశగా ముందుకు సాగుతుండటంపై ప్రజల్లో సంతృప్తి నెలకొంది. త్వరలోనే సరికొత్త రహదారులతో నియోజకవర్గం అభివృద్ధి పథంలో సాగడమే గాక పల్లెల్లో ప్రగతి వికసిస్తుందని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్యాస్ బిల్ కంటే ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలు

జిల్లా ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య

తిరుపతి, డిసెంబర్ 10, వుదయంప్రతినిధి: గ్యాస్ బిల్ అమౌంట్ కన్నా ఎక్కువగా వసూలు చేసే గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య గ్యాస్ డీలర్లను హెచ్చరించారు. బుధవారం జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లాలోని గ్యాస్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఐవిఆర్ఎస్ పాజిటివ్ ప్రిస్క్రిప్షన్ సర్వే మీద మన జిల్లాలో 28 గ్యాస్ డీలర్లపై ఎక్కువ పాజిటివ్ కాల్స్ వచ్చాయని అన్నారు. గ్యాస్ డీలర్లకు సంబంధించిన గ్యాస్ డెలివరీ బాయ్స్ గ్యాస్ డెలివరీ చేసినప్పుడు గ్యాస్ బిల్ అమౌంట్ కన్నా ఎక్కువగా వసూలు చేయుచున్నారని ఐవిఆర్ఎస్ రిపోర్ట్స్ లో పాజిటివ్ గా వచ్చాయని, కావున ఎజెన్సీ నిర్వాహకులు గ్యాస్ డెలివరీ బాయ్స్ కి నియమ నిబంధనలను పాటించేలా చూడాలన్నారు. ఇలాంటివి జిల్లాలో మరలా పునరావృతం అయితే గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 2000 సంతకాలు సేకరణ

జమ్మలమడుగు, డిసెంబర్ 10, (వుదయం ప్రతినిధి) మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జమ్మలమడుగు పట్టణంలోని కన్నెల్లూరు ప్రాంతం నుండి రెండువేల సంతకాలు సేకరించినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు వల్లంభాయి హృషికశవరెడ్డి, పేర్కొన్నారు. బుధవారం జమ్మలమడుగు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ పోన్నపురెడ్డి రామసుబ్బారెడ్డికి సంతకాల సేకరణ బుక్ లెట్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల పిలుపుమేరకు కోటి సంతకాలb సేకరణలో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కన్నెల్లూరు లోని ప్రతి గడప గడపకు పర్యటించి పెద్ద ఎత్తున సంతకాలు సేకరణ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ నెల 17వ తేదీన రాష్ట్ర గవర్నర్కు కోటి సంతకాలు సేకరణ పేపర్లను అందిస్తున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం వైద్య విద్య పేద మధ్య తరగతికి చెందిన పలువురు విద్యార్థులకు అందించకుండా దూరం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి సర్కార్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చిన్నకొమ్మర్ల మోహన్ రెడ్డి, వైకాపా రాష్ట్ర రజక విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ లోగిడి జయన్న, వైకాపా రాష్ట్ర బీసీ సెల్ సెక్రెటరీ గజ్జల లక్ష్మయ్య, వైకాపా రాష్ట్ర మేధావుల సెక్రెటరీ వేణు యాదవ్, వైకాపా 16 వ వార్డు ఇంచార్జ్ సి.మురళి, వైకాపా నాయకులు దేవగుడి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకం

- లక్ష రెండు వందల సంతకాలు సేకరణ
- వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు

ప్రొద్దుటూరు, డిసెంబర్ 10, (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి చేపట్టిన ప్రజాభిప్రాయ సంతకాల సేకరణ లో భాగంగా, వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరు నందు మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ వ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఒక్క లక్ష రెండు వందల సంతకాలు సేకరించినట్లు నియోజకవర్గ వైసిపి నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డు లోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు, అనంతరం కడపలోని వైసిపి జిల్లా కార్యాలయం నందు అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డికి సంతకాల సేకరణ జాబితా అందచేయడం జరిగింది. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, రాచమల్లు అభిమానులు పాల్గొన్నారు.

డిసెంబర్ 12 న కలెక్టరేట్ వద్ద ధర్నా

సిఐటియు మండల కన్వీనర్ పోడియం లక్ష్మణ్

చింతూరు :-డిసెంబర్ 10 వుదయం న్యూస్: చింతూరు సిఐటియు ముఖ్య నాయకుల సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ పోడియం లక్ష్మణ్ పాల్గొని. వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో పేద గర్భిణీలు. బాలింతలు. చిన్నపిల్లలకు అంగన్వాడీ వర్కర్లు. హెల్పర్లు. మినీ వర్కర్లు. అనేక సేవలు అందిస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు. అంగన్వాడిలకి వేతనాలు పెంపు తదితర సమస్యలు పరిష్కారం చేయాలని 2023 డిసెంబర్లో 42 రోజులు పాటు చరిత్రత్మక సమ్మె నిర్వహించాము. ఇప్పుడున్నటువంటి కూటమి నాయకులు సమ్మె టెంట్లు దగ్గరకు వచ్చి అంగన్వాడీ కార్మికులందరికీ కూడా మా కూటమి ప్రభుత్వం అధికారంకు వస్తే ఆదుకుంటామని అన్నారు . సమ్మె ముగింపు సందర్భంగా 2024 జూలైలో అంగన్వాడిలకు వేతనాలు పెంచుతామని. ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానని మినిట్స్ ఇచ్చారు. అయినా నేటి వరకు వేతనాలు పెంచలేదు. రాష్ట్రంలో ఇటీవల 4687 మినీ సెంటర్లు మెయిన్ సెంట్రల్ కు మారుస్తూ జీవో ఇచ్చారు. ఇంకా 1810 మినీ సెంటర్లో క్వాలిఫికేషన్ లేదని మెయిన్ సెంటర్ గా మార్చలేదు. కొంతమంది మినీ వర్కర్లకు పదోతరగతి పాసైన మెయిన్ సెంటర్ గ అప్ గ్రేడ్ చేయలేదు. గ్రాడ్యూటీ జీవో నెంబర్ 8ను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రైడ్లెన్స్ రూపొందించలేదు. సంక్షేమ పథకాలు అమలు కావడం లేదు. హెల్పర్ల ప్రమోషన్లు రాజకీయం జోక్యం వలన అర్హతకు ప్రమోషన్లు రావడం లేదు. సెంటర్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పని చేయనందువలన పేస్ యాప్. ఆన్లైన్ వర్క్ చేయడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. అంగన్వాడీ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి. అన్ని యాప్ లు కలిపి ఒక యాప్ గా మార్చాలి. ఎఫ్ ఆర్ ఎస్ యాప్ రద్దు చేయాలి. సెంటర్ నిర్వహణకు 5 జి ఫోన్లు ఇవ్వాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలి. పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. అనేక సమస్యలతో ఈ నెల 12న చింతూరు ఐటీడీఏ వద్ద ధర్నా కార్యక్రమం ఉంటది ధర్నాకి చింతూరు. విఆర్ పురం.కూనవరం. ఎటపాక. మండలాల్లో ఉన్నటువంటి అంగన్వాడీ వర్కర్లు. హెల్పర్లు . మినీ వర్కర్లు. ఆయాలు. అందరు కూడా ఈ ధర్నా కీ వచ్చి జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మండల కో కన్వీనర్ కారం సుబ్బారావు. నాయకులు కుంజా శ్రీను. ధర్మల వీరభద్రం. ముర్రం భద్రయ్య పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

అధికారులకు దిశానిర్దేశంచేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి, డిసెంబర్ 10, వుదయంప్రతినిధి: తిరుపతి జిల్లాలోని డివిజనల్ మరియు మండల స్థాయి రెవెన్యూ అధికారులతో ట్రైని కలెక్టర్ సందీప్ రఘువాన్సీ, జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులతో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాలోని. డివిజనల్ మరియు మండల రెవెన్యూ అధికారులు ల్యాండ్ అండ్ సర్వేయర్లతో రెవెన్యూ అంశాలు, భూసమస్యలపై సంబంధిత అధికారులతో పిఎమ్ఎవై హౌసింగ్ లకు సంబంధించి పోసిషన్ సర్టిఫికెట్స్, రెవెన్యూ మరియు రీ సర్వే, ల్యాండ్ అలినేషన్, ప్రైవేట్ ల్యాండ్ 22 ఏ, ల్యాండ్ రెగ్యులరీసేషన్, అసైన్మెంట్ ల్యాండ్స్, ఇనాం, ఆర్ ఓ ఆర్ – వెబ్ ల్యాండ్, మాటేషన్ ఐ వి ఆర్ ఎస్, ఎలక్షన్స్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిస్కార వేదికకు వచ్చు అర్జీలు అధిక మొత్తంలో రెవెన్యూ, భూసమస్యలు, పిఎమ్ఎవై హౌసింగ్ లకు సంబంధించి పోసిషన్ సర్టిఫికెట్స్, రెవెన్యూ మరియు రీ సర్వే, ల్యాండ్ అలినేషన్, ప్రైవేట్ ల్యాండ్ 22 ఏ, ల్యాండ్ రెగ్యులరీసేషన్, అసైన్మెంట్ ల్యాండ్స్, ఇనాం, ఆర్ ఓ ఆర్ – వెబ్ ల్యాండ్ లపై వస్తున్నాయన్నారు. అర్జీలను నిర్ణయించిన కాలం లోపల డివిజన్ స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను డివిజనల్ అధికారులు, మండల స్థాయిలో తహసీల్దార్లు పరిష్కారం చూపాలన్నారు. అలాగే అధిక మొత్తంలో రెవెన్యూ, భూసమస్యలపై కోర్టు కేసులు నమోదు అవుతున్నాయని వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను కోరే అర్జీలను సమర్పించువారికి సకాలంలో కుల ధ్రువీకరణ పత్రాలను అందేలా చూడాలన్నారు. రెవెన్యూ, భూసమస్యలు, ఇతరత్రా పనులపై కార్యాలయాలకు వచ్చు ప్రజలతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలన్నారు. వారి సమస్యలను సవదానంగా వింటూ సమస్యలను గడువులోగా పరిస్కారం చేస్తామనె భరోసా కల్పించాలన్నారు. అప్పుడే వారికి మనపై ప్రభుత్వం పై నమ్మకం కలుగుతుందన్నారు. డివిజనల్, మండల స్థాయిలో సంబంధిత అధికారులపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని అలాగే తహసీల్దార్లు, సర్వేయర్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి,రోజ్ మాండ్, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్ డి ఓ లు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, జిల్లా ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ్ కుమార్, జిల్లాలోని తహసీల్దార్లు, సర్వేయర్లు, కలెక్టరేట్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలి

- సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలి
- జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

కర్నూలు, డిసెంబర్ 10 వుదయం న్యూస్ ప్రతినిధి : ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలని, సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశించారు. బుధవారం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామ సచివాలయాన్ని, సక్షం అంగన్వాడీ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా సచివాలయంలో మూమెంట్ రిజిస్టర్, హాజరు పట్టిక తదితర కార్యాలయ సంబంధిత రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. సిబ్బంది హాజరు, సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సేవల స్థాయి గురించి సిబ్బందితో ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరవ్వాలని జేసీ ఆదేశించారు. ప్రజలను సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా పనిచేయాలని స్పష్టం చేశారు. సేవలకు సంబంధించి పెండింగ్ లేకుండా ప్రాధాన్యతతో క్లియర్ చేయాలని సూచించారు. ఆ తరువాత గ్రామంలోని సక్షం అంగన్వాడి కేంద్రాన్ని కూడా ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడిలో నిర్వహణ, పిల్లలకు అందుతున్న ఆహారం, పోషణ ప్రణాళికల అమలుపై సమగ్రంగా పరిశీలించారు. పోషణ యాప్‌లో నమోదు చేసిన వివరాలు, రికార్డులు, హాజరు సమాచారం, పంపిణీ ప్రక్రియను కూడా పరిశీలించారు. పిల్లలకు సరైన పోషకాహారాన్ని తప్పనిసరిగా అందించాలని, అంగన్వాడి పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, గర్భిణీ స్త్రీలకు టేక్ హోమ్ రేషన్‌ను సక్రమంగా, ఏ లోపాలు లేకుండా అందించాలని జాయింట్ కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.

ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను రాష్ట్రప్రజలే తప్పుపట్టారు

పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

కర్నూలు డిసెంబర్ 10 వుదయం న్యూస్ ప్రతినిధి : కూటమి ప్రభుత్వంపై ప్రజల అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించాల్సిన పరిస్థితి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. పాణ్యం నియోజకవర్గంలోనే 60 వేల సంతకాలు రావడం ప్రజల ఆగ్రహానికి సూచిక అన్నారు. సేకరించిన సంతకాల పత్రాలను విజయవాడలోని మాజీ సీఎం జగన్ కార్యాలయానికి తరలిస్తున్నామన్నారు. డిసెంబర్ 15న గవర్నర్‌కు నివేదన సమర్పించనున్నామని తెలిపారు.

ప్రైవేటీకరణ వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని, ప్రభుత్వం దీనిపై ఏ మాత్రం ఆలోచించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిరుద్యోగ సమస్య తీవ్రమయ్యే సమయంలో మెడికల్ రంగంలో కూడా ప్రైవేటీకరణ పెంచి అవకాశాలు తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమా అని ప్రశ్నించారు.ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రభుత్వం ప్రజలనుంచి మరింత దూరమవుతున్న సంకేతాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను ఉత్సాహపరిచేలా ప్రభుత్వం క్రీడలు

టీడీపీ నాయకులు గద్దె క్రాంతి కుమార్

విజయవాడ డిసెంబర్ 10 (వుదయంప్రతినిధి):- ఉపాధ్యాయుల ఆరోగ్యం, శారీరక దృఢత్వం, జట్టు భావన పెంపొందించేందుకు రాష్ట్ర విద్యాశాఖ చేపడుతున్న క్రీడా కార్యక్రమాలు ప్రశంసనీయం అని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం విజయవాడ తూర్పు నియోజకవర్గం తరపున ఉపాధ్యాయుల క్రికెట్ జట్టుకు శాసనసభ్యులు గద్దె రామమోహన్ ఆదేశాల మేరకు గోవిందరాజులు హైస్కూల్ ప్రాంగణంలో ఉపాధ్యాయులకు క్రికెట్ కిట్‌ను గద్దె క్రాంతి కుమార్ సొంత నిధులతో కొనుగోలు చేసి ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా గద్దె క్రాంతి మాట్లాడుతూ "విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి మంత్రి నారా లోకేష్ గారు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించే దిశగా మార్పులు చేయడంతో పాటు, ఉపాధ్యాయులను ఉల్లాసపరచే కార్యక్రమాలను కూడా ముందుకు తెస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులే సమాజ నిర్మాణ శిల్పులు... వాళ్లు ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉంటేనే విద్యార్థుల్లో ఉత్తేజం పెరుగుతుందని గద్దె క్రాంతి అన్నారు. క్రీడలు ఉపాధ్యాయుల్లో ఒత్తిడి నిర్వహణ, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడలు నిర్వహిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు క్రీడల్లో చురుకుగా పాల్గొంటే విద్యార్థుల్లోనూ క్రీడా భావన, ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుందని చెప్పారు. ఈ క్రీడలు ఉపాధ్యాయుల ఐక్యత, స్నేహబంధం బలోపేతం కావడానికీ ఈ దోహదం చేస్తాయన్నారు. భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయులకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తూనే ఉంటాం" అని గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్.ఎం. శ్రీనివాసరావు, మోడల్ ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్ జె శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు యాసం చంటి బాబు, ఉ. రామాంజనేయులు, జి. రాజేష్, బి. రాజబాబు, కె. చంద్రశేఖర్, శివ నాగరాజు, సీతా రామాంజనేయులు, డివిజన్ తెదేపా అధ్యక్షులు కర్నా రమేష్, పొట్లూరి రవీంద్ర ప్రసాద్, ఫాతిమా పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి చైర్మన్ జమాల్ ఖాన్ 50 రగ్గులు వితరణ

చింతూరు డిసెంబర్ 10 వుదయం న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు చలికి ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని స్థానిక జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ బుధవారం నాడు 50 రగ్గులను ఆసుపత్రి సూపరిండెంట్ కోటిరెడ్డి సమక్షంలో అందజేశారు. ఏజెన్సీ మన్యంలో చలి రోజురోజుకు ఉధృతం కావడంతో ఆసుపత్రిలో చికిత్సకు వచ్చిన రోగులు చలికి ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితిని ట్రస్ట్ చైర్మన్ కు సూపర్డెంట్ వివరించగా జమాల్ ఖాన్ రగ్గులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి రియాజ్, పి సాల్మన్ రాజు, ట్రస్ట్ సభ్యులు నటరాజ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వేణుగోపాలపురం గ్రామస్థుల సన్మానం

రోడ్డు నిర్మాణానికి రూ.2.48 కోట్లు మంజూరు పట్ల ధన్యవాదములు

అవనిగడ్డ డిసెంబర్10 (వుదయం ప్రతినిధి): ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే ప్రశంసనీయులని వేణుగోపాలపురం గ్రామస్థులు అన్నారు. తమ గ్రామానికి ప్రధాన రహదారి మంజూరు చేయించిన సందర్భంగా బుధవారం సాయంత్రం అవనిగడ్డలో ఎమ్మెల్యే బుద్ధప్రసాదును వారి కార్యాలయంలో కలిసి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తమ ఉల్లిపాలెం – సాలెంపాలెం వయా వేణుగోపాలపురం ప్రధాన రహదారి 7.851 కిలోమీటర్ల మేరకు నిర్మాణానికి సాస్కి నిధుల నుంచి రూ.2.48 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా ధన్యవాదములు తెలిపారు. సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ రోడ్డు సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాదుకు ధన్యవాదములు తెలిపారు.

కోటి సంతకాల సేకరణకు విశేష మద్దతు

– మాజీ ఎమ్మెల్యే సింహాద్రి

అవనిగడ్డ డిసెంబర్10 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ నిర్వహించవలసిన మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు ప్రభుత్వం చేస్తున్న విధానాలను నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కళాశాల ఉండాలని సదుద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయగా కూటమి ప్రభుత్వం ఆ కళాశాలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని విద్యార్థులు తల్లిదండ్రులు సంతకాలు చేసి వారి వ్యతిరేకతను తెలియపరచారన్నారు. రాష్ట్రంలో కోటి సంతకాలను సేకరించెందుకు కార్యక్రమాన్ని ప్రారంభించగా అవనిగడ్డ నియోజకవర్గం నుండి 60 వేల సంతకాలు చేసిన ప్రతులను మచిలీపట్నం జిల్లా పార్టీ కార్యాలయానికి తరలిస్తున్నామన్నారు. సంతకాలు చేసిన ప్రతులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అవనిగడ్డ పార్టీ కార్యాలయం నుండిబైక్ ర్యాలీ నిర్వహించి, అవనిగడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పరిశీలకు మాదు శివరామ కృష్ణ సమక్షంలో మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు మచిలీపట్నం తరలించారు.

టిడిపి నాయకుడిని ఆసుపత్రిలో పరామర్శించిన టిడిపి ఇన్చార్జ్ రెడ్డి

బి కోడురు, డిసెంబర్ 10, (వుదయం ప్రతినిధి) బద్వేల్ నియోజకవర్గంలోని బి కోడూరు మండలం మునెల్లి పంచాయతీ రాజుపాలెం కి చెందిన సర్పంచ్ ఓబుల్ రెడ్డి రమణారెడ్డి సోదరుడు వెంకట రమణ రెడ్డి కడపలోని శ్రీకర హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కొనిరెడ్డి రితేష్ రెడ్డి బుధవారం పరామర్శించారు . ఆయన ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లు ప్రత్యేకంగా కలిసి అడిగి తెలుసుకున్నారు . అనంతరం చికిత్స చేయించుకున్న టిడిపి నాయకుడిని ఆరోగ్యముపై ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతముగా ఉండాలని ఆయన కోరారు. ఆయన వెంట కాశినాయన మండల పార్టీ అధ్యక్షుడు రాజా రెడ్డి గారు బి కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,అమర్నాథ్ రెడ్డి , ఎల్ఎస్పి డ్యామ్ చైర్మన్ రమణారెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

శివపురం సూరత్ సౌజన్యంతో వృద్ధాశ్రమాలలో దుప్పట్లు పంపిణీ

ప్రొద్దుటూరు, డిసెంబర్ 10, (వుదయం ప్రతినిధి) సూరత్ లో నివాసం ఉంటున్న శివపురం వెంకటేశ్వర్లు ధర్మపత్ని మంజుశ్రీ కుమారుడు తరుణ్ కుమార్ సౌజన్యంతో బుధవారం ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి కసెట్టి హై స్కూల్ ఉపాధ్యాయుడు ఆర్యవైశ్య సభ ఉద్యోగుల వర్గం సభ్యులు దొంతు మురళీకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమంలో 43 మంది వృద్ధులకు అమ్మానాన్న మదర్ తెరిసా వృద్ధాశ్రమంలోని 27 మంది అనాధ వృద్ధులకు శీతాకాలంలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా చలి నుండి మాతృ సమానులు పితృ సమానులైన వృద్ధాశ్రమాలలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, రోటరీ క్లబ్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఖాన్, జాయింట్ సెక్రెటరీ పాలగిరి ఖాదర్ భాష ,ట్రెజరర్ దొంతు బాలాజీ, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమం నిర్వాహకులు పి సుబ్బరాయుడు, మేనేజర్ పి రఘునాథ్, అమ్మానాన్న మదర్ తెరిసా అనాధ వృద్ధాశ్రమం మేనేజర్ ఎం రామారావు సిబిఐటి కళాశాల నోవా రోటరాక్ట్ క్లబ్ సభ్యులు ఎంవి రమణ పి రాఘవ శ్రీ నందన్ సి బాలాజీ ఈ కార్తికేయ రెడ్డి యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా సహాధ్యక్షులు రవికుమార్ మైదుకూరు దువ్వూరు మండలాల కార్యదర్శులు వృద్ధులు పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బందికి జీతాలు వెంటనే చెల్లించాలి

ప్రొద్దుటూరు, డిసెంబర్ 10, (వుదయం ప్రతినిధి) గత పారిశుధ్య సిబ్బందికి 8 నెలలుగా చెల్లించాల్సిన జీతాలు వెంటనే చెల్లించాలని ఒకటవ పట్టణ అధ్యక్షుడు వంకదార నరేంద్ర కోరారు. బుధవారం ఆయన ఈ విషయమై బీజేపీ నాయకులు, బాధితులతో కలిసి మున్సిపల్ కార్యాలయం లోని కమిషనర్ ఛాంబర్ లో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలోని శ్రీనివాసనగర్ వాసులు ఈశ్వరయ్య, స్వరూప, మోడంపల్లి వాసి దినకర్ మునిసిపాలిటీలో పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారని, తాము కోవిడ్–19 సమయంలో వారిని విధుల్లో కి తీసుకున్నారని, అయితే గత 8 నెలలు నుంచి వారికి జీతాలు ఇవ్వడం లేదని వివరించారు. దీంతో వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అధిక వడ్డీలతో అప్పులు తెచ్చుకొని సంసారాన్ని నెట్టుకొస్తున్నారని, విషయాన్ని అధికారుల దృష్టికి కూడా పలుమార్లు తీసుకెళితే, మాట్లాడి సమస్యను తీరుస్తామని చెపుతున్నారే తప్పా, వారికి జీతాలు రావడం లేదని తెలిపారు. కావున కమీషనర్ స్పందించి జీతాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు చలపతిరావు, పట్టణ ఎస్సీ మోర్చా వెంకట నారాయణ, మూర్తి, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- డార్మెటరీ, టాయిలెట్ లలో శుభ్రత పాటించేలా చర్యలు
- షాపుల్లో గడువు ముగిసిన వస్తువులు, ఎమ్మార్పీ ధర కు మించి వస్తువులను విక్రయిస్తే కఠిన చర్యలు
- ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, డిసెంబర్ 10 వుదయం న్యూస్ ప్రతినిధి : ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.. బుధవారం జిల్లా కలెక్టర్ కర్నూలు ఆర్టీసీ బస్ స్టాండ్ ను ఆకస్మిక తనిఖీ చేశారు..ఈ సందర్భంగా బస్టాండ్ లోని రిజర్వేషన్ కౌంటర్, టాయిలెట్స్, డార్మిటరీ, ఉచిత త్రాగు నీరు, షాపులు, హోటల్ లు, నిఘా, భద్రత విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. బస్ స్టాండ్ ఎంట్రన్స్ ప్రాంగణంలో పైకప్పు పెచ్చులు ఊడిపోవడాన్ని గమనించి, ప్రమాదాలు జరుగక ముందే త్వరితగతిన మరమ్మతులు చేపట్టి బాగు చేయించాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎంను ఆదేశించారు.టాయిలెట్ లను పరిశీలిస్తూ మెయింటెనెన్స్ బాగుందని, అయినప్పటికీ మరింత మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అదే విధంగా టాయిలెట్ ఎంట్రన్స్ వద్ద డోర్ ఏర్పాటు చేయడంతో పాటు పెయింటింగ్ వేయించాలని కలెక్టర్ సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర డార్మిటరీ నిర్వహణ సరిగా లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..డార్మిటరీ శుభ్రంగా లేదని, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా శుభ్రత పాటించాలని, ప్రయాణీకులతో గౌరవంగా మాట్లాడాలని కలెక్టర్ డార్మిటరీ సిబ్బందిని ఆదేశించారు..అనంతరం బస్ కండక్టర్ల కు సంబంధించిన ఎర్నింగ్ సెక్షన్ రికార్డు రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. బస్ స్టాండ్‌లో ఏర్పాటు చేసిన త్రాగునీటి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ, నీటిని తాగి చూశారు.. త్రాగునీటి కేంద్రం వెనుకభాగం నుండి చెడు వాసన వస్తోందని గమనించిన కలెక్టర్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎంను ఆదేశించారు.

హోటల్ ను పరిశీలించిన కలెక్టర్

బస్ స్టాండ్ పరిసరాల్లో ఉన్న షాపులు, హోటళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా షాపుల్లో అమ్ముతున్న వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు వంటి ప్యాకేజ్డ్ ఫుడ్ ఐటమ్స్‌పై గడువు తేదీలు ఉన్నాయో లేదో కలెక్టర్ తనిఖీ చేశారు. గడువు ముగిసిన వస్తువులను అమ్మడం, అలాగే ఎంఆర్పీ ధర కంటే ఎక్కువకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ షాపు యజమానులను గట్టిగా హెచ్చరించారు. హోటల్‌ను పరిశీలించిన కలెక్టర్, అక్కడే అల్పాహారం చేస్తున్న ప్రయాణికులతో మాట్లాడారు. "అల్పాహారం ఎలా ఉంది? రుచిగా ఉందా లేదా?" అని అడిగి ప్రయాణికుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.. హోటల్ నిర్వహణలో శుభ్రత ఖచ్చితంగా పాటించాలని, నాణ్యమైన నూనెను ఉపయోగించాలని, అలాగే అధిక ధరలకు అమ్మిన పక్షంలో కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం, ప్రయాణికుల సౌకర్యం దృష్ట్యా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు.

ఇంధన నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు

ప్రజా రవాణా భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కలెక్టర్ బస్సు డిపోలోని నిఘా మరియు భద్రతా విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.. డిపోలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది డ్రైవర్లు మద్యం సేవించారా లేదా అనే దాని బ్రీత్ అనలైజర్ ద్వారా క్షుణ్ణంగా చెక్ చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు.. డిపో ప్రవేశద్వారం వద్ద మ్యాన్‌హోల్ తెరిచి ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే దాన్ని మూసివేయడంతో పాటు పరిసరాల్లోని డ్రైనేజ్‌ను తక్షణమే శుభ్రం చేయించాలని కలెక్టర్ ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. అనంతరం డీజిల్ నిల్వ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్, డీజిల్ యొక్క సాంద్రత (డెన్సిటీ) మరియు ఉష్ణోగ్రత (టెంపరేతురె) ను స్వయంగా పరిశీలించారు. ఇంధన నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

స్త్రీ శక్తి పథకం ప్రయోజనాలపై ప్రయాణికుల ప్రశంసలు

స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా ప్రజలకు ఏ విధంగా లాభం చేకూరుతుందో తెలుసుకునేందుకు కలెక్టర్ కర్నూలు – నంద్యాల సర్వీస్ బస్సులోకి ప్రవేశించి ప్రయాణికుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.. అదే విధంగా బస్సులో శుభ్రత, ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారా వంటి అంశాలపై కలెక్టర్ ప్రయాణికులను ఆరా తీశారు.. స్త్రీ శక్తి పథకం ద్వారా మంచి లబ్ధి చేకూరుతోందని, బస్ స్టాండ్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు సంతృప్తికరంగా ఉన్నాయని ప్రయాణికులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డిపో మేనేజర్ లు , ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు మున్సిపల్ పెట్రోల్ బంక్ ఆదాయం

- ఆ డబ్బు మున్సిపల్ ఖజానాలో జమ కాలేదా తేల్చి చెప్పాలి
- మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు, డిసెంబర్ 10, (వుదయం ప్రతినిధి) మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణ టిడిపి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నల్లబోతుల నాగరాజు, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి తో కలిసి అరకొర సమాచారంతో విలేఖరుల సమావేశం నిర్వహించారని అది సరైన పద్ధతి కాదన్నారు. మున్సిపల్ పెట్రోల్ బంక్ లో దాదాపు 1,30,00,000 రూపాయల నగదు మాయమైందని చల్లా రాజగోపాల్ యాదవ్ ఆరోపించారని, ఆ డబ్బు మాయమైందా, మాయం చేశారా అని ఆరోపించారని, మున్సిపల్ పెట్రోల్ బంక్ ఆదాయం కమిషనర్ కు వెళ్తుంది కానీ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లకు ఎన్నటికి రాదని వివరించారు. ఈ డబ్బు మాయమైన విషయం కమిషనర్ ఎక్కడైనా ప్రస్తావించారా అని ప్రశ్నించారు. లేదంటే ప్రవీణ్ అనే ఆ ఉద్యోగిని పిలిపించి ప్రొద్దుటూరు సిఐల ద్వారా విచారణ జరిపించి ఆ డబ్బు మాయమైందా లేక డీజిల్ ను అప్పుగా విక్రయించడం వలన ఆ డబ్బు మున్సిపల్ ఖజానాలో జమ కాలేదా అని తేల్చాలని వివరించారు. డీజిల్ అప్పుగా పట్టిన పక్షంలో ఆ ఉద్యోగి తాను చెపితే డీజిల్ అప్పుగా ఇచ్చానని చెబితే తనదే ఆ డబ్బు కు పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. తాము కూడా విచారణ జరిపించ వచ్చని కానీ అధికార పార్టీ వారు తిరిగి తాము ఆ ఉద్యోగిని బెదిరించామని ఆరోపించగలరన్నారు. అవసరమైతే ఆ కోటి 30 లక్షల రూపాయల కోసం టిడిపి వారు కూడా తాము ఎగ్జిబిషన్ మొత్తం కోసం ధర్నా చేసిన తరహాలో ధర్నా చేయాలని, తాము కూడా సహకరిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా శివాలయం రూముల విషయంలో తాను గతంలో స్వయానా చల్లా రాజగోపాల్ యాదవ్ సోదరుని మాట మేరకు ఒక వ్యక్తి కి సహాయం చేశానే కానీ ఎక్కడా తాను కమీషన్ తీసుకోలేదని వివరించారు. భవిష్యత్తులో అయినా చల్లా రాజగోపాల్ యాదవ్ ఇలా అరకొర సమాచారంతో కాకుండా పూర్తి సమాచారంతో పత్రికా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుర్రం ప్రకాష్, శివప్రసాద్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

కావలి, డిసెంబరు 10, వుదయం న్యూస్: కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి బుధవారం పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. జలదంకి మండలం గట్టుపల్లి చింతలపాలెం గ్రామానికి చెందిన టిడిపి నేత గొట్టిపాటి ప్రసాద్ నాయుడు ఇటీవల కన్నుమూయడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సందర్భంగా వారి పెద్దకర్మ కార్యక్రమం స్వగ్రామంలో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రసాద్ నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి సేవలను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులను, బంధువులను పరామర్శించారు. ప్రసాద్ నాయుడు మరణం పార్టీకి, గ్రామానికి తీరని లోటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం బోగోలు మండలం ఐటీడీపీ అధ్యక్షుడు గోచిపాతల సందీప్ (సంజయ్) తల్లి గోచిపాతల స్నేహలత ఇటీవల అనారోగ్యంతో కన్నుమూయడంతో బోగోలు మండలం, బేతనీయపేట గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

వారుచేపట్టిన ఆదరణ–స్తుతి కూడిక కార్యక్రమానికి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్నేహలత చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు, బంధువులను పరామర్శిస్తూ వారి బాధను పంచుకున్నారు. "స్నేహలత మరణం కుటుంబానికి తీరని లోటని, మీకు అవసరమైన ప్రతి విషయంలో పార్టీ, నేనూ అండగా ఉంటాం అని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వారికి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట ఆయా ప్రాంతాల్లో పార్టీ నేతలు ఉన్నారు.

దేశము గర్వపడే విధముగా తయారుకాండి

ఎమ్.ఎల్.సి. ఎమ్.వి. రామ చంద్రారెడ్డి

కడప, డిసెంబర్ 10, (వుదయం ప్రతినిధి) మున్సిపాల్ మొయిన్ పాఠశాలలో జరిగిన తల్లితండ్రుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్.ఎల్.సి. ఎమ్.వి. రామ చంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు దేశానికి సేవ చేస్తున్న వేలాది మంది అధికారులు డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, నాయకులు అందరూ ఎక్కువ భాగం ప్రభుత్వ పాఠశాలలో చదివినవారే. అది మన అందరికి గర్వకారణం. గత ప్రభుత్వంలో విద్యా విధానములలో పెను మార్పులు తీసుకొస్తూ నాడు – నేడు ద్వారా పాఠశాలల రూపు రేఖలను మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి గారు మార్చడం జరిగినది. నాడు– నేడు క్రింద జిల్లాలో చాలా పాఠశాలలు 90% పనులు పూర్తి చేసుకొని చాలా బిల్డింగులు అలాగే వుండి పోయినాయి. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఆ 10% మిగిలిపోయిన పనులను పూర్తి చేసి బిల్డింగులు అన్ని విద్యార్థులకు అందుబాటులో తేవలసినదిగా కోరినారు. తల్లి తండ్రుల గురించి మాట్లాడుతూ మీ త్యాగం, మీ శ్రమ పిల్లల విజయానికి పునాది వంటిదని ప్రతిరోజు పిల్లలను పాఠశాలకు పంపించడం,

మొబైల్ ఫోన్లులకు దూరంగా పెట్టడం చదువుపై సంపూర్ణ దృష్టి పెట్టడానికి చూడడం, ఉపాధ్యాయులతో తరచూ సంప్రదింపులు కొనసాగించడం తల్లి తండ్రులు అందరూ ఈ సందర్భంగా ఒక తల్లి తండ్రి మారితే ఒక కుటుంబం మారుతుందని, ఒక కుటుంబం మారితే ఒక గ్రామం మారుతుందని, గ్రామం మారితే రాష్ట్రం మారుతుందని, రాష్ట్రం మారితే దేశం మారుతుందని తెలియజేశారు. ఈ పాఠశాలలకు కావలసిన మౌలిక వసతుల అభివృద్ధికి నా సహకారం అందిస్తానని తెలియజేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు బాగా చదవండి. క్రమశిక్షణగా వుండండి. తల్లి తండ్రులను, గురువులను గౌరవించండి. అప్పుడే మీలో ఒక మార్పు వచ్చి సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా తయారు అవ్వాలని తెలియజేశారు.

శభాష్ సాయి అమృత, సాయి దీపక్

మనోనేత్రంతో మ్యాజిక్ చేసి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించిన చిన్నారులను అభినందించిన మంత్రి కందుల దుర్గేష్

రాజమహేంద్రవరం/ నిడదవోలు డిసెంబర్ 10 వుదయం ప్రతినిధి మనోనేత్రంతో మ్యాజిక్ చేసి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించిన రాజమహేంద్రవరానికి చెందిన అక్కా తమ్ముళ్లు సాయి అమృత, సాయి దీపక్ లను మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. బొమ్మూరు ప్రశాంతి నగర్ కు చెందిన ఈ చిన్నారులు రాజమహేంద్రవరంలోని నివాసంలో మంత్రి దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి తాము సాధించిన సర్టిఫికెట్లు, పత్రాలను మంత్రికి చూపించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ 7వ తరగతి చదువుతున్న సాయి అమృత, 6వ తరగతి చదువుతున్న సాయి దీపక్ లు చిన్నతనంలోనే జాతీయ స్థాయి అవార్డులు సాధించడం గొప్ప విషయమన్నారు. కళ్లకు గంతలు కట్టుకొని రంగుల బంతులు గుర్తించడం, పుస్తకాలు చదవడం, రాయడం, డ్రాయింగ్, నగదు నోట్లపై ఉన్న అంకెలు గుర్తించడం తదితర అంశాల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన చిన్నారులను ప్రశంసించారు. జంగా బాక్స్ తో అత్యంత ఎత్తైన టవర్ నిర్మించిన సాయిదీపక్, 5.10 అడుగుల పేపర్ కప్పుల పిరమిడ్ నిర్మించి సాయి అమృతలు రికార్డులు సాధించడం గర్వంగా ఉందన్నారు. రుచి, వాసన, స్పర్శ ద్వారా రంగులు చెప్పడం మరొక ప్రత్యేకతన్నారు. క్రమశిక్షణ, ఏకాగ్రత, నిరంతర సాధనతోనే ఇది సాధ్యమన్నారు. ఈ చిన్నారులు తమలోని అంతర్గత శక్తికి పదునుపెట్టి అత్యుత్తమ ప్రతిభ చూపారన్నారు. ప్రతి ఒక్కరికి ఈ చిన్నారులు ఆదర్శమన్నారు. ఈ సందర్భంగా భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని మంత్రి దుర్గేష్ చిన్నారులను ఆశీర్వదించారు.

దుష్ప్రచారం చేస్తే ఊరుకునేదే లేదు

వర్ర రవీంద్రనాథ్ రెడ్డి

కడప, డిసెంబర్ 10, (వుదయం ప్రతినిధి) సోషియల్ మీడియాలో తాను వైఎస్ కుటుంబ సభ్యులను దూషించినట్లు నాపై దుష్ప్రచారం చేయడం తగదని వైఎస్సార్ సీపీ సోషియల్ మీడియా యాక్టివిస్టు వర్ర రవీంద్రారెడ్డి తెలిపారు.బుధవారం కడపలోని వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోషియల్ మీడియా వేదిక తనపై జరిగిన ప్రచారంపై పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్ షర్మిలమ్మ, వైఎస్ విజయమ్మ, వైఎస్‌సునీతమ్మపై సోషియల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై 2024 ఫిబ్రవరిలో తాను పులివెందుల పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు చేసిన 48 గంటల్లోపుగానే నిందితుడిని అరెస్టు చేసి జిల్లా ఎస్పీ సమక్షంలో మీడియా సమావేశం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అయితే ఆ నిందితుడిపై ఇంతవరకు ఎటువంటి చార్జిషీటు వేయలేదని, కనీసం పేరును కూడా వెల్లడించలేదన్నారు. ఐటీడీపీకి చెందిన వ్యక్తి నా పేరుపై 18 ఫేక్ అకౌంట్లు చేసి వైఎస్ షర్మిలమ్మ, వైఎస్ విజయమ్మ, వైఎస్ సునీతలపై తాను సోషియల్‌మీడియాలో అసభ్యంగా పోస్టులు పెట్టినట్లు దుష్ప్రచారం చేశారన్నారు. ఈ విషయంగా తాను ఇచ్చిన ఫిర్యాదు పై పోలీసు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలన్నారు. ఈ కేసులో తనకు సంబంధం లేదని స్వయాన జిల్లా ఎస్పీ తెలిపారని, ఇప్పటి వరకు ఈ కేసులో స్థానిక పోలీసులు ఎందుకు ఛార్జీ షీట్ వేయలేదని ప్రశ్నించారు. తాను ఏరోజు వైఎస్ కుటుంబాన్ని దూషించలేదని, ఆ కుటుంబాన్ని దైవంగా భావిస్తానని తెలిపారు.

హిందూ సమాజంలో ఐక్యతే లక్ష్యం

కడప, డిసెంబర్ 10, (వుదయం ప్రతినిధి) రాష్ట్ర స్వయం సేవా సంస్థ ఏర్పాటై 100 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో నిర్వహించే హిందూ సమ్మేళనంలో ప్రతి ఒక్కరూ పాల్గొని హిందూ సమాజంలోని ఐక్యతను చాటి చెప్పాలని హిందూ సమ్మేళన సమితి ప్రతినిధులు కోరారు.ఈ మేరకు కడప నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భారతదేశంలో దేశంలో హిందూ సమాజం కోసం ఎంతోమంది తమవంతుగా సేవలు అందిస్తున్నారన్నారు. అంతేకాకుండా హిందువుల సమస్యలు తీర్చేందుకు అనేక ధార్మిక, సామాజిక సంస్థలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. నేడు భారతదేశంలో హిందూత్వం నిలబడి ఉందని చెప్పేందుకు దాని వెనుక ఎంతోమంది కృషి ఉందని, ఈ హిందూ సమాజం అభ్యున్నతికి కష్ట పడుతున్న సంస్థల్లో రాష్ట్ర స్వయం సేవా సంస్థ ప్రధానమైందన్నారు. హిందూ ధర్మం కాపాడేందుకు వందేళ్ల కిందట ఈ సంస్థను స్థాపించి హిందువులకు అండగా నిలబడటం జరుగుతోందని వివరించారు. ఈ సంస్థ వంద సంవత్సరాలుపూర్తి చేసుకోవడంతోపాటు వారికి కృతజ్ఞతగా పలు ప్రాంతాల్లో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ సమ్మేళనంలో ప్రముఖుల ప్రసంగాలు, ఆర్ఎస్ఎస్ సేవలు, హిందూ సమాజాన్ని చైతన్యవంతులను చేసే అంశాలను గురించి తెలియజేస్తారన్నారు. హిందువులకు రుణం తీర్చుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి శివకేశవ, శ్రీధర్, సతీష్‌తోపాటు ఇతర నేతలు పాల్గొన్నారు.

సరికొత్త ఆవిష్కరణలకు పర్యాటక శాఖ నాంది

- 16 నెలల కాలంలో దాదాపు 30,000 కోట్ల పర్యాటక పెట్టుబడులతో ప్రగతికి చిరునామాగా నిలిచిన పర్యాటక శాఖ
- ఇప్పటివరకు 27 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ అనుమతులు జారీ..
- వీటిలో ప్రారంభానికి సిద్ధంగా 3 ప్రాజెక్టులు ... పురోగతిలో 12 ప్రాజెక్టులు
- టూరిజం పాలసీతో ఇన్వెస్టర్ల ఆకర్షణ.. పాలసీ ఆపరేషనల్ గైడ్ లైన్స్ తో దిశానిర్దేశం
- పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్న పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఎండీ, ఏపీటీఏ సీఈవో అమ్రపాలి కాట, అధికారులు

అమరావతి డిసెంబర్ 10 వుదయం ప్రతినిధి కూటమి ప్రభుత్వంలో ఏపీ పర్యాటక రంగానికి సరికొత్త జవసత్వాలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం, నూతన పర్యాటక పాలసీ 2024-29 విడుదల చేయడం దానికి అనుబంధంగా అడ్వెంచర్ స్పోర్ట్స్ గైడ్ లైన్స్, హోమ్ స్టే మరియు బ్రెడ్, బ్రేక్ ఫాస్ట్, ఉపాధి, క్యారవాన్, ల్యాండ్ అలాట్ మెంట్ తదితర పాలసీ-2025 లతో వినూత్న ఆవిష్కరణలకు నాంది పలికిన పర్యాటక శాఖ అనతి కాలంలోనే అనుకున్న లక్ష్యం దిశగా అడుగులు వేసింది. పీపీపీ విధానంలో ముందుకు వెళ్తోన్న పర్యాటక శాఖ వందలాది మంది ఇన్వెస్టర్లను ఆకర్షించి వారి నమ్మకాన్ని పొందింది. పాలసీ ఆపరేషనల్ గైడ్ లైన్స్ తో ఎప్పటికప్పుడు పర్యాటక పెట్టుబడిదారులకు దిశానిర్దేశం చేస్తోంది. త్వరితగతిన ప్రాజెక్టులకు అనుమతులు జారీ చేస్తోంది.

30,000 కోట్లకు పైగా ప్రైవేట్ పెట్టుబడులు

అదే విధంగా ఐదేళ్ల కాలంలో 25,000 పర్యాటక పెట్టుబడులు లక్ష్యంగా నిర్దేశించుకున్న పర్యాటక శాఖ కేవలం ఏడాదిన్నర కాలంలోనే 30,000 కోట్లకు పైగా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించింది. రాష్ట్రంలో 50,000 గదుల ఏర్పాటు, 10,000 హోమ్ స్టేలు, 20 శాతం జీవీఏ సాధన, 15 శాతం ఉద్యోగాల కల్పన, పర్యాటకులు చేసే ఖర్చు 1700 నుండి 25000 కు పెంచేలా, పర్యాటక ప్రాంతాల్లో ఎక్కువ రోజులు గడిపేలా అవసరమైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్న పర్యాటక శాఖ టీమ్ అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా 4500 నుండి 20 వేలకు పైగా క్లాసిఫైడ్ రూమ్స్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించింది. ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం, క్లాసిఫైడ్ రూమ్స్ ఏర్పాటు, తలసరి ఆదాయానికి పర్యాటక శాఖ నుండి ఆర్థిక సహకారం అందించడం, ఉపాధి కల్పన, సమాజ భాగస్వామ్యంతో సుస్థిర, బాధ్యతాయుతమైన పర్యాటకం దిశగా పర్యాటక శాఖ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాలకు సరికొత్త రూపుతెస్తూ అవకాశాలను అందిపుచ్చుకొని స్థానిక భాగస్వామ్యాలను బలోపేతం చేస్తూ వేలాది మంది యువతకి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధికి మార్గం చూపిస్తోంది. త్వరలోనే కాంక్రీట్, చారిత్రక కట్టడాలు, మైస్, బీచ్ శాక్ , ఫిల్మ్ టూరిజం పాలసీతో పర్యాటక శాఖలో మరింత నూతనోత్తేజం సంతరించుకోనుంది. ఇప్పటివరకు 27 ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ అనుమతులు లభించగా వీటిలో 3 ప్రాజెక్టులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. పురోగతిలో 12, శంకుస్థాపనకు సిద్ధంగా 5, 7 ప్రాజెక్టులకు భూ కేటాయింపులు పూర్తి అయ్యాయి. ఈ నిర్మాణాలన్నీ పూర్తయితే పర్యాటకులకు 4597 రూమ్స్ అందుబాటులోకి రానున్నాయి.

మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం నుండి అత్యధికంగా రూ.428 కోట్ల నిధులను రాబట్టిన పర్యాటక శాఖ

2025-26లో దేశవ్యాప్తంగా 11,272 రూమ్స్ ఏర్పాటైతే మూడింట ఒక వంతు హోటళ్లు ఏపీలోనే ఏర్పాటు కావడం కూటమి ప్రభుత్వంపై నమ్మకానికి నిదర్శనం. రాష్ట్ర విభజన తర్వాత కూటమి ప్రభుత్వ హయాంలో 8 పర్యాటక గమ్యస్థానాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్రం నుండి అత్యధికంగా రూ.428 కోట్ల నిధులను పర్యాటక శాఖ రాబట్టి సీఎం చంద్రబాబు నాయుడు విశ్వాసాన్ని గెలిచింది. అందులో అఖండ గోదావరి, గండికోట, సూర్యలంక బీచ్, అహోబిలం, నాగార్జున సాగర్, అరకు, అన్నవరం, సింహాచలం తదితర ప్రాంతాల్లో చేపట్టిన పర్యాటక ప్రాజెక్టుల పనులు శరవేగంగా పనులు జరుగుతున్నాయి. మిషన్-2029కి అనుగుణంగా ఆర్థిక వృద్ధి, ఉపాధి, సాంస్కృతిక మార్పిడికి కీలకమైన పర్యాటకాన్ని ప్రోత్సహిస్తూ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్న పర్యాటక శాఖ మంత్రి మంత్రి కందుల దుర్గేష్ నాయకత్వంలో పర్యాటక శాఖ చైర్మన్ నూకసాని బాలాజీ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఎండీ, ఏపీటీఏ సీఈవో అమ్రపాలి కాటలు నిత్యం క్షేత్రస్థాయి పర్యటనలు చేసి పనుల తీరుని పర్యవేక్షిస్తూ తదనుగుణంగా అధికారులకు మార్గదర్శకత్వం అందిస్తూ పర్యాటక శాఖ పురోగతికి ఇంధనంగా, ప్రగతికి చిరునామాగా నిలిచారు. త్వరలోనే పర్యాటక రంగం సరికొత్త పుంతలు తొక్కి ఏపీ ప్రపంచ పర్యాటక గమ్యస్థానాల్లో అగ్రగామిగా నిలుస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకం

- లక్ష రెండు వందల సంతకాలు సేకరణ
- వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు
- ముఖ్యమంత్రి అనుచుర వర్గం కోసం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ
- ఆత్మకూరునియోజకవర్గ పరిశీలకులు పేర్నాటి

ప్రొద్దుటూరు, డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి సేకరించిన 1,00,200 సంతకాల ప్రతులను బుధవారం స్థానిక అన్వర్ థియేటర్ వద్ద ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా ప్రొద్దుటూరు పట్టణ శివారు వరకు వెళ్లి అక్కడ నుండి వైసీపీ శ్రేణులతో కలిసి కడపకు తరలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం, పేద విద్యార్థుల డాక్టర్ కల సాకారం చేసేందుకు గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు రాష్ట్రానికి తీసుకుని వస్తే, వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రైవేటీకరణ చేయాలని యోచించడం అవివేకమన్నారు.

ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టగా 175 నియోజకవర్గాలలో కోటికి పైగా సంతకాల సేకరణ పూర్తయిందని, ప్రొద్దుటూరు నియోజకవర్గంలో కూడా 1,00,200 సంతకాల సేకరణ పూర్తయిందని వివరించారు. వాటిని ఈనెల 15వ తేదీన అమరావతికి తీసుకెళ్లి 16, 17 తేదీల్లో అపాయింట్మెంట్ తీసుకుని జగన్ గవర్నర్ను కలుస్తారన్నారు. అప్పటికైనా చంద్రబాబు బుద్ధి మారి ప్రైవేట్ మెడికల్ కాలేజీల నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూరు డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి)రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి తమ అనుచుర వర్గం వారికి పీపీపీ విధానంలో కట్టబెట్టి ప్రజలను దగా చేసేందుకు సిద్ధమవుతున్నారని, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో అందరం కలిసి దానిని అడ్డుకుందామని ఆత్మకూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి కోటేశ్వర రెడ్డి అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ప్రతులను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య. పార్టీ మున్సిపల్ విభాగ రాష్ట్ర కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, ఆర్టీఐ రాష్ట్ర బాధ్యుడు పూనూరు రామ్మనోహర్ రెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర విభాగ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి రమేష్ రెడ్డి, మండలాల కన్వీనర్లు బిజివేముల పిచ్చిరెడ్డి, చెన్ను వెంకటేశ్వర్లు రెడ్డి, పులగం శంకర్ రెడ్డిలత ఆత్మకూర్ నియోజకవర్గం పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి ,వైఎస్ఆర్సిపి జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రగుంట పెంచలయ్య, ఆత్మకూరు నియోజకవర్గ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కలసి బుధవారం జిల్లా కేంద్రమైన నెల్లూరుకు తరలించేందుకు ప్రత్యేక కార్యక్రమం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో చేపట్టారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న పేర్నాటి కోటేశ్వర రావు మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణలో ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందని ప్రజల సహకారంతోనే నియోజకవర్గంలో 60వేలకుపైగా సంతకాల సేకరణ జరిగిందన్నారు. పేదలకు వైద్య విద్య, వైద్యం దూరం చేసేలా కూటమి పాలనలో ప్రైవేటీకరణ జీఓను ప్రవేశపెట్టడం దారుణమన్నారు. గత వైఎస్సార్ పాలనలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనల మేరకు విద్యతోనే యువత అభివృద్ధి సాధ్యం అన్న లక్ష్యంతో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను మంజూరు చేయించి అందులో ఏడు కళాశాలలను పూర్తి చేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా సేకరించిన ప్రతులను 15వ తేదీ పార్టీ కేంద్ర కార్యాలయానికి చేర్చనున్నట్లు ఆ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలసి సంతకాల సేకరణ ప్రతులను నెల్లూరు పార్టీ కార్యాలయానికి తరలించే వాహనానికి జెండా ఊపి ప్రారంభించారు. ప్రతులను తీసుకెళ్లే ప్రత్యేక వాహనం ముందు ఆత్మకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆర్టీసీ డిపో వరకు ర్యాలీగా సాయి కోటి సంతకాల సేకరణ పత్రాల వాహనాన్ని సాగనంపారు.

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గురు మోహన్ ను పరామర్శించిన విశ్వనాథ్ రెడ్డి

బద్వేల్, డిసెంబర్ 10, (వుదయం ప్రతినిధి) బద్వేల్ నియోజకవర్గ వైయస్సార్సీపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్) సింగసాని గురు మోహన్ ఇటీవల అస్వస్థతకు గురై హైదరాబాద్ యశోద హాస్పిటల్లో చికిత్స పొందారు. ప్రస్తుతం గురు మోహన్ నివాసములో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి స్వగృహానికి వెళ్లి పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భముగా నల్లేరు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ,గురు మోహన్ త్వరగా కోలుకుని తమ దైనందిన కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యకలాపాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు. ఆయన వెంట నియోజకవర్గ వైయస్సార్సీపి ముఖ్య నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు బైక్ ఢీ

ఒకరికి తీవ్ర గాయాలు

ఖాజీపేట, డిసెంబర్10, (వుదయం ప్రతినిధి) ఖాజీపేట టౌన్ లోకి వెళ్లే రోడ్డును క్రాస్ చేస్తుండగా మైదుకూరు నుంచి ఖాజీపేట టౌన్ లోకి వెళ్తున్న ఆర్టీసీ బస్సు బైక్ ను ఢీకొనడంతో బింగిమల్ల శివకుమార్ కు తీవ్రంగా గాయపడ్డాడు. బుధవారం చెర్లోపల్లె గ్రామం నుండి శివకుమార్ ఖాజీపేట టౌన్ లోని వస్తుండగా వెనుక వైపు నుంచి ఆర్టీసి బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఆర్టీసీ బస్సు అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి బైకు తగిలించగా బైకులోని వ్యక్తి కిందపడి ఎడమ కాలు పాదం పై పెద్ద గాయమై పూర్తిగా విరిగిందన్నారు. అతనిని 108 అంబులెన్స్ వాహనం ద్వారా కడప రిమ్స్ కు తరలించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి

యర్రగుంట్ల, డిసెంబర్ 10, (వుదయం ప్రతినిధి) యర్రగుంట్ల పట్టణ పరిధిలోని ముద్దనూరు రోడ్డు ప్రభుత్వ బాలుర పాఠశాల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం. సింహాద్రిపురం నుంచి ప్రొద్దుటూరుకు వెళ్తున్న ఆర్టిసి బస్సుకు ఎదురుగా ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంపై వెళ్లి ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో యువకులు మహారాష్ట్రకు చెందిన వినయ్ శ్రావణ్ చౌదరి (31) కరణ్ విలాస్ (23) అక్కడికి అక్కడే దుర్మరణం చెందారు. వెంటనే సంఘటన స్థలనికి యర్రగుంట్ల సీఐ విశ్వనాథరెడ్డి చేరుకొని పరిశీలించారు. ఈ మృతులు ఎవరు అనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతి చెందిన యువకులను పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

జిల్లాల విభజనతో జలవివాదం తీసుకురావద్దు

సీపీఎం పార్టీ కార్యదర్శి మూలం రమేష్

నెల్లూరు డిసెంబర్ 10వ తేదీ (వుదయం ప్రతినిధి) ఈరోజు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజన తో నెల్లూరు జిల్లాలో జలవివాదం ఏర్పడే ప్రమాదం ఉన్నదని అన్నారు. గత ప్రభుత్వం జిల్లాల విభజన ఏర్పాటు సందర్భంగా ఆనాడు నెల్లూరు జిల్లాకు తీవ్రమైన అన్యాయం చేసిందని, జిల్లాలో ఉన్న ప్రధాన వనరులన్నీ కూడా పక్క జిల్లాకు వెళ్లిన పరిస్థితి. జిల్లాలో అనాదిగా ఉన్న శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం, శ్రీ సిటీ, సిలికాగనులు, మైకా గనులు, కృష్ణపట్నం పోర్టు లాంటి ప్రధాని వనరులన్నీ కూడా పక్క జిల్లాలో భాగం అయిపోయినవి. ప్రధానంగా జిల్లాకు వర ప్రసాదిని అయినటువంటి సోమశిల జలాశయం, దక్షిణ కాలువ కండలేరు జలాశయం, మొత్తం తిరుపతి జిల్లాకు పోయాయంటే, లేకపోతే జలవివాదం ఏర్పడే పరిస్థితి వస్తుందని గత ప్రభుత్వం లో జిల్లాల విభజన జరిగే క్రమంలో సిపిఐ(ఎం) తెలిపి ఉన్నది. ఫలితంగా గత ప్రభుత్వం వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి, రాపూరు, సైదాపురం, మండలాలను నెల్లూరు జిల్లాలోనే ఉండే విధంగా జిల్లాల విభజన జరిగినది. మరల ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన భాగంగా ఇప్పటికే జిల్లాలో ఉన్నటువంటి కందుకూరును ప్రకాశం జిల్లాలోకి, గూడూరు రెవెన్యూ డివిజన్లోకి రాపూరు, సైదాపురం, కలువాయి మండలాలను కలిపి డివిజన్ మొత్తాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని ప్రతిపాదనలు చేసింది. ఈ ప్రతిపాదనలతో జిల్లాలో మరలా జలవివాదం వచ్చే అవకాశం ఉందని అన్నారు. సోమశిల దక్షిణ కాలువ మొత్తం, కండలేరు జలాశయం మొత్తం తిరుపతి జిల్లాలోకి వెళితే, జిల్లాలో చేజర్ల, పొదలకూరు మండలాలకు సాగునీటి కోసం తిరుపతి జిల్లా మీద ఆధారపడవలసి వస్తుందని, ఇలాంటి ఇబ్బందులు లేకుండా ప్రస్తుతం ఉన్న విధంగా మూడు మండలాలను నెల్లూరు జిల్లాలోని కొనసాగించాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శ జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, సిఐటియు నాయకురాలు ఎస్కే రెహనా బేగం తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన క్రిస్టియన్ సంస్థ

ఆత్మకూరు డిసెంబర్ 10వ తేదీ (వుదయం ప్రతినిధి) ఆత్మకూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులను సంస్థ చేర్మెన్ ఎడ్వర్డ్ పంపిణీ చేశారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం న్యూ రామచంద్రాపురం గ్రామంలో పేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మహిమ వర్షిప్ చర్చి సంఘ కాపరి పాస్టర్ జాషువా దానియల్ , గ్రామంలో పేదవారి పరిస్థితిని తెలుసుకొని, ఆత్మకూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వద్ద సహాయం కోరారు. వారి అభ్యర్థన మేరకు ఫౌండేషన్ తరపున నిత్యవసర సరుకులు పంపిణీ చేయబడినవి. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి. ఎడ్వర్డ్ గారు హాజరై సరుకులను అందజేశారు. కార్యక్రమంలో

పాస్టర్ జాషువా దానియల్, బ్రదర్ రఘు తదితరులు పాల్గొన్నారు. కార్యనిర్వాహకులు పి. ఎడ్వర్డ్ మాట్లాడుతూ, ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ ద్వారా పేదలకు ఎల్లప్పుడూ సహాయ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి, అని తెలిపారు.

పిల్లల రేపటి కోసం మన నేటి త్యాగం

- అదే యూనిసెఫ్ నినాదం
- నేడు యునిసెఫ్ దినోత్సవం

ప్రొద్దుటూరు, డిసెంబర్ 10, (వుదయం ప్రతినిధి) మన పిల్లల రేపటి కోసం నేటిని త్యాగం చేద్దాం అనే నినాదంతో ఏటా యూనిసెఫ్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది. యూనిసెఫ్ అనగా యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్ ఎమర్జెన్సీ ఫండ్. పేరు సూచించినట్టుగా, ఈ సంస్థ ప్రపంచానికి, ప్రత్యేకంగా పిల్లలకు సహాయం చేయడానికి అవసరమైన నిధులను సేకరిస్తుంది. ఈ ఏడాది ప్రతి బిడ్డ కోసం- ప్రతి హక్కు అనే థీమ్తో యూనిసెఫ్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నది. ప్రపంచంలోని అణగారిన వర్గాల పిల్లల స్థితిగతులను ఉద్ధరించడానికి యూనిసెఫ్ అసోసియేట్లు నడుం బిగించిన డిసెంబర్ 11ను ఏటా యూనిసెఫ్ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి బాలల సంక్షేమం కోసం స్థాపించిన సంస్థ యూనిసెఫ్. బాలల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు ఈ సంస్థ కృషి చేస్తున్నది. పిల్లలకు టీకా మందులు , పోషకాహార అవసరాన్ని తెలియజేస్తూ, తమ బాల్యం ఆనందంతో గడుపుతూ ఎదిగేలా చేయాలనే లక్ష్యంతో పనిచేసే సంస్థ యూనిసెఫ్.

యుద్ధంలో ఓటమి చవిచూసిన దేశాల్లోని పిల్లలకు మద్దతుగా, వారికి ఊరటను అందించడంలో సహకరించేందుకు గాను రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్ను (యునిసెఫ్)'ను ఏర్పాటుచేసింది. 1940ల నాటి ఆహార , వైద్య సంక్షోభం ముగిసిన తర్వాత సంక్షుభిత దేశాల్లోని పిల్లల సహాయ సంస్థగా యూనిసెఫ్ తన పాత్రను కొనసాగించింది. 1970వ దశకంలో పిల్లల హక్కుల పరిరక్షణ సంస్థగా రూపుదిద్దుకున్నది.



1980లో పిల్లల హక్కుల ముసాయిదా తయారీలో యూనిసెఫ్ ఐక్యరాజ్య సమితి మానవహక్కుల కమిషన్కు సహకరించింది. 1989 యూఎన్ జనరల్ అసెంబ్లీకి పరిచయం తర్వాత పిల్లల హక్కుల కన్వెన్షన్ అత్యంత విస్తృతమైన మానవ హక్కుల ఒప్పందంగా చరిత్రలో నిలిచిపోగా, ఈ ప్రయత్నంలో యునిసెఫ్ కీలక పాత్ర పోషించింది. 183 ఐక్యరాజ్య సమితి సభ్యదేశాల్లో కేవలం సోమాలియా, అమెరికా దేశాలు మాత్రమే ఒప్పందం అమల్లో విఫలమయ్యాయి. సోమాలియాకు అంతర్జాతీయ గుర్తింపు గల ప్రభుత్వం లేకపోవడంతో ఒప్పంద అమలు అక్కడ ఎంతమాత్రం సాధ్యపడలేదు. యూనిసెఫ్ను 1946 డిసెంబరు 11న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఏర్పాటుచేశారు. జాతి, మత,రాజకీయ వివక్షలేవీ లేకుండా అవసరాలే ఆధారంగా పిల్లలకు సహాయపడాలన్నది యూనిసెఫ్ లక్ష్యము .

మొదట్లో ఇది తాత్కాలికమైన ఎమర్జెన్సీ సంస్థగానే ఉండేది. 1947 నుంచి 1950 వరకు రెండో ప్రపంచ యుద్ధకాలంలో దెబ్బతిన్న పిల్లలకు సహాయం అందించడమే తన ధ్యేయంగా పనిచేసింది. యూనిసెఫ్ 31. 90 కోట్ల టన్నుల పాలు, దుస్తులు, స్కూలు అవసరాలను యూరప్, చైనాల్లోని పిల్లలకు అందించింది. క్షయ వ్యాధికి 'రెడ్క్రాస్' సహకారంతో టీకాలు వేయించింది. యూరోపియన్ అత్యవసర పరిస్థితి ముగిసిన తర్వాత కూడా చేయాల్సిన పని చాలా మిగిలిపోయింది.

నిరంతర ఆత్మకూరు అభివృద్ధి మంత్రి ఆనంతోనే సాధ్యం

ఆత్మకూరు నియోజకవర్గ కూటమి నాయకులు

ఆత్మకూరు డిసెం బర్ 10వ తేదీ (వుదయం ప్రతినిధి) రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనమ రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గానికి 20 కోట్లు అభివృద్ధి పనులకు మంజూరు చేయించి మరోసారి నియోజకవర్గ అభివృద్ధి తోడ్పాటుని ఇచ్చారని మంత్రి ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి ఉంటుందన ఆత్మకూరు నియోజకవర్గ కూటమి నాయకులుతెలియజేశారు. నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరు కు నగరవనం(పార్కు)ఆత్మకూరు కోటి 40లక్షలతో మంజూరు చేయించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రహదారులకు మహర్దశ 20 కోట్ల 59 లక్షలతో మంజూరు చేయించారు. హర్షం వ్యక్తం చేస్తున్న ఆత్మకూరు నియోజక వర్గం కూటమి నాయకులు. ఆత్మకూరు నియోజకవర్గంకు శాశ్వత ఎమ్మెల్యేగాను,రాష్ట్ర మంత్రి గా ఆనం రామనారాయణ రెడ్డి కొనసాగాలని ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలు. కోరుకుంటున్నారని ఆత్మకు నియోజకవర్గ కోటమి నాయకులు తెలియజేశారు.

ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 10(వుదయం జిల్లా ప్రతినిధి):గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం రేగొండ, కొత్తపల్లి గోరి మండలాలలలోని జిల్లా పరిషత్ పాఠశాలలలో సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసిప్షన్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రేగొండ, గణపురం, కొత్తపల్లి గోరి, మొగుళ్లపల్లి మండలాల్లోని 55701 మంది పురుషులు, 58304 మంది.మహిళలు, ఇతరులు 2 మొత్తం 114007 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సాయంత్రం వరకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని 11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, మధ్యాహ్నం 1 గంట వరకు పూర్తి చేసి, 2 గంటల నుండి లెక్కింపు ప్రారంభించాలని సూచించారు. లెక్కింపు. పూర్తి తదుపరి పరిశీలకుల అనుమతి తరువాత విజేతలకు ప్రకటించాలని తెలిపారుఎం పీ.ఓలు, ఓ.పీ.ఓలు అందరు హాజరయ్యారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పిఓలు, ఓపివోలతో ముకాముఖీ అయిన కలెక్టర్ పోలింగ్ మెటీరియల్ పరిశీలించారా, అన్ని

సక్రమంగా ఉన్నాయా లేదా పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. పోలింగ్ నిర్వహణ, తదుపరి ఓట్లు లెక్కింపులో ఎలాంటి పొరపాటుకు అవకాశం లేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలింగ్ సామాగ్రి తరలింపును రూటు అధికారులు పర్యవేక్షణతో పాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఉండాలని తెలిపారు. మొదటివిడత ఎన్నికలు నిర్వహణలో 35 మంది సూక్ష్మ పరిశీలకులు, 38 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, 20 క్రిటికల్, సెన్సిటివ్ కేంద్రాలలో పటిష్టమైన బందోబస్తు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేగొండ మండల ప్రత్యేక అధికారి సునీల్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ శ్వేత, కొత్తపల్లిగోరి తహసిల్దార్ లక్ష్మీరాజయ్య, ఎంపీడీవో రాంప్రసాద్ ఎంఈఓ రాజు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో ముమ్మరంగా దూసుకెళ్తున్న వార్డు మెంబర్

వార్డు అభివృద్ధి కోసం స్టూల్ గుర్తుకు ఓటయ్యండి

తిమ్మాపురం 8వ వార్డు అభ్యర్థి నిమ్మల శ్రీకాంత్

సూర్యాపేట 10(వుదయం ప్రతినిధి):అర్వపల్లి మండలం తిమ్మాపురం గ్రామంలో స్థానిక ఎన్నికల వాతావరణం వేడెక్కింది ఈ తరుణంలో బి ఆర్ ఎస్ 8వ వార్డు అభ్యర్థి నిమ్మల శ్రీకాంత్ తన స్టూల్ గుర్తు మీద ప్రజల అమూల్యమైన ఓటు వేయాలని ఇంటింటి ప్రచారంలో ముమ్మరంగా దూసుకు వెళ్తున్నారు. అదేవిదంగా గ్రామ వార్డ్ మెంబెర్ గా ఎన్నుకుంటే తిమ్మాపురం గ్రామాన్ని మాజీ శాసన సభ్యులు కిషోర్ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తామని పలు హామీలు ఇస్తున్నారు.గ్రామ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.వీరి వెంట బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు చిన్నలు పెద్దలు భారీ జన సందోహం మధ్య ప్రచార హోరు సాగుతుంది.

ఉంగరం గుర్తుతో తిమ్మపూర్ సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల్లోకి కస్తూరి రాధా వేణుగోపాల్

ఆశతో కాకుండా ఆశయంతో పని చేస్తా

ధర్మపురి డిసెంబర్10(వుదయం విలేకరి):మండలంలోని తిమ్మపూర్ గ్రామంలో స్థానిక ప్రజల ఆశీస్సులు,మద్దతు ను అండగా తీసుకొని రానున్న ఎన్నికల్లో పోటీకి సిద్ధమైన కస్తూరి రాధా వేణుగోపాల్ ప్రచారాన్ని వేగవంతం చేశారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుంటూ, వాటి పరిష్కారానికే ప్రాధాన్యతనిచ్చే నాయకత్వం అవసరమని ఆమె పేర్కొన్నారు.ప్రచారంలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రజల అభిప్రాయా లను అడిగి తెలుసుకుంటూ, ప్రాంత అభివృద్ధికి తాను

కట్టుబడి ఉన్నానని కస్తూరి.రాధా తెలిపారు.సమాన హక్కులు,ప్రజా సంక్షేమం,పారదర్శక సేవ తన సంకల్ప పథకాల్లో ప్రధానమని తెలిపారు.ప్రాంత అభివృద్ధి కోసం తమకు అవకాశం ఇవ్వాలని ఆమె ప్రజలను కోరారు. అందరూ ఓటు హక్కును వినియోగించి, ఉంగరం గుర్తుకు తమ మద్దతు తెలిపి విజయం సాధింపజేయాలని ఆమె అభ్యర్థించారు.ప్రచారంలో స్థానిక పెద్దలు,మహిళలు,యువతీయువ కులు పాల్గొన్నారు.రాబోయే ఎన్నికల్లో ఆమె పోటీపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది.

నేరెళ్ల సర్పంచ్ అభ్యర్థి కాసారపు బాల గౌడ్ ప్రచార రథానికి ఘన ఆరంభం

ధర్మపురి డిసెంబర్ 10(వుదయం విలేకరి):ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న కాసారపు బాలగౌడ్ తన ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేస్తూ,ప్రచార రథాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్యానల్‌కు చెందిన పదవి వార్డు సభ్యులు, గ్రామ యువతతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ప్రచార రథం ప్రారంభోత్సవంలో జుంజూరు. అశోక్,పాదం.శంకర్,జంగిలి. శుభాష్,దావనపెల్లి. మధుకర్ తదితరులు పాల్గొని బాల గౌడ్ కు తమ మద్దతును తెలియజేశారు. గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజాసేవ తమ లక్ష్యమని ఈ సందర్భంగా బాల గౌడ్ పేర్కొన్నా రు.నేరెళ్ల గ్రామ ప్రజలు ప్రచార కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనడం ఎన్నికల వేళ రాజకీ య వాతావరణాన్ని మరింత ఉత్కంఠభరితంగా మార్చింది.

మంత్రి అడ్లూరి చొరవతో నెరేళ్ల వ్యక్తి మృతదేహం స్వగ్రామానికి

ధర్మపురి డిసెంబర్10(వుదయం విలేకరి):ధర్మపురి మండలం నేరేళ్ల గ్రామా నికి చెందిన గుర్రం సురేష్ (42) ఉపాధి కోసం ఇరాక్‌కి వెళ్లి అక్కడ ఉద్యోగం చేస్తూ ఈ ఏడాది సెప్టెంబర్ 3న జరిగిన ప్రమాదంలో దుర్మరణం పాలైన విషయం తెలిసిందే. మూడు నెలల తర్వాత ఆయన మృతదేహం సోమ వారం స్వగ్రామానికి చేరుకోవడంతో గ్రామమంతా విషాదవాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యుల ఆర్తనా దాలతో గ్రామం అంతా శోకసంద్రంలో మునిగిపోయింది.మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు ఇరాక్ ఎంబసీ అధికారులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎన్నారై విభాగ అధికారు లు స్పందించి సహకరించినట్లు న్యాయ వాది జాజాల రమేష్

తెలిపారు. అనంతరం గ్రామస్థులు,నాయకులు సమక్షంలో అంత్యక్రియలు నిర్వహిం చారు.

జిల్లా ఆస్పత్రిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలి.

హాస్పిటల్ సూపరిండెంట్ కు సమ్మె నోటీస్

నర్సంపేట డిసెంబర్ 10 వుదయం ప్రతినిధి.జిల్లా ఆస్పత్రి మరియు మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వకుంటే సమ్మె చేస్తామని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు యూనియన్ బి అర్ టి యి అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ కిషన్ కి సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ ఆరు నెలల నుండి కార్మికులకు వేతనాలు లేకుండా ఉంటే వారి కుటుంబాల జీవనం ఎలా కొనసాగుతాయని ప్రభుత్వం నుండి వేతనాలు రావడం ఆలస్యం అయితే సదురు కాంట్రాక్టర్ మూడు నెలల వేతనం చెల్లించాలని కాంట్రాక్టు కుదుర్చుకున్నప్పుడు ఒప్పందంలో ఉన్న ఈ కాంట్రాక్టర్ 2 నెలల వేతనం చెల్లించి చేతులు దులుపుకున్నారని అనేకసార్లు కాంట్రాక్టర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వం నుండి బడ్జెట్ పెండింగ్ లో ఉందని



దాటవేస్తున్నారని సమస్య పరిష్కారం కావడం లేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వైద్య ఉన్నత అధికారులు స్పందించి పెండింగ్ వేతనాలు విడుదల చేసి ఇవ్వాలని లేదంటే సమ్మె నోటీసు ఇచ్చిన నాటి నుండి 15 రోజులు గడిచిన తర్వాత సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ప్రదీప్, కార్యదర్శి సుమన్, ఉపాధ్యక్షుడు వంశీకృష్ణ, కోశాధికారి భాస్కర్, ఎలీషా, సుప్రజా, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు.

మధిర,డిసెంబర్10(వుదయం ప్రతినిధి)మధిర మార్కెట్ యార్డ్ పరిధిలో మెప్మ పిఎసిఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి సంబంధిత ఐకేపీ పిఎసిఎస్ సిబ్బందిని ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడి ఎటువంటి ఇబ్బంది ఉన్న తమ దృష్టికి తీసుకురమ్మని చెప్పినారు.అనంతరం ఆత్కూర్ చెక్ పోస్ట్ వద్ద రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చొప్పకట్లపాలెం సర్పంచ్ బొగ్గుల శ్రీనివాసరెడ్డి,ఆత్మ కమిటీ డైరెక్టర్ గోపాల్ రావు,మార్కెట్ సిబ్బంది ఉన్నారు.

రాజారం గ్రామం ఎన్నికల ప్రచారం లో అందరి దృష్టి ఉంగరం గుర్తుపైనే...

ధర్మపురి డిసెంబర్ 10(వుదయం విలేకరి):రాజారం గ్రామ స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా, అభ్యర్థి అప్పాల రాజలింగం ప్రజలను తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు మద్దతు తెలపాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ప్రచార పత్రికలో అభ్యర్థి చిత్రం, గుర్తు, అలాగే ఓటర్లు ఎలా చేయి వేయాలో సూచించే చిత్రం ప్రదర్శించబడ్డాయి.ప్రచారం సందర్భంగా గ్రామ ప్రజల అభీష్టానికి అనుగుణంగా సేవలు అందించే నిబద్ధత ను అభ్యర్థి వ్యక్తం చేశారు. ప్రజలు ఆశిస్తున్న అభివృద్ధి, గ్రామ ప్రగతిని దృష్టిలో పెట్టుకుని తాను సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అభ్య ర్థి పేరుతో విడుదలైన ప్రచార పత్రికలో గ్రామ ప్రజలకు తన అభ్యర్థిత్వాన్ని తెలియజేస్తూ,ఎన్నికలలో విజ యం సాధిస్తే ప్రజల అవసరాలను

తీర్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

మొదటి విడత ఏడు మండలాలలో గ్రామపంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

7 మండలాలకు సంబంధించిన పలు కేంద్రాల్లో పోలింగ్ మెటీరియల్స్ డిస్ట్రిబ్యూషన్....

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హైమావతి

సిద్దిపేట, 10 డిసెంబర్ (వుదయం ప్రతినిధి)2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు – 2025 ప్రక్రియలో భాగంగా జిల్లాలో మొదటి విడతలో 7 మండలాల్లో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం సంబంధించి గజ్వేల్ పట్టణంలో ఐఓసి లో, ములుగు మండలం సంబంధించి ములుగు రైతు వేదిక, రాయపోల్ మండలం సంబంధించి జీఎల్ఆర్ గార్డెన్, డౌలతాబాద్ మండలం తెలంగాణ మెడల్ స్కూల్ లో నిర్వహించిన డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మొదటి విడతలో 7 మండలాల్లో ఆయా మండలాల సంబంధించిన పలు కేంద్రాల్లో పోలింగ్ మెటీరియల్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతుంది. పిఓ, ఓపిఓ మీకు అందజేయబడిన పోలింగ్ సామాగ్రిని అన్ని చెక్ చేసుకోవాలని, బ్యాలెట్ పేపర్ లు లెక్కబెట్టుకోవాలని తెలిపారు. బ్యాలెట్ బ్యాక్ ఉపయోగించే ప్రక్రియ గురించి ఎలాంటి సందేశాలు ఉన్నా ఇక్కడే మాస్టర్ ట్రైనర్ లను అడిగి పరిష్కరించుకోవాలి. పోలింగ్ మెటీరియల్ తీసుకుని వివిధ రూట్లలో మీకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు వెళ్ళిన తర్వాత పోలింగ్ స్టేషన్ లో ఫర్నిచర్, బ్యాలెట్ బాక్స్ ఆయా మెటీరియల్ అన్ని అన్ని సెట్ చేసుకోవాలని తెలిపారు. రేపు ఉదయం 6 గంటలకే అన్ని సిద్ధం చేసుకుని మాక్ పోలింగ్ చేసిన తరవాత తప్పనిసరిగా 7 గంటలకు ఓటింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలని ప్రతి 2 గంటలకొకసారి పోలింగ్ శాతాన్ని తెలపాలని ఆదేశించారు. మధ్యాహ్నం 1 వరకు ఓట్లు వేయడానికి ఓటర్లు ఉంటే వారు ఓటు వేసిన తరవాత

క్లోజ్ చేసి బ్యాలెట్ బాక్సు కి సీల్ వేయాలి. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని తెలిపారు. కౌంటింగ్ సెంటర్ లో ఏజెంట్లు, పోలింగ్ సిబ్బంది ఫోన్ కి అనుమతి లేదని కౌంటింగ్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా చేశాకే పై అధికారుల అనుమతితో ఫలితాలు రిలీజ్ చెయ్యాలని తెలిపారు. మీకు ఎలాంటి సమస్యలు ఎదురైనా మీకు అందజేయబడిన కరదీపికను చదివి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. మీకు అన్ని సౌకర్యాలు ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు సమకూరుస్తారని తెలిపారు. ఎన్నికల విధులకు గైర్హాజరు అయిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిఈఓ ను ఆదేశించారు.స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం ఓటింగ్ కౌంటింగ్ ప్రక్రియ ను విజయవంతం చెయ్యాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో చంద్రకళ, ఆయా మండల ఎంపిడిఓ, తహసిల్దార్ తదితరులు ఉన్నారు.

నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి...జిల్లా కలెక్టర్‌హా కోయ శ్రీ హర్ష

మొదటి విడత పంచాయతీ ఎన్నికల జరిగే మండలాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలనుహా పరిశీలించిన జిల్లా కలెక్టర్

మంథని, డిసెంబర్-10(వుదయం ప్రతినిధి) పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికలహా సిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్‌హా కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్‌హా కోయ శ్రీ హర్ష మొదటి విడత పోలింగ్ జరిగేహా మంథని, ముత్తారం, రామగిరి, కమానపూర్, కాల్వ శ్రీరాంపూర్, మండలాల లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,హా మొదటి విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 11 న జరుగుతున్నాయని, ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి

వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తూ విధులు నిర్వహించ కూడదని,ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని,ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ అన్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.

ఆదరించండి అభివృద్ధి చేస్తా..మందిపల్లి రమేష్

మక్తల్ డిసెంబర్10(వుదయం ప్రతినిధి)ఆదరించండి అభివృద్ధి చేస్తానంటూ పెద్ద జట్రం గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా ఫుట్ బాల్ గుర్తు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మంది పల్లి రమేష్ అన్నారు.మక్తల్ నియోజ కవర్గం ఉట్కూర్ మండలం పెద్ద జట్రం గ్రామంలో స్థానిక రాజకీయా లకు చైతన్యం నింపేలా సర్పంచ్ పదవి పోటీ హోరాహోరీగా సాగుతోంది. సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ బలపరిచిన మంది పల్లి రమేష్ అభ్యర్థిగా రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. మంది పల్లి రమేష్ రాజకీయ ప్రవేశం కంటే ముందే సామాజిక సేవా కార్యక్రమాలతో గ్రామంలో మంచి గుర్తింపును సంపాదించుకున్నారు. గత కొంతకాలంగా గ్రామ యువత కోసం ఎంతో కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. విద్యా వికాసం కోసం తన వంతు సేవను అందించి విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.గ్రామ ప్రజల సమస్యలను అర్థం చేసుకోగల నాయకత్వం కలవారిగా రమేష్ నిలిచారని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు. ప్రాథమిక సదు పాయాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళల సబలీకరణ లక్ష్యంగా పనిచేయాలని రమేష్ సంకల్పించినట్లు గ్రామస్తులు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి పథాన్ని ఎంచుకునే అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

పోతుల బొగుడ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ముద్దాపురం రాజు పోటీ

సంగారెడ్డి జిల్లా, వట్పల్లి మండలం:పోతుల బొగుడ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి ముద్దాపురం రాజు గారు పోటీ చేస్తున్నట్లు తెలిసింది. గ్రామ అభివృద్ధి పట్ల తనకున్న ఆసక్తి, ప్రజల సేవపై ఉన్న విశ్వాసంతో ఈ ఎన్నికల్లో బరిలోకి దిగు తున్నానని రాజు తెలిపారు.గ్రామంలో పలు సామాజిక కార్యక్రమాల్లో రాజు గారు చురుకుగా పాల్గొంటూ సేవలు అందిస్తున్నారు. శుభ్రత కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, పాఠశాలల అభివృద్ధికి సహకారం, పేద కుటుంబాలకు సహాయక చర్యలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో ఆయన చేసిన సేవలను గ్రామస్థులు గుర్తిస్తున్నారు.ఎన్నికల్లో విజయం సాధించినట్లయితే గ్రామానికి కావల సిన మౌలిక వసతుల అభివృద్ధిని ప్రాధాన్యతగా తీసుకుంటానని రాజు పేర్కొన్నారు. తాగునీటి సమస్య పరిష్కారం, రహదారుల మరమ్మత్తులు, కాలువల నిర్మాణం, యువతకు ఉపాధి అవ కాశాల కల్పన, మహిళలకు స్వయం ఉపాధి కార్యక్రమాలు తన అజెండాలో ఉన్నాయని తెలిపారు.నామినేషన్ దాఖలు సందర్భంగా గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై రాజుకు మద్దతు తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తానని రాజు నమ్మకం వ్యక్తం చేశారు.శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ధ్వజారోహణగద్వాల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి)గద్వాల పట్టణంలోని బీమ్ నగర్ శ్రీ సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 10 నుండి 12 వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా బుధవారం ఉదయం పుణ్యా వచనం, అంకురారోహణం, ధ్వజారోహణ, బేరి పూజ, హోమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం కళ్యాణోత్సవం ప్రసాద వితరణ జరుగుతాయని తెలిపారు. 11న నిత్య హోమం, సాయంత్రం రథోత్సవం, స్వామి వారి సేవ, ఊరేగింపు, ఉంజల్ సేవ, ప్రసాద వితరణ 12న పారువేట తీర్థావళి నాగవల్లి పూర్ణాహుతి దేవతా విసర్జన కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాద్రి రెడ్డి, దేవాలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ధ్వజారోహణ

గద్వాల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి)గద్వాల పట్టణంలోని బీమ్ నగర్ శ్రీ సంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్స వాలు ఈనెల 10 నుండి 12 వరకు జరగ నున్నాయి. ఈ సందర్భంగా బుధవారం ఉదయం పుణ్యావచనం, అంకురారో హణం, ధ్వజారోహణ, బేరి పూజ, హోమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం కళ్యాణోత్సవం ప్రసాద వితరణ జరుగుతా యని తెలిపారు. 11న నిత్య హోమం, సాయంత్రం రథోత్సవం, స్వామి వారి సేవ, ఊరేగింపు, ఉంజల్ సేవ, ప్రసాద వితరణ 12న పారువేట తీర్థావళి నాగవల్లి పూర్ణాహుతి దేవతా విసర్జన కార్యక్రమాలు జరుగుతాయని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో వెంకటాద్రి రెడ్డి, దేవాలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

8 సమస్యాత్మక గ్రామాలుగా గుర్తింపు, భారీ బందోబస్తు ఎస్సై కురుమూర్తి

వెల్దండ 10 డిసెంబర్ (వు దయం ప్రతినిధి) మండలంలో నేడు 30 గ్రామాలలో నిర్వహించనున్న సర్పంచ్ ఎన్నికలకు గాను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేసినట్లు 150 మంది ఆర్మీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అదేవిధంగా 12 రూట్లు, లో వాహనాలు ఆయా గ్రామాలకు వెళ్లేందుకు ఏర్పాటు చేసినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపా రుమండలంలో ఎనిమిది సమస్యాత్మక గ్రామాలు పెద్దాపూర్, కుప్పగండ్ల, చెరుకూరు, పోతే పెల్లి, బైరాపూర్, చెదురుపల్లి, బొల్లంపల్లి, అజిలాపూర్ గ్రామాలను గుర్తించినట్లు తెలిపారు.

ముదిరాజ్ బిడ్డను గెలిపించండి ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు

నారాయ ణ పేట డిసెంబ ర్1 0 (వుద య ం ప్రతినిధి) నారాయణపేట మండలం పెరపళ్ళ గ్రామ సర్పంచ్ గా అంజయ్య ను గెలి పించాలని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్ కోరారు.బుధవారం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి అంజయ్య ను గెలిపించాలని కోరుతూ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరు హన్మంతు ముదిరాజ్ సంఘం నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ముదిరాజులకు రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తేనే మన సామాజిక వర్గానికి న్యాయం జరుగు తుందని అన్నారు.అధికార కాంగ్రెస్ పార్టీలో ఉన్న అంజయ్య గెలిస్తే గ్రామం అభివృద్ధి జరుగు తుందనీ అన్నారు. అందరూ కలిసి గెలిపించాలని కోరారు.

సంగారెడ్డి జిల్లా బిజెపి ఇంచార్జికి ఘన సన్మానం

నారాయణపేట టౌన్ డిసెంబర్10(వుదయం ప్రతినిధి)సంగా రెడ్డి జిల్లా బిజెపి ఇంఛార్జి నారాయణ పేట జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు పగు డాకుల శ్రీనివాసులు ను బుధవారం నారాయణపేట లో ఘనంగా సన్మానిం చారు.బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగు రావు నామాజీ శాలువా కప్పి సన్మానిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో పని చేసి సంగారెడ్డి జిల్లాలో బిజెపి నీ పటిష్టం చేయడానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక మంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాందురెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,మీడియా ఇంఛార్జి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్ కోసం 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు.. జిల్లా కలెక్టర్

గద్వాల డిసెంబర్ 10 (వు దయం ప్రతినిధి)డిసెంబర్ 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. యం. సంతోష్ సూచించారు.ఓటర్ కార్డు, ఆధార్ కార్డు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పాన్ కార్డ్, ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు,ఇండియన్ పాస్పోర్ట్,ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబ డిన ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు,దివ్యాంగుల గుర్తింపు కార్డు,పట్టాదార్ పాస్ పుస్తకం,రేషన్ కార్డు, ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం, ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్, ఆర్ఐఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు. పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగిం చుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ సంతోష్ కోరారు.

డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్

నారాయణపేట డిసెంబర్10(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లాలో గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ముందుగా మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 11న జిల్లాలోని మద్దూరు, కొత్తపల్లి, గుండుమాల్, కోస్గి మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ అవసరమైన సామాగ్రిని డిస్ట్రిబ్యూ షన్ కేంద్రంలో తీసుకున్న సిబ్బంది ఒకటికి రెండుసార్లు సామాగ్రిని సరి చూసుకోవాలని సూచించారు. బ్యాలెట్ పత్రాలు, బాక్సులు చెక్ చేసి ప్యాక్ చేసుకోవాలని, పోటీ చేసే అభ్యర్థుల కు సమానంగా గుర్తులు ఉన్నాయా లేదా నిశితంగా పరిశీలించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల సిబ్బందికి అల్పాహారం, మధ్యాహ్న భోజనం వసతి కల్పించాలని అధి కారులకు సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటల సరఫరా ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయా లని, ఎంట్రీ, ఎగ్జిట్ , తాగునీరు, మరుగు దొడ్ల సౌకర్యం ఉండాల న్నారు. జిల్లాలో మూడు విడతలలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి విడత లో జరిగే ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరిగితే మిగతా రెండు విడతలు కూడా అదే విధంగా జరుగుతాయని ఆమె తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఉంటుందన్నారు. అనంతరం కలెక్టర్ కోస్గి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ పోలింగ్ సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలిం చుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తర లించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపా లని అధికారులను ఆదేశించారు.

జిల్లా అదనపు కలెక్టర్లు వెంట అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, శ్రీను కొత్తపల్లి, గుండుమల్ మండల కేంద్రాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరు తెన్నులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, డిఆర్డిఓ మొగులప్ప, ఆయా మండల ల తహసిల్దారులు, ఎంపీడీవోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే పల్లెలు ప్రగతి మరింత అభివృద్ధి కోసం బిజెపి మద్దతుదారులను గెలిపించండి

నారాయణపేట టౌన్ డిసెంబర్10(వుదయం ప్రతినిధి) గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నదని మరింత అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయతీ ఎన్నిక ల్లో బీజేపీ తరుపున పోటీ చేస్తు న్న అభ్యర్థులను గెలిపించా లని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ కోరారు.బు ధవారం నారాయణపేట లో బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతాంగ్ పాండు రెడ్డి,సంగారెడ్డి జిల్లా బిజెపి ఇంఛార్జి పగుడాకుల శ్రీనివాసులు,జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,మీడియా ఇంఛార్జి కిరణ్ తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా,వైద్యం,మహిళ సంక్షేమం,రోడ్లు,బాలిక సంరక్షణ,రైతు సంక్షేమం,కార్మిక సంక్షేమం మొదలు పెదల ఆకలి తీర్చిందుకు ఉచిత బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతు న్నాయని అన్నారు. గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చి అభివృద్ధికి కృషి చేస్తున్న కేంద్రానికి మద్దతుగా నిలబడాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి రెండేళ్లు అవుతు న్న రూపాయి నిధు లు గ్రామా లకు ఇవ్వలేదనీ విమర్శిం చారు.తెలంగాణలో గ్రామాభివృద్ధి జరగాలన్నకేంద్ర నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి తోడ్పడు తున్నందునబీజేపీ మద్దతు దారులను గెలిపించాలని అన్నారు. సర్పంచ్,వార్డు సభ్యులు గా పోటీ చేస్తున్న బీజేపీ మద్దతుదారులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.

ఎన్నికలలో గెలిపించండి .. సర్పంచ్ అభ్యర్థి కె.నర్సింహులు

అలంపూర్ డిసెంబర్ 10 (వు దయం ప్రతినిధి)అయిజ మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో స్థానిక సంస్థలఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థి గాకె.నర్సింహులు బరిలో ఉన్నారు. గ్రామస్తులు ఈ సారి నర్సింహు లును సర్పంచ్ గా గెలిపించు కుంటామని తెలిపారు. సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తానని తెలిపారు. ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేయండి బాధ్యతా యుతమైన పరిపాలనను ప్రజలకు అందజేస్తామని ఆయన తెలిపారు. గ్రామంలో రోడ్ల మరమ్మత్తులు, డ్రైనేజి , సంక్షేమ పథకాలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు. నర్సింహులుకు మద్దతుగా ప్రజలే ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమవుతూ ప్రచారం నిర్వహిస్తున్నాడు. ఖచ్చితంగా ఎన్నికలలో గెలిచి ప్రజాసేవకు ముందు ఉంటానని, ప్రజలందరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎన్నికలలో నన్ను ఆశీర్వదించి అవకాశం కల్పిస్తే మీ సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. కష్టపడే వారిని ప్రజలు గుర్తించాలని, ప్రజల కోసం పనిచేసే వారు ఎవరో ప్రజలే తెలుసుకోవాలని హితవు పలికారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పోలింగ్ సామాగ్రి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నగర్ డిసెంబర్10(వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల నిర్వహించనున్న మహబూబ్ నగర్ రూరల్ మండలం లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఏర్పాటుచే సిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించి పోలింగ్ సామాగ్రి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిబుధవారం పరిశీలించారు. జిల్లాలో గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించారు.పో లింగ్ అవసరమైన సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో తీసుకున్న సిబ్బంది ఒకటికి రెండుసార్లు సామాగ్రిని సరి చూసుకోవాలని సూచించారు. బ్యాలెట్ పత్రాలు, బాక్సులు చెక్ చేసి ప్యాక్ చేసుకోవాలని, పోటీ చేసే అభ్యర్థుల కు సమానంగా గుర్తులు ఉన్నాయా లేదా నిశితంగా పరిశీలించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో మూడు విడతలలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి విడత లో జరిగే ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరిగితే మిగతా రెండు విడతలు కూడా అదే విధంగా జరుగుతాయని ఆమె తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఉంటుందన్నారు.ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశిం చారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని ఆర్ఓలకు సూచించారు.

కంకోల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గౌడిగామ ప్రవీణ ఆనంద్ పోటీ

సంగారెడ్డి, మునిపల్లి మండలం మునిపల్లి మండలం కంకోల్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి గౌడిగామ ప్రవీణ ఆనంద్ గారు పోటీ చేయుచున్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వస్తున్నానని ప్రవీణ ఆనంద్ చెప్పారు. ప్రజలందరి ఆశీస్సులు, మద్దతుతో గ్రామం సమగ్ర పురోగతికి కృషి చేయాలని తన నిర్ణయాన్ని వెల్లడించారు.ఎన్ని కల కమిషన్ ద్వారా ఆయనకు కత్తెర గుర్తు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు తమ మద్దతును తెలిపారు.స్వచ్ఛగ్రామం, పారదర్శక పాలన, మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు అవకాశాల కల్పన, మహిళల సాధికారత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ప్రవీణ ఆనంద్ ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తనకు ఆశీర్వాదం అందించి, కత్తెర గుర్తుకు మద్దతు తెలపాలని ఆయన ఆకాంక్షించారు.

నేరేడి గుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పట్లోల వైద్యనాథ్ పోటీ

సంగారెడ్డి జిల్లా, ఆందోల్ మండలం: ఆందోల్ మండలం నేరేడిగుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి పట్లోల వైద్యనాథ్ గారు పోటీ చేస్తున్నారు. గ్రామ అభివృద్ధి పట్ల తనకున్న కట్టుబాటు, ప్రజల సేవ పట్ల ఆసక్తి కారణంగానే ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఆయన తెలిపారు.గ్రా మంలో దేవాలయ నిర్మాణం, పలు మెడికల్ క్యాంపుల నిర్వహణ వంటి సామాజిక కార్యక్ర మాల్లో వైద్యనాథ్ గారి సేవలు విశేషంగా నిలిచాయి. గ్రామ ప్రజలకు చేరువగా ఉంటూ, వారి అవసరాలను గుర్తించి శ్రద్ధతో స్పందించడం తన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు.గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానని, శుభ్రమైన నీరు, సురక్షిత రహదారులు, కాలువల వ్యవస్థ, కమ్యూనిటీ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తానని వైద్యనాథ్ తెలిపారు.నామినేషన్ దాఖలు సమయంలో అనుచరులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరై తనకు మద్దతు ప్రకటించారు. అభివృద్ధి లక్ష్యంగా నేరేడిగుంటను ముందుకు తీసుకెళ్లేందుకు సమిష్టిగా పనిచేయాలని తాను సంకల్పించుకున్నానని వైద్యనాథ్ నమ్మకం వ్యక్తం చేశారు.

పోతుల బొగుడ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బగిలి పెద్దోళ్ల మల్లికార్జున్ పోటీ

సంగారెడ్డి జిల్లా, వట్పల్లి మండలం:వట్పల్లి మండలం పోతుల బొగుడ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి బగిలి పెద్దోళ్ల మల్లికార్జున్ గారు పోటీ చేస్తున్నారు. గ్రామ ప్రజల సమస్య లను అర్థం చేసుకుని పరిష్కరించాలనే సంకల్పంతో ఈ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నానని మల్లికార్జున్ తెలిపారు. గ్రామంలో పలు సామాజిక సేవా కార్య క్రమాల్లో ఆయన చురుకుగా పాల్గొం టున్నారు. శుభ్రత కార్యక్రమాలు, పర్యావరణ రక్షణ కార్యక్రమాలు, విద్యార్థులకు అధ్యయన సామగ్రి పంపిణీ, ఆరోగ్య పరీక్ష శిబిరాల నిర్వహణ వంటి సేవలతో గ్రామస్థుల ఆదరణ పొందారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడమే తమ లక్ష్యమని మల్లికార్జున్ పేర్కొన్నారు.గ్రామానికి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం, అంతర్గత రహదా రుల మరమ్మతులు, కాలువల శుభ్రత, రైతులకు అవసరమైన సాంకేతిక సాయం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన తమ అభివృద్ధి అజెండాలో భాగమని ఆయన తెలిపారు.నామినేషన్ దాఖలు సమయంలో గ్రామ ప్రజలు, అనుచరులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై మల్లికా ర్జున్‌కు తమ మద్దతును ప్రకటించారు. ప్రజల సహకారంతో పోతుల బొగుడ గ్రామాన్ని అభివృద్ధి దిశలో ముందుపోతుల బొగుడ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ముద్దాపురం రాజు పోటీసంగారెడ్డి జిల్లా, వట్పల్లి మండలం:పోతుల బొగుడ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి ముద్దాపురం రాజు గారు పోటీ చేస్తున్నట్లు తెలిసింది. గ్రామ అభివృద్ధి పట్ల తనకున్న ఆసక్తి, ప్రజల సేవపై ఉన్న విశ్వాసంతో ఈ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నానని రాజు తెలిపారు.గ్రామంలో పలు సామాజిక కార్యక్రమాల్లో రాజు గారు చురుకుగా పాల్గొంటూ సేవలు అందిస్తున్నారు. శుభ్రత కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, పాఠశాలల అభివృద్ధికి సహకారం, పేద కుటుంబాలకు సహాయక చర్యలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో ఆయన చేసిన సేవలను గ్రామస్థులు గుర్తిస్తున్నారు.ఎన్నికల్లో విజయం సాధించినట్లయితే గ్రామానికి కావలసిన మౌలిక వసతుల అభివృద్ధిని ప్రాధాన్యతగా తీసుకుంటానని రాజు పేర్కొన్నారు.

వ్యాధి నిరోధక టీకల కార్యక్రమాన్ని సందర్శించిన డాక్టర్ జె సంద్యా కిరణ్మయి

గద్వాల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి)జోగు లాంబ గద్వాల జిల్లా ఎంసీఏ సెంటర్ నందు బుదవారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్ర మాన్ని డాక్టర్ జె సంద్యా కిరణ్మయి సందర్శించారు. ఈరోజు వ్యాక్సిన్ చేయించు కునే వారి డ్యూ లిస్ట్ ను ఆశా కార్యకర్తల వారీగా పరిశీలిం చారు. వ్యాధి నిరోధక టీకా వేయగానే పిల్లల తల్లిదండ్రులకు

చక్కని ఆరోగ్యం

బీట్‌రూట్ ఆకుల్లో ఆరోగ్యం..

మనం సాధారణంగా బీట్‌రూట్ దుంపను మాత్రమే ఆహారంలో భాగంగా తీసుకుంటాం. కానీ, పోషకాహార నిపుణులు చెబుతున్న దాని ప్రకారం, బీట్‌రూట్ దుంప కంటే దాని ఆకులు అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని చాలా మందికి తెలియదు. మనం సాధారణంగా బీట్‌రూట్ దుంపను మాత్రమే ఆహారంలో భాగంగా తీసుకుంటాం. కానీ, పోషకాహార నిపుణులు చెబుతున్న దాని

ప్రకారం, బీట్‌రూట్ దుంప కంటే దాని ఆకులు అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నా యని చాలా మంది కి తెలియదు. విట మిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెం ట్లతో నిండిన ఈ ఆకుకూరను నిర్లక్ష్యం చేయడం వల్ల మనకు తెలియకుండానే గొప్ప పోషకాహారాన్ని కోల్పో వడం అవుతుంది. బీట్‌రూట్ ఆకుల్లో విటమిన్ కె పుష్క లంగా ఉంటుంది. ఈ విటమిన్ ఎముకల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది ఎముకల సాంద్రతను పెంచి, బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా, ఇందులో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగుపరచడానికి, వయసుతో పాటు వచ్చే మాక్యులర్ డిజనరేషన్‌ను నివారించడానికి తోడ్పడు తుంది. ఈ ఆకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ సి అనేది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయ డానికి, జలుబు మరియు ఫ్లూ వంటి సాధారణ అంటువ్యా ధుల నుండి శరీరాన్ని రక్షించడానికి చాలా అవసరం. నిత్యం వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల శారీరక శక్తి పెరుగుతుంది. బీట్‌రూట్ ఆకులు పొటాషి యం అద్భుతమైన వనరు. పొటాషియం రక్త నాళాలను సడలించి, రక్తపోటును సమ తుల్యం చేయడంలో సహాయపడుతుం ది. రక్తపోటు నియంత్రణలో ఉంటే, గుండెపై ఒత్తిడి తగ్గి, గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. అంతేకాక, వీటిలో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఎక్కువ ఫైబర్ కలిగి ఉండటం వల్ల, బీట్‌రూట్ ఆకులు జీర్ణక్రియకు చాలా మేలు చేస్తాయి. మలబ ద్ధకం సమస్యను నివారించి, ప్రేగు కదలికలను మెరుగుపరుస్తాయి. అలాగే, వీటిలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల త్వరగా పొట్ట నిండిన భావన కలిగి, అతిగా తినడం తగ్గుతుంది. ఇది బరువు తగ్గడానికి లేదా నియం త్రించడానికి సహాయపడుతుంది. ఈ ఆకులను సాధారణంగా పాలకూర, మెంతి ఆకుల్లాగే కూరలు, పప్పులు, పరోటాలు, సలాడ్లలో ఉపయోగించవచ్చు. వాటిని ఉడికించడం కంటే, తక్కువ నూనెతో వేయించడం ద్వారా పోషకాలు నష్టపోకుండా కాపాడుకో వచ్చు. బీట్‌రూట్ దుంపకు ఎంత ప్రాధాన్యత ఇస్తామో, దాని ఆకులకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మన శరీరానికి అదనపు పోషక విలువలను అందించ వచ్చు. ఇకపై ఈ ఆకులను పారేయకుండా, మీ ఆహారంలో భాగం చేసుకోండి.

నెయ్యి తింటే బరువు పెరుగుతారా?

రోజు వారీ తీసుకునే ఆహారాల్లో నెయ్యికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. నెయ్యి వంట కాల రుచిని పెంచడా నికి మాత్ర మే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఆయుర్వేదం ప్రకారం.. నెయ్యి ఆరోగ్యానికి ఓ వరం లాంటిది. కానీ చాలా మంది బరువు పెరుగుతారనే భయంతో నెయ్యి ముట్టుకోరు.రోజు వారీ తీసుకునే ఆహారాల్లో నెయ్యికి ప్రత్యేక ప్రాము ఖ్యత ఉంది. నెయ్యి వంటకాల రుచిని పెంచడానికి మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఆయుర్వేదం ప్రకారం.. నెయ్యి ఆరోగ్యానికి ఓ వరం లాంటిది. కానీ చాలా మంది బరువు పెరుగుతారనే భయంతో నెయ్యి ముట్టుకోరు. పోషకాహార నిపుణుల అభి ప్రాయం ప్రకారం నెయ్యి తినడం వల్ల బరువు పెరుగుతారనేది అపోష మాత్రమే. నెయ్యిని ఎల్లప్పు డు మితంగా మాత్రమే తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బరువు పెరగడం ప్రధానంగా 'కేలరీలు తీసుకోవడం', 'కేలరీలు బర్న్' మధ్య సమతుల్యతపై ఆధారపడి ఉంటుంది. డైటీషియన్ల ప్రకారం ప్రతిరోజూ 1 నుండి 2 టీస్పూన్ల స్వచ్ఛమైన ఆవు నెయ్యి తీసుకోవడం వల్ల బరువు నియంత్రణకు ప్రయోజనక రంగా ఉంటుంది. నెయ్యి తినడం వల్ల నేరుగా బరువు పెరగదు. అవసరమైన దానికంటే ఎక్కువ కేలరీలు తిన్నప్పు డు మాత్రమే బరువు పెరుగుతుంది. నెయ్యిలోని కొవ్వులు మిమ్మల్ని కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయి. ఇది మీరు అనవసరంగా తినకుండా నిరోధిస్తుంది. నెయ్యిలో బ్యూట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయప డుతుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మంచి జీర్ణక్రియ జీవక్రియను మెరుగుపరుస్తుంది. ఇది బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. అందుకే నెయ్యిని పూర్తిగా తినడం మానుకో కూడదు. వెన్నకు బదులుగా పరిమిత పరిమాణంలో నెయ్యిని తీసుకోవచ్చు. ముఖ్యం గా ఆవుల నుంచి వచ్చే నెయ్యిని తీసుకోవడం చాలా మంచిది. ఎందుకంటే ఇందులో 'కంజుగేటెడ్ లినోలెయిక్ యాసిడ్' వంటి పదార్థాలు ఉంటాయి. ఈ పదార్థాలు శరీరంలోని అనవసరమైన కొవ్వును తగ్గించడంలో, కండరాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడతాయి.

పొద్దున్నే చాయ్ బిస్కెట్లు తింటున్నారా..?

రోజువారీ అలవాటైన టీతో బిస్కెట్లు తినడం ఆరోగ్యానికి హానికరం. శుద్ధి చేసిన పిండి, చక్కెరతో నిండిన బిస్కెట్లు రక్తంలో చక్కెరను అకస్మాత్తుగా పెంచుతాయి, జీర్ణవ్యవస్థను దెబ్బతీస్తాయి. ఇది ఆమ్లత్వం, బరువు పెరుగుట, దీర్ఘకాలంలో మధుమేహానికి దారితీయవచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో సోంపు నీరు, ధనియా వాటర్ వంటి ఆరోగ్యకరమైన పానీయాలను ఎంచుకోవడం ఉత్తమం. మన దేశంలో చాలా మందికి రోజువారీ అలవాటు టీతో బిస్కెట్లు తినడం. ఉదయం నిద్రలేవగానే కప్పు టీ కడుపులో పడితేనే మరో పని ముట్టుకుంటారు. టీతో పాటు బిస్కెట్లు తినడం కూడా మంచిదని భావిస్తారు. అయితే, ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ సాధారణ అలవాటు ఆరోగ్యానికి అంతే ప్రమాదకరం. టీ, బిస్కెట్ కలిపి తినటం వల్ల జీర్ణవ్యవస్థ, రక్తంలో చక్కెర, జీవక్రియపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అనేక రకాల ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. మార్కెట్లో లభించే బిస్కెట్లలో ఎక్కువ భాగం శుద్ధి చేసిన పిండి, అదనపు చక్కెర, ఉప్పు, ప్రిజర్వేటివ్‌లతో తయారు చేస్తారు.

అలాంటి బిస్కెట్లు టీతో తినడం వల్ల రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరుగుతుంది. శరీరంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఉదయాన్నే టీ, బిస్కెట్ తీసుకో వటం వల్ల టీలోని కెఫిన్, టానిన్లు ఖాళీ కడుపులో ఆమ్లత్వాన్ని పెంచుతాయి. బిస్కెట్లలోని శుద్ధి చేసిన పిండి, చక్కెర ఆమ్లత్వాన్ని, గుండెల్లో మంటను మరింత ప్రేరేపిస్తాయి. అదనంగా, ఉదయం పూట చక్కెర లేదా శుద్ధి చేసిన కార్బ్ బిస్కెట్లు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి, ఆ తర్వాత క్షీణిస్తాయి. ఈ అలవాటు దీర్ఘకాలంలో ఇన్సులిన్ నిరోధకత, మధుమేహానికి దారితీస్తుంది. టీ, బిస్కెట్ల కలయిక పేగులలోని మంచి బ్యాక్టీరియాను బల హీనపరుస్తుంది. జీర్ణ సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. బరువు, గ్యాస్, కడుపు ఉబ్బరంకు దారితీస్తుంది. అదనంగా, టీలోని టానిన్లు నీటి నిలుపుదలను పెంచుతాయి. బిస్కెట్లలో ఫైబర్ తక్కువగా ఉంటుంది. ఇది మలబ ద్ధకం, కడుపు నొప్పి వంటి సమస్యలకు దారితీస్తుంది. మరోవైపు శుద్ధి చేసిన పిండి, చక్కెర, అనారోగ్యకరమైన కొవ్వులు కలిగిన బిస్కెట్లు ఉదయాన్నే తినటం వల్ల కొవ్వును నిల్వ చేస్తాయి. ఇది క్రమంగా బొడ్డు కొవ్వు, బరువు పెరగడానికి దారితీ స్తుంది.

తరచూ వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారా?

చలికాలంలో మన శరీరంలో రోగని రోధక శక్తి క్షీణిస్తుంది. తర్వాత తరచూ మనం వైరల్ జ్వారాల భారీన పడు తుం టాం. అయితే ఈ సీజన్ వ్యాధులను ఎదుర్కొని మనం ఆరోగ్యంగా ఉండడం చాలా అవసరం. కాబట్టి రోగనిరోధక శక్తిని పెంచు కొని ఈ వ్యాధులకు చెక్ పెట్టేందుకు ఆరోగ్య నిపుణులు కొంటి ఇంటి చిట్కాలను తెలియజేశారు. శీతాకాలంలో, సూర్యరశ్మి లేకపోవడం, చలి, పొడి గాలి కారణంగా మన శరీరంలో రోగనిరోధక శక్తి లోపిస్తుంది. తద్వారా జలుబు, దగ్గు వంటి వైరల్ జ్వరాలు అనారోగ్యాల ప్రమాదాన్ని పెంచు తాయి.ఈ వైరల్ జ్వరాలను నివారించడానికి ప్రజలు తరచు గా హాస్పిటల్స్‌ను ఆశ్రయిస్తారు. కానీ కొన్ని ఆయుర్వేద మూలికలతో మన ఇంట్లోనే ఈ సమస్యల నుంచి ఉపస మనం పొందే ఔషధాలను తరయారు చేసుకోవచ్చని నిపు ణులు చెబుతున్నారు. ఇందుకోసం మనకు తులసి మాత్రమే అవసరం అవుతుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయబడిన ఆరో గ్య నిపుణుల పోస్ట్ ప్రకారం.. ఒక లీటరు నీటిని తీసుకొని, అందులో 20-25 చూర్ణం చేసిన తులసి ఆకులు, 3 నుండి 5 లవంగాలు వేయమని ఆయన చెబుతున్నారు. ఆ నీరు బాగా మరిగిన తర్వాత, దానిని వడకట్టి ఒక గ్లాస్‌లోకి తీసు కొని ప్రతి అరగంటకు ఒకసారి తాగడం వల్ల శరీంలో రోగ నిరోధక శక్తి పెరిగి.. సీజనల్ వ్యాధుల భారీ నుంచి ఉపశ మనం పొందవచ్చని ఆయన చెబుతున్నారు. తులసితో తయారుచేసిన ఈ కషాయం వైరల్ జ్వరాన్ని తగ్గించడమే కాకుండా గొంతు నొప్పి, దగ్గు వంటి సమస్యల నుండి కూడా ఉపశమనం కలిగిస్తుంది. తులసి, లవంగాల లక్షణాలు వైరల్ జ్వరాలను తగ్గించడంలో సహాయపడతాయి. తులసి యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి.అయితే లవం గాలు జలుబు, జ్వరాల ను తగ్గించడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీబయా టిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. తులసి, లవంగాల కషా యం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది, అలాగే గ్యాస్,ఆమ్లత్వం, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.అలాగే ఒత్తిడిని తగ్గించడం లో, మంచి మానసిక స్థితిని నిర్వహించడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుచు కోవడంలో, శ్వాసకోశ వ్యాధు లను నివారించడంలో, శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో కూడా సహాయపడు తుంది.

శాకాహారులకు ప్రొటీన్లు ఎలా?

భారతీయ వైద్య పరిశోధనా మండలి (ఐసీఎమ్ఆర్-ఎన్ఐఎన్) సిఫారసుల ప్రకా రం 19-50 ఏళ్ల సాధారణ మహిళలకు 46-50 గ్రా. వరకూ ప్రొటీన్ అవసరమట. అదే జిమ్ వర్కవుట్లు చేసే ఆడవాళ్లు వారి శరీర బరువుని బట్టి 66-110 గ్రా. వరకూ తీసుకోవచ్చని ఓ అంచనా. బలమైన ఎము కలు, రోగనిరోధకశక్తి, గర్భధారణ సమ యంలో శిశువుఅభివృద్ధి, రుతుక్రమం సాఫీ గా సాగడం... ఇవన్నీ ప్రొటీన్ మీద ఆధార పడి ఉంటాయి. అయితే, చాలామంది మహి లలు రోజూ తగినంత ప్రొటీన్ తీసుకోవడం లేదనేది ఆరోగ్య నిపుణుల ఆందోళన. పెస రపప్పు, సెనగలు, మినపప్పు, పాలు, పాల సంబంధిత ఉత్పత్తులు అంటే పెరుగు, పనీర్ వంటి వాటిల్లో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది.

పీకాన్ గింజల ఆరోగ్య ప్రయోజనాలు

జీడిపప్పు, బాదం, వాల్‌నట్‌ల గురించి మనకు బాగా తెలుసు, కానీ ఏమిటో తెలుసు కుందాం. పీకాన్ గింజలు ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్, ముఖ్యంగా ఒలిక్ యాసిడ్ వంటి ఆరోగ్యకరమైన కొవ్వులతో నిండి ఉంటాయి. ఈ కొవ్వులు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచడంలో సహాయపడ తాయి. దీనివల్ల గుండెపోటు, స్ట్రోక్ వంటి ప్రమాదాలు తగ్గుతాయి.పీకాన్ గింజలలో విటమిన్ ఇ,పాలీఫ ేనాల్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, కణాల నష్టాన్ని నివారిస్తాయి. ఇది వృద్ధాప్య పక్రియను నెమ్మదింపజేసి, దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది. పీకాన్ గింజలు విటమిన్ ఇకి మంచి వనరు. విటమిన్ ఇ మెదడు కణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది అల్జీమర్స్ వంటి న్యూరోడిజనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయ పడుతుంది. పీకాన్ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణ క్రియను మెరుగుపరచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి, ప్రేగు ఆరోగ్యాన్ని కాపాడటా నికి చాలా ముఖ్యమైనది. ఈ గింజల్లో కొవ్వు ఉన్నప్పటికీ, అవి సంతృప్తినిస్తాయి. రోజూ కొద్ది మొత్తంలో పీకాన్ గింజలను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయదు, తద్వారా అధిక కేలరీల వినియోగాన్ని తగ్గించి, బరువు నియంత్రణకు సహాయపడతాయి. ఈ గింజలు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడతాయి. పీకాన్ గింజల్లోని ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు గ్లూకోజ్ శోషణను నెమ్మది స్తాయి, తద్వారా టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించడంలో తోడ్పడతాయి. వీటిలో ఉండే మెగ్నీషియం నాడీ వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది ఒత్తిడిని తగ్గించి, కండరాల తిమ్మిరిని నివారించడానికి సహాయపడు తుంది. పీకాన్ నట్స్ ముఖ్యంగా మాంగనీస్, రాగి వంటి ముఖ్యమైన ఖనిజాలకు అద్భుతమైన వనరు. ఈ ఖనిజాలు జీవక్రియ పక్రియ లకు, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి చాలా అవసరం. రోజువారీ ఆహారంలో పీకాన్ గింజలను కొద్ది మొత్తంలో చేర్చుకో వడం ద్వారా అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. వాటిని స్నాక్స్‌గా, సలాడ్‌లపై, అల్పాహారంగా కూడా తీసుకోవచ్చు.

పీకాన్ నట్స్ గురించి చాలా మందికి తక్కువ అవగాహన ఉంది. ఈ రుచికర మైన గింజలు కేవలం తీపి వంటకాల్లో ఉపయోగించడానికి మాత్రమే కాదు, అవి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. జీడిపప్పు, బాదం, వాల్‌నట్‌ల గురించి మనకు బాగా తెలుసు, కానీ పీకాన్ నట్స్ గురించి చాలా మందికి తక్కువ అవగాహన ఉంది. ఈ రుచికరమైన గింజలు కేవలం తీపి వంటకాల్లో ఉపయోగించడానికి మాత్రమే కాదు, అవి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న పోషకాల నిధి. ఈ చిన్న గింజలు మన శరీరానికి అందించే ఆ అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు

తాటి తేగలు ఆరోగ్యానికి అద్భుతమైన బలం

శీతకాలంలో ప్రకృతి మనకు మతులలో తాటి తేగలు ప్రముఖమైనవి. ఈ సీజన్‌లో తాటి చెట్లు మొలకలు పెంచుకుని, నేలలో మునిగిపోయిన గింజల నుంచి పుట్టుకొచ్చిన మొక్కలు అందించే ప్రత్యేక బహు వీటిని ఏర్పరుస్తాయి. వీటిని తవ్వి తీసుకునే పక్రియే వీటిని మరింత పోషకాహారంగా మలిచేస్తుంది. ఈ తేగలు మృదువుగా, రుచికరంగా ఉండటం వల్ల అన్ని వయసుల వారూ సులభంగా తినవచ్చు. మార్కెట్‌లలో ఇవి తక్కువ ధరకు సులభంగా దొరుకుతూ, స్థానికులకు ఆహార సంస్కృతిలో ముఖ్యమైన చోటును పొందుతున్నాయి. తాటి తేగల్లో ఫైబర్ మరియు పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల ఇవి ఆరోగ్యానికి అమూల్య మైనవి. ఈ ఫైబర్ జీర్ణవ్యవ స్థను బలోపేతం చేసి, ఆహారం సరిగ్గా జీర్ణమయం చేసు కోవడానికి సహా యపడుతుంది. అలాగే, విటమిన్లు, ఖనిజాలు వంటి అవయవాలు వీటిలో అధిక మోతాదులో ఉంటాయి, శరీరానికి అవస రమైన శక్తిని అందిస్తాయి.

రోజువారీ ఆహారంలో ఇవి చేర్చడం వల్ల శరీరం సమతుల్యతను కాపాడుకోగలదు. ఈ పోషకాలు శీతాకాలంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.రక్తహీనతతో బాధపడుతున్నవారికి తాటి తేగలు ఒక సహజ మందు. ఇందులో ఉండే ఐరన్ మరియు ఇతర ఖనిజాలు రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. అలాగే, బరువు నియంత్రణలో ఇవి అద్భుతమైన పాత్ర పోషిస్తాయి, ఎందుకంటే తక్కువ క్యాలరీలతో ఎక్కువ శాంతి అందిస్తాయి. డయా బెటిస్ రోగులకు కూడా ఇవి ఆదర్శవంతమైన ఎంపిక, ఎందుకంటే ఇందులో చక్కెర స్థాయిలు తక్కువగా ఉంటాయి. ఈ ప్రయోజ నాలు వల్ల డాక్టర్లు కూడా ఈ తేగలను డైట్ ప్లాన్‌లలో సిఫారసు చేస్తున్నారు.తాటి తేగలు తినడానికి వివిధ మార్పులు చేసుకోవచ్చు, ముఖ్యంగా స్టీమ్ చేసి లేదా కర్రీలో చేర్చి. ఇవి రుచి మరియు ఆరోగ్యం రెండింటినీ సమతుల్యం చేస్తాయి. మీరు ఇప్పటివరకు టేస్ట్ చేయలే దంటే, ఈ శీతాకాలంలో ఒకసారి ప్రయత్నించండి. ఇలాంటి సహజ ఆహారాలు మన జీవనశైలిని మార్చి, ఆరోగ్యకరమైన జీవితానికి మార్గం సుగమం చేస్తాయి. ఇవి మన ప్రకృతి సంపదను ఎలా ఉపయోగించుకోవాలో ఒక గొప్ప ఉదాహరణ.

చలికి... చెక్ పెడదాం!



రోజు రోజుకీ చలి పెరుగుతోంది. దాంతో పాటే జలుబు, దగ్గు, అలసట... వంటివీ వేధిస్తున్నాయి. మరి వాటిని ఎదుర్కోవాలంటే... ఒంట్లో తగినంత వ్యాధినిరో ధకశక్తి కావాలి. అందుకోసమే ఇవి తీసుకోవాలి. పాలకూర, బచ్చలికూర, తోటకూర, గోంగూర, మెంతికూర... ఇలా ఈ కాలంలో వచ్చే తాజా ఆకుకూరలు అన్నింటినీ తప్పక తినండి. దీనివల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది. ఎముకలు బలప డతాయి. చర్మానికి తేమ అందుతుంది. ఈ ఆకుకూరల్లో విటమిన్ ఏ, సి, కె విటమి న్లతో పాటు ఫోలేట్, ఐరన్, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. శరీరాన్ని ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా చేస్తాయి. శక్తినిస్తాయి. పేగు ఆరోగ్యాన్నీ కాపాడతాయి. ఈ కాలంలో విరివిగా దొరికే నారింజ, నిమ్మ, జామ, ఉసిరి... వంటి పండ్లలో విటమిన్ సి పుష్కలంగా దొరుకుతుంది. ఇది శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్. తెల్లరక్తకణాల ఉత్పత్తిని పెంచుతుంది. వాటి పనితీరుని మెరుగు పరుస్తుంది. అంతేకాదు, సిట్రస్ అధికంగా ఉండే పండ్లలో నీటిశాతం, ఫైబర్ ఎక్కువ. దీంతో అతి ఆకలిని అదుపులో ఉంచి... బరువు తగ్గడానికీ సాయపడ తాయి. ఒంట్లోని వ్యర్థాలనూ బయటకు పంపిస్తాయి. చలికాలంలో దుంప కూరల్ని తినడం వల్ల ఫైబర్, పొటాషియం, విటమిన్ సి వంటి పోషకాలు లభిస్తాయి. ముఖ్యంగా చిలగడదుంప, బీట్‌రూట్, క్యారెట్ వంటి వాటి నుంచి బీటాకెరొటిన్ అందుతుంది. అల్లం, వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఎక్కువ. ఇవన్నీ వ్యాధికారక క్రిములకు వ్యతిరేకంగా పోరాడేశక్తిని శరీరానికి అందిస్తాయి. ఇవి ఇ-విటమిన్‌తో పాటు ఆరోగ్యకరమైన కొవ్వులు, జింక్, సెలీనియం వంటి ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ రోగనిరోధకశక్తి పనితీరుని మెరుగుపరిచేవే.

వ్యాయామం చేయాలంటే బద్ధకిస్తున్నారా?

సంపూర్ణ ఆరోగ్యం సొంతమవ్వాలంటే ఆహారంతో పాటు వ్యాయామమూ కీలకమే! అయితే దీని ప్రాధాన్యం తెలిసినా కొంతమంది వ్యాయామం చేయడానికి బద్ధకిస్తుంటారు. నిజానికి దీన్ని అధిగమించాలంటే వ్యాయామంపై సానుకూల దృక్పథం అలవరచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. అందుకు కొన్ని చిన్న చిన్న చిట్కాలు దోహదం చేస్తాయని చెబుతున్నారు. ఏ పని చేసినా స్పష్టత ఉంటే

ఏకాగ్రత దానంతటదే వస్తుంది. ఇదే నియమం వ్యాయామానికీ వర్తిస్తుంది. ఈ క్రమంలో 'అసలు నేను వ్యాయామం ఎందుకు చేయాలి?' అనే విషయంపై స్పష్టత ఉండాలి. ఉదాహరణకు.. 'వర్కౌట్స్ చేయడం వల్ల రోజంతా యాక్టివ్‌గా ఉండగలుగుతున్నా..' లేదంటే 'వ్యాయామం నా జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది..', 'ఎక్సర్‌సైజ్ నా శారీరక నొప్పుల్ని దూరం చేస్తుంది'.. ఇలా ఒక్కొక్కరి లక్ష్యాలు, వ్యక్తిగత అవస రాలు ఒక్కోలా ఉంటాయి. మరి, మీ అవసరమేంటో స్పష్టంగా తెలుసుకోగలిగితే.. వ్యాయామాలపై ఏకాగ్రత పెట్టగలుగుతారంటున్నారు నిపుణులు. అలాగే వర్కవుట్ ఇబ్బందిగా అనిపించినప్పుడల్లా మీ అవసరాన్ని ఒక్కసారి గుర్తు చేసుకుంటే బద్ధకం, నీరసం.. అన్నీ దూరమైపోతాయని చెబుతున్నారు. నచ్చిన పని చేస్తే ఎంత కష్టమైనా ఇష్టంగా పూర్తిచేస్తాం. అలాగే వ్యాయామం చేసే క్రమంలోనూ మీకు ఆసక్తి ఉన్న అంశాలపై దృష్టి పెట్టండి. ఉదాహరణకు.. జిమ్‌కు వెళ్లినప్పుడు కొన్ని వ్యాయామా లపై అనుకోకుండానే మనసు పారేసుకుంటాం. ఈ క్రమంలో కొంతమందికి పుషప్స్, మరికొందరికి బరువులెత్తడం, ఇంకొందరికి లాంజెస్.. వంటివి నచ్చుచ్చు. ఇవన్నీ కాకుండా నడక, జాగింగ్.. వంటివి ఇష్టమైతే వీటితోనూ మొదలుపెట్టచ్చు. ఇలా నచ్చేవి ఎంచుకుంటే మరింత ఆసక్తిగా వర్కవుట్లు చేయగలుగుతాం. తద్వారా వ్యాయామ ప్రక్రియ కూడా ఇబ్బందిగా అనిపించదంటున్నారు నిపుణులు.ఫలితాలు వేగంగా రావాలని కొంతమంది మొదట్లోనే కష్టమైన వ్యాయామాలు చేస్తుంటారు. ఫలితంగా ఒళ్లు నొప్పులు రావడం, శరీరంపై గాయాలవడం.. వంటివి జరగచ్చు. దానివల్ల వ్యాయామం అంటేనే ఒక ఫోబియాలా మారిపోతుంటుంది.

మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుదల

హైదరాబాద్‌లోని బులియన్ మార్కెట్‌లో ఈరోజు గోల్డ్, సిల్వర్ ధరలు అసాధారణంగా పెరిగాయి. గ్లోబల్ మార్కెట్ ట్రెండ్స్ మరియు స్థానిక డిమాండ్ పెరుగుదల కారణంగా ఈ మార్పు జరిగింది.పెట్టుబడిదారులు మరియు ఆభరణ కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారు. ఈ పెరుగుదల రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రభావం చూపుతోంది. మార్కెట్ విశ్లేషకులు భవిష్యత్‌లో మరిన్ని మార్పులు రావచ్చని అంచనా వేస్తున్నారు.24 క్యారెట్ బంగారం ధరలు ఈరోజు గణనీయంగా పెరిగాయి. 10 గ్రాముల గోల్డ్ రేటు మునుపటి రోజుకు పోలిస్తే రూ.870 పెరిగి రూ.1,30,310కు చేరింది. ఈ మార్పు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని కలిగించింది. ఆభరణాల మార్కెట్‌లో కొత్త కొనుగోళ్లు పెరగవచ్చని వ్యాపారులు భావిస్తున్నారు. అంతేకాకుండా, ఈ ధరలు దక్షిణ భారత మార్కెట్‌లలో ట్రెండ్ సెట్ చేస్తు న్నాయి. 22 క్యారెట్ పసిడి ధరలు కూడా ఈరోజు గణనీయమైన ఎదుగుదల చూపాయి. 10 గ్రాములకు రూ.800 పెరిగి రూ.1,19,450కు చేరాయి. ఈ రకం బంగారం ఆభరణాల్లో విస్తృతంగా ఉపయోగించబడుతుంది. మహి ళలు మరియు కుటుంబాలు కొత్త డిజైన్‌లు కొనుగోలు చేయడానికి మరింత ఆసక్తి చూపుతున్నారు. మార్కెట్ స్థిరత్వం కోసం వ్యాపారులు రేట్లను రోజూ మానిటర్ చేస్తున్నారు. వెండి ధరలు కూడా ఈరోజు భారీగా పెరిగాయి, ఇది మార్కెట్‌లో మరో ఆకర్షణీయ అంశం. కిలోగ్రాముకు రూ.8,000 పెరిగి రూ.2,07,000కు చేరాయి. ఇందులో ఇండస్ట్రియల్ డిమాండ్ మరియు పెట్టుబడి ఆకర్షణ ప్రధాన కారణాలు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ ధరలు దాదాపు సమానంగా ఉన్నాయి. భవిష్యత్‌లో ఈ ట్రెండ్ కొనసాగితే, మరిన్ని ఆర్థిక అవకాశాలు తలెత్తవచ్చు.

నాటికి భారత్‌లో 35 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

2030 నాటికి భారత్‌లో వివిధ వ్యాపారాల్లో 35 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెడతామని ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ వెల్లడించింది. ఉపాధి కల్పన, వ్యాపార విస్తరణ కోసం ఈ ప్రణాళికలను ప్రకటించింది. దిల్లీలో జరిగిన అమెజాన్ సంభవ్ సమిట్‌లో ఈ ప్రకటన చేసింది. గత 15 ఏళ్లలో భారత్‌లో అమెజాన్ 40 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టింది. భారతదేశ విస్తృత డిజిటల్, ఆర్థిక ప్రాధాన్యతలకు అనుగుణంగా ఏఐ ఆధారిత డిజిటలైజేషన్, ఎగుమతి వృద్ధి, ఉద్యోగ సృష్టి లక్ష్యంగా ఈ పెట్టుబడులు ఉంటాయని వెల్లడించింది. అమెజాన్ ఇప్పటివరకు 12 లక్షల వ్యాపారాలను డిజిటలైజ్ చేసిందని, 2024లో సుమారు 2.8 మిలియన్ల మందికి ప్రత్యక్ష, పరోక్ష, సీజనల్ ఉద్యోగాలు లభించాయని పేర్కొంది. 2030 నాటికి అదనంగా 10 లక్షల ఉద్యోగాల సృష్టి లక్ష్యంగా పెట్టుకుంది. ''గత 15 ఏళ్లుగా భారత్ డిజిటల్ ప్రయాణంలో భాగమైనందుకు సంతోషంగా ఉంది. మా సంస్థ వృద్ధి.. భారత ప్రభుత్వ ఆత్మనిర్భర్, వికసిత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. భారత్‌లో చిన్న వ్యాపారాలకు డిజిటల్ మౌలిక సదుపాయాలను అందించడంలో, లక్షలాది ఉద్యోగాలను సృష్టించడంలో, మేడ్ ఇన్ ఇండియాను ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లే దిశగా మేం భారీగా పెట్టుబడులు పెట్టాం'' అని అమెజాన్‌లో ఎమర్జింగ్ మార్కెట్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ అగర్వాల్ అన్నారు.

భారత్‌లో మైక్రోసాఫ్ట్

రూ. 1.57 లక్షల కోట్ల పెట్టుబడి

ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ మార్కెట్లలో మౌలిక సదుపాయాలను నిర్మించడానికి ప్రపంచ దిగ్గజాలు పోటీ పడుతున్న తరుణంలో, గ్లోబల్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ భారత్‌లో 17.5 బిలియన్ డాలర్ల(రూ. 1.57 లక్షల కోట్ల)ను పెట్టుబడి పెడుతుందని కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల మంగళవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో భేటీ అనంతరం ఆయన ఈ ప్రకటన చేశారు. భారత్ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) లక్ష్యాలను అధిగమించేందుకు కమెనీ ఈ పెట్టుబడులకు సిద్ధమైందని తెలిపారు. ప్రధాని మోడీతో ఏఐ సంబంధించిన అవకాశాలపై స్ఫూర్తిదాయకమైన సంభాషణ మా మధ్య జరిగిందని అన్నారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా, భవిష్యత్తుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో మైక్రోసాఫ్ట్ సహకారం అందిస్తుందని సత్య నాదెళ్ల అభిప్రాయపడ్డారు. మరో నాలుగేళ్లలో ప్రకటించిన పెట్టుబడులను ఉపయోగిస్తాం. ఈ ఏడాది జనవరిలో కంపెనీ ప్రకటించిన 3 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు ఇది అదనమని వెల్లడించారు.

ఏఐ గ్లాసెస్‌ను విడుదల చేయనున్న గూగుల్

వచ్చే ఏడాది మొదటి

గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ వచ్చే ఏడాదిలో తన మొదటి ఏఐ-ఆధారిత స్మార్ట్ గ్లాసెస్‌ను విడుదల చేయనున్నట్టు వెల్లడించింది. ప్రధానంగా శాంసంగ్, జెంటిల్ మాన్‌స్టర్‌లతో కంపెనీ కలిసి, వార్బీ పార్కర్ల భాగస్వామ్యంతో రెండు రకాల గ్లాసెస్‌ను అభివృద్ధి చేస్తోంది. జెమిని ఏఐ అసిస్టెంట్‌ని ఉపయోగించి స్క్రీన్-ఫ్రీ ద్వారా ఆడియో-ఓన్లీ ఏఐ గ్లాసెస్‌తో పాటు నావిగేషన్, ట్రాన్స్‌లేషన్, ఇతర ప్రైవేట్ సమాచారాన్ని చూపించే ఇన్-లెన్స్ స్క్రీన్‌తో డిస్ప్లే-ఎనేబుల్డ్ ఏఐ గ్లాసెస్ తీసుకొచ్చేందుకు గూగుల్ పనిచేస్తోంది. ఇదివరకు గూగుల్ 2012లో స్మార్ట్‌గ్లాసెస్ అభివృద్ధి చేసేందుకు ప్రయత్నించింది. కానీ, ఏఐ టెక్నాలజీ, ఇతర హార్డ్‌వేర్ సామర్థ్యం పరిమితంగా ఉండటంతో ఆ ప్రయత్నాలను వదిలిపెట్టింది. అయితే, ఇప్పుడు ఏఐ టెక్నాలజీ మెరుగ్గా ఉండటంతో ఆండ్రాయిడ్ ఎక్స్‌ఆర్‌పై కొత్త స్మార్ట్ గ్లాసెస్‌ను రూపొందిస్తోంది. అది గతం కంటే మరింత ఆచరణాత్మక, ఏఐ ఫీచర్స్‌తో తీసుకురానున్నట్టు గూగుల్ తెలిపింది. మరోవైపు, గూగుల్‌కు మెటా-రేబాన్‌కు చెందిన స్మార్ట్ గ్లాసెస్, స్నాప్, ఆలీబాబా, యాపిల్‌ల నుంచి పెరుగుతున్న పోటీ నేపథ్యంలో మరింత సమర్థవంతంగా ఏఆర్, ఏఐ ఉత్పత్తులపై కృషి చేస్తోంది. గూగుల్ ఇప్పటికే రూపొందించిన ప్రోటోటైప్‌లలో గూగుల్ మ్యాప్స్, గూగుల్ మీట్ లాంటి యాప్‌ల కోసం ఏఆర్ ఓవర్‌లేతో ఉన్న మోనోక్యులర్, బైనాక్యులర్ డిస్‌ప్లేలను కలిగి ఉంది. స్మార్ట్‌ఫోన్‌లకు వైర్‌లెస్‌గా కనెక్ట్ చేయడం ద్వారా తేలికగా ఉంటుందని కంపెనీ చెబుతోంది.

బిజినెస్

హెచ్‌డీఎఫ్‌సీ వడ్డీ రేట్లు తగ్గింపు

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల కీలక రెపో రేట్లను తగ్గించింది. మరోసారి 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించగా.. ప్రస్తుతం కీలక వడ్డీ రేట్లు 5.25 శాతానికి చేరాయి. ఈ ఏడాది ప్రారంభంలో 6.50 శాతంగా ఉండగా.. వరుసగా తగ్గిస్తూ వచ్చింది. ఫిబ్రవరిలో 25 బేసిస్ పాయింట్లు తగ్గించగా.. మళ్లీ ఏప్రిల్‌లో 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. తర్వాత జూన్ నెలలో 50 బేసిస్ పాయింట్ల కోత విధించింది. ఇప్పుడు డిసెంబర్ 5న మరోసారి 25 బేసిస్ పాయింట్ల కోత విధించింది. ఇలా మొత్తంగా 10 నెలల వ్యవధిలో 125 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ క్రమంలోనే 6.50 శాతం నుంచి 5.25 శాతానికి దిగొచ్చింది. ఈ క్రమంలోనే రెపో ఆధారిత రుణ రేట్లను బ్యాంకులు తగ్గిస్తున్నాయి. ముందుగా బ్యాంక్ ఆఫ్ బరోడా రుణ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించగా.. ఆర్బీఐ బాటలోనే ఇతర ప్రముఖ బ్యాంకు లైన ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కూడా రుణ రేట్లు తగ్గించాయి. ఇప్పుడు మరో ప్రముఖ బ్యాంకు అయిన హెచ్‌డీఎఫ్‌సీ కూడా రుణ రేట్లు తగ్గించేసింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు.. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లను స్వల్పంగా తగ్గించింది. అంటే ఎంసీఎల్ఆర్‌కు లింక్ అయి ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లోన్ వడ్డీ రేట్లు తగ్గుతాయన్నమాట. లోన్ టెన్యూర్లను బట్టి 5 బేసిస్ పాయింట్ల వరకు తగ్గుముఖం పట్టింది. అంతకుముందు నవంబర్ నెలలోనూ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు లోన్ వడ్డీ రేట్లను తగ్గించేసింది. ఇప్పుడు ఈ బ్యాంకులో అంతకుముందు ఎంసీఎల్ఆర్ రేంజ్ 8.35- 8.60 శాతంగా ఉండగా.. ఇప్పుడు 8.30 శాతం నుంచి 8.55 శాతానికి దిగొచ్చాయి. ఈ బ్యాంకులో హోం లోన్ రేట్ల విషయానికి వస్తే.. ఆర్బీఐ పాలసీ రేటుకు అదనంగా 2.40- 7.70 శాతం వరకు ఉంటాయి. అంతకుముందు ఇది 7.90- 13.20 శాతంగా ఉండగా.. ఆర్బీఐ పాలసీ రేటు 5.25 శాతానికి తగ్గడంతో బ్యాంకులో హోం లోన్ వడ్డీ రేట్లు 7.65- 12.95 శాతానికి చేరనున్నాయి. సిబిల్ స్కోరు మెరుగ్గా ఉంటే.. తక్కువ అంటే కనీస వడ్డీ రేటుకే లోన్ లభిస్తుంది. రూ. 25 లక్షల హోం లోన్.. కనీసం 8 శాతం వడ్డీ రేటుతో.. 10 సంవత్సరాల టెన్యూర్‌తో తీసుకున్నామనుకుంటే.. అప్పుడు నెలకు ఈఎంఐ రూ. 30,332 చొప్పున పడుతుంది.

రూ.1,000 కోట్లతో ఐఐఎల్ విస్తరణ

హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఇండియన్ ఇమ్యునలాజికల్స్ లిమిటెడ్‌ఐఐఎల్స్ తన పరిశోధన, ఉత్పత్తి కార్యకలాపాలను విస్తరించనుంది. దీంతో పాటు కొత్త మార్కెట్లలో అడుగుపెట్టే ప్రయత్నాలు చేస్తోంది. దక్షిణ అమెరికా దేశాలకు టీకాలు, ఔషధ ఉత్పత్తులు అందించేందుకు అవసరమైన రిజిస్ట్రేషన్ పక్రియను మొదలు పెట్టినట్లు ఐఐఎల్ ఎండీ డాక్టర్ ఆనంద్ కుమార్ మంగళవారం ఇక్కడ వెల్లడించారు. రిజిస్ట్రేషన్ పక్రియకు ఎక్కువ సమయం పడుతుందన్నారు. మూడేళ్లలో ఈ దశను అధిగమించి, దక్షిణ అమెరికా దేశాల్లో అడుగుపెట్టాలనేది తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఐసీఎంఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్) మంజూరు చేసిన నిధులతో 2 కొత్త టీకాలు అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందులో ఒకటి డెంగీ టీకా కాగా, మరొకటి కేఎఫ్‌డీ వైరస్ టీకా.

నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ర్యాలీ నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు పతనమయ్యాయి. దీనికితోడు, భారత బియ్యంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సుంకాలు విధించవచ్చనే వార్తలు సెంటిమెంట్‌ను మరింత బలహీనపరిచాయి.ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 436.41 పాయింట్లు నష్టపోయి 84,666.28 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 120.90 పాయింట్లు క్షీణించి 25,839.65 వద్ద ముగిసింది. ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్, టాటా స్టీల్, మారుతీ సుజుకీ, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి హెవీవెయిట్ షేర్లు 4.6 శాతం వరకు నష్టపోయాయి. అయితే, ఎటర్నల్, టైటాన్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, ఎస్బీఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసి సూచీలకు కొంత మద్దతు ఇచ్చాయి. ప్రధాన సూచీలు నష్టపోయినప్పటికీ, బ్రాడర్ మార్కెట్లు మెరుగైన ప్రదర్శన కనబరిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ 0.32 శాతం, స్మాల్ క్యాప్ సూచీ 1.14 శాతం లాభపడ్డాయి. నిఫ్టీ ఐటీ, ఆటో, ఫార్మా సహా చాలా రంగాల సూచీలు దాదాపు 1 శాతం మేర నష్టపోయాయి.అంతర్జాతీయ వాణిజ్య ఆందోళనలు, లాభాల స్వీకరణ మార్కెట్లపై ఒత్తిడి పెంచుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. సమీప భవిష్యత్తులో సెంట్రల్ బ్యాంకుల నిర్ణయాలు, కరెన్సీ కదలికలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహాలు మార్కెట్ గమనాన్ని నిర్దేశిస్తాయని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా, డాలర్‌తో పోలిస్తే రూపాయి 23 పైసలు బలపడి 89.82 వద్ద ముగిసింది.

క్రీడలు

సౌతాఫ్రికాపై రెచ్చిపోయిన పాండ్య

గాయపడిన సింహం నుంచి వచ్చే గర్జన కాంతా భయంకరంగా ఉంటుందని, భారత క్రికెట్ మాస్టర్ బ్లాస్టర్ హార్దిక్ పాండ్య తన రీఎంట్రీతో నిరూపించాడు. సౌత్ ఆఫ్రికాతో జరిగిన తొలి టి20 మ్యాచ్‌లో, గాయం నుంచి కోలుకుని తిరిగి ఛాంపియన్ మోడ్‌లోకి వచ్చిన పాండ్య, జట్టును విజయ మార్గంలో నడిపాడు. ఇతని కామ్ అండ్ కలెక్టెడ్ ఆటతో ఫ్యాన్స్ మధ్య ఉత్సాహం రేకెత్తింది. ఈ మ్యాచ్‌లో అతడు బ్యాట్‌తోనే కాకుండా బంతిని కూడా మార్గదర్శకుడిగా మలిచాడు, భారత్‌కు అద్భుతమైన స్టార్ట్ ఇచ్చాడు. బ్యాటింగ్ ఇన్నింగ్స్‌లో పాండ్య కనిపించిన విధానం ఒక్కటే వర్డ్‌లో చెప్పాలంటే 'డామినేషన్'. 28 బంతుల్లో 59 నాటౌట్ రన్స్ సాధించిన అతడు, బౌండరీలు మరియు సిక్సర్లతో బౌలర్లను భయపెట్టాడు. ఇతర భారత బ్యాటర్లు వికెట్ కాపాడుకోవడానికి కష్టపడుతుంటే, పాండ్య మాత్రం రిస్క్ తీసుకుని ఆక్రమణాత్మకంగా ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతడు మ్యాచ్‌ను ఒక్కడే షూటింగ్ డైరెక్షన్‌లో మళ్లించాడు. ఫ్యాన్స్ అతని షాట్ సెలక్షన్‌ను చూసి ముగ్ధులయ్యారు. బౌలింగ్ డిపార్ట్‌మెంట్‌లో కూడా పాండ్య మ్యాజిక్ చేశాడు, తొలి బంతికే కీలక వికెట్ సాధించి జట్టుకు బూస్ట్ ఇచ్చాడు. అతని మీడియం పేసర్ లెంగ్తులు మరియు వేరియేషన్‌లు సౌత్ ఆఫ్రికా ఓపెనర్‌ను ఇబ్బంది పెట్టాయి. ఈ వికెట్ తర్వాత భారత బౌలర్లు మరింత కాన్ఫిడెన్స్‌తో ఆడారు. పాండ్య ఓవరాల్ పెర్ఫార్మెన్స్ మ్యాచ్‌ను డామినేట్ చేసింది. ఇది అతని ఆల్‌రౌండర్ స్కిల్స్‌ను మరోసారి ప్రదర్శించింది. మ్యాచ్ ముగింపులో, ఇరు జట్లలో వేరే ఎవరూ 30ం స్కోర్ చేయలేదని తెలుస్తుంది, పాండ్య ఒక్కడే హైలైట్ అయ్యాడు. ఈ ప్రదర్శన సిరీస్‌లో భారత్‌కు గట్టి పునాది వేసింది. గాయం నుంచి తిరిగి వచ్చిన అతడు, కెప్టెన్‌షిప్‌లో కూడా రెడీ అవుతున్నట్టుగా కనిపిస్తున్నాడు. భవిష్యత్ మ్యాచ్‌ల్లో అతని రూల్ ఇంకా మెరుగ్గా ఉంటుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

వారిద్దరి కంటే మెరుగైన ఆటగాళ్లున్నారా..

రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ ఇప్పటికే టీ20, టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. ప్రస్తుతం కేవలం వన్డే క్రికెట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. వన్డే వరల్డ్ కప్ 2027లో పాల్గొనడమే లక్ష్యంగా ముందుకుసాగుతున్నారు. ఇటీవల దక్షిణాఫ్రికాతో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో వీరు తమ సత్తా చాటారు. రోహిత్ శర్మ.. రాంచీ, విశాఖపట్నం వన్డేల్లో హాఫ్ సెంచరీలు (57, 75) సాధించాడు. మరోవైపు కోహ్లీ మొదటి రెండు వన్డేల్లో వరుస సెంచరీలు (135, 102), మూడో వన్డేలో హాఫ్‌సెంచరీతో (65బి) అద్భుతమైన ఫామ్‌తో విన్‌టేజ్ విరాట్‌ను గుర్తుకు తెస్తున్నాడు. ఓవరాల్‌గా 302 రన్స్‌తో సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ నేపథ్యంలో వీరి గురించి టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ (%*తీష్ట***అ *అఅ స్త్రష్ట%) తన యూట్యూబ్ ఛానల్ వేదికగా మాట్లాడాడు. 'రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కంటే.. మెరుగైన ఆటగాళ్లున్నారా? కాబట్టి వారిని జట్టు నుంచి తప్పించకూడదు. దానికి బదులుగా వారి అనుభవాన్ని యువ క్రికెటర్లు ఉపయోగించుకునేలా జట్టును రూపొందించాలి. టీమ్ మొత్తాన్నీ యువ క్రికెటర్లతో నింపాలని చూస్తే.. పెద్ద మ్యాచుల్లో ఇబ్బందిపడాల్సివస్తుంది. అందుకే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీని రానున్న వన్డే వరల్డ్‌కప్‌లో కచ్చితంగా ఆడించాలి. ఆ తర్వాత వారు మరో వరల్డ్ కప్ ఆడే అవకాశమే లేదు కదా' అని హర్భజన్ సింగ్ విశ్లేషించాడు.

టీ20 కెప్టెన్ సూర్యకుమార్ బ్యాటింగ్ సంక్షోభం

భారత టీ20 క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన సూర్యకుమార్ యాదవ్ (ఎస్‌కెవై) గత కొన్ని నెలలుగా బ్యాటింగ్‌లో తప్పుడు పట్టుకుంటున్నారు. ఒకప్పుడు విస్ఫోటక హిట్టర్‌గా పేరుపొందిన ఈ ఆటగాడు, టీ20 ఫార్మాట్‌కు పరిమితమైన తన స్థాయికి తగ్గట్లుగా ఆడకపోవడంపై క్రికెట్ వర్గాల్లో విమర్శలు ఎక్కుతున్నాయి. జట్టు నాయకత్వ బాధ్యతలు అతని ఫోకస్‌ను భంగపరిచేస్తున్నాయా అనే చర్చలు రగిలిపోతున్నాయి. ఈ సందర్భంలో, అతని రన్ మెషిన్‌లా పని చేసిన బ్యాటింగ్ ఇప్పుడు దెబ్బతిన్నట్లు కనిపిస్తోంది.సూర్యకుమార్ యాదవ్ గత 19 ఇన్నింగ్స్‌లలో మొత్తం 222 రన్స్ మాత్రమే సాధించారు, ఇది అతని సాధారణ స్థాయికి దూరంగా ఉంది. ఈ కాలంలో అతని బ్యాటింగ్ ఆవరేజ్ 13.47కి పరిమితమైంది, స్ట్రైక్ రేట్ 119.35గా నమోదైంది. మరింత ఆందోళనకరంగా, 11 ఇన్నింగ్స్‌లలో అతను 10 రన్స్‌కు దిగువనే స్కోర్ చేశారు, ఇది అతని ఆక్రమణాత్మక శైలికి విరుద్ధంగా ఉంది. ఈ గణాంకాలు, టీ20లో అతని మాజీ రికార్డులతో పోలిస్తే, పెద్ద గ్యాప్‌ను సూచిస్తున్నాయి, దీనిపై ఫ్యాన్స్ మరియు నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవలి సౌత్ ఆఫ్రికా పర్యటనలో మొదటి టీ20 మ్యాచ్‌లో కూడా సూర్యకుమార్ 12 రన్స్‌కే ఆడి బయటపడ్డారు, ఇది అతని ఫార్మ్ సంక్షోభాన్ని మరింత లైట్‌లో పెట్టింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు విజయం సాధించినప్పటికీ, కెప్టెన్‌గా అతని బాధ్యతలు బ్యాటింగ్‌పై ప్రభావం చూపుతున్నాయని అభిప్రాయపడ్డారు కొందరు. మ్యాచ్ తర్వాత అతను మీడియాకు మాట్లాడుతూ, ''నా ఫార్మ్ తిరిగేందుకు ప్రయత్నిస్తున్నాను'' అని చెప్పారు. అయితే, ఈ విఫలతలు జట్టు బ్యాలెన్స్‌పై కూడా ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. క్రికెట్ విశ్లేషకులు మరియు మాజీ ఆటగాడులు, సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ ఫెయిల్యూర్‌కు కెప్టెన్సీ ఒత్తిడి ప్రధాన కారణమని వాదిస్తున్నారు. ''నాయకత్వ బాధ్యతలు అతని సహజమైన ఆటను ఆపివేస్తున్నాయి'' అంటూ హర్షా భోగ్లే వంటి వారు వ్యాఖ్యానించారు. ఈ అభిప్రాయాలు టీ20 వరల్డ్ కప్‌కు ముందు భారత జట్టు ఎంపికలపై కూడా ప్రభావం చూపవచ్చు. అయితే, సూర్యకుమార్ తన ఫార్మ్‌ను తిరిగి పొందడానికి ట్రైనింగ్‌లో ప్రత్యేకంగా శ్రద్ధ చూపుతున్నారని సమాచారం, దీని ద్వారా అతను త్వరలోనే తిరిగి రాణించవచ్చని ఆశలు వ్యక్తమవుతున్నాయి.

ఒక చిన్న లోపం, ఓడిపోవడానికి కారణం

సౌతాఫ్రికా టీ20 కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్ వ్యాఖ్యల ప్రకారం, బ్యాటింగ్ విఫలమవడం వారి ఘోర ఓటమికి ప్రధాన కారణమని అన్నారు. బౌలింగ్, ఫీల్డింగ్‌లో మంచి ప్రదర్శన చూపినప్పటికీ, బ్యాటింగ్‌లో స్థాయికి తగ్గుగా ఆడలేకపోవడం వారి నష్టాన్ని తీరుస్తుందని అంగీకరించారు.కటక్ వేదికలో మంగళవారం జరిగిన తొలి టీ20లో భారత్ 101 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను చిత్తు చేసింది. 176 పరుగుల లక్ష్యాన్ని 74 పరుగుల్లోనే సౌతాఫ్రికా కోల్పోయింది.మార్క్‌రమ్ మాట్లాడుతూ, 'మేము బౌలింగ్, ఫీల్డింగ్‌లో బాగా ఆడినప్పటికీ, బ్యాటింగ్‌లో స్థిరంగా ప్రదర్శించలేకపోయాం. మ్యాచ్ ప్రారంభంలో మెరుగ్గా ఆరంభించాము. లక్ష్యాన్ని సాధించామని భావించాం, కానీ బ్యాటింగ్‌లో రాణించలేకపోవడం మా ఓటమికి కారణమైంది' అన్నారు.అతను జోడించారు, 'టీవీ20 ఫార్మాట్‌లో ఒక మ్యాచ్‌లో పరిస్థితులు మలుపు తిప్పడం సర్వసాధారణం. అయితే తొలి మ్యాచ్‌లోనే ఇలా జరగడం నిరాశ కలిగిస్తుంది. ఈ మ్యాచ్ మరిచి, వచ్చే మ్యాచ్‌లో ఫోకస్ పెట్టాలి. రెండు రోజుల్లోనే మాకు మరో మ్యాచ్ ఉంది, పిచ్ స్టిక్కీగా ఉంది. 175 పరుగుల లక్ష్యాన్ని మేము ఛేదించాల్సి ఉంది, కానీ బ్యాటింగ్‌లో స్థిరత్వం చూపలేకపోయాం.'మార్క్‌రమ్ మాట్లాడుతూ, 'ఈ రోజుల్లో భాగస్వామ్యాలు సులభంగా నెలకొనడం, వికెట్లు కోల్పోకుండా ఉండడం, స్థిరమైన ఆడకం, మూమెంటమ్ నిలిపివేయడం వంటి అంశాలు ఓటమికి దారితీశాయి. తప్పిదాలపై మేం చర్చిస్తాము, కానీ ఎక్కువగా ఆలోచించాల్సిన అవసరం లేదు' అని తెలిపారు.మ్యాచ్‌లో ముందు బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 175 పరుగులు చేసింది. హార్దిక్ పాండ్యా 28 బంతుల్లో 59 నాటౌటు రన్‌లతో, 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో ప్రదర్శన చూపాడు. సౌతాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడి 3/31, లుతో సిపమ్లా 2/38 వికెట్లు తీశారు.సౌతాఫ్రికా బ్యాటింగ్ పరంగా 12.3 ఓవర్లలో 74 పరుగుల్లోనే కుప్పకూలింది. డెవాల్డ్ బ్రెవిస్ 14 బంతుల్లో 22 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 2/14, జస్ప్రీత్ బుమ్రా 2/17, వరుణ్ చక్రవర్తి 2/19, అక్షర్ పటేల్ 2/7 వికెట్లు పడగొట్టారు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే కూడా ఒక్కొక్క వికెట్ పొందారు.



ఐఎస్ఎల్‌కు నిధులివ్వలేం..

లీగ్ నడిపే బాధ్యత మాది కాదు: ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)ను కాపాడేందుకు ప్రభుత్వం నిధులు సమకూరుస్తుందనే వార్తల్లో ఏమాత్రం నిజంలేదని క్రీడాశాఖ వర్గాలు చెప్పున్నాయి. ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఏఐఎఫ్ఎఫ్)తోపాటు క్లబ్ ఓనర్లను ఆదుకునేందుకు.. ఐఎస్ఎల్ కోసం కేంద్ర క్రీడాశాఖ కొంత నిధులు సమకూరుస్తుందంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ వర్గాలు ఈ స్పష్టతనిచ్చాయి. అయితే ఐఎస్ఎల్, సెకండ్ టైర్ ఐ-లీగ్ రెండూ ఈ సీజన్లో జరుగుతాయని వెల్లడించిన క్రీడాశాఖ.. దానికోసం ప్రభుత్వ నిధులను కేటాయించడం జరగదని తేల్చిచెప్పింది. 'నిధులు, లీగ్ నిర్వహణలో క్రీడాశాఖ ఎలాంటి సాయం చేయలేదు. ఇదంతా లీగ్ యాజమాన్యమే చూసుకోవాలి' అని క్రీడాశాఖ స్పష్టంచేసింది. లీగ్ కోసం కొత్త స్పాన్సర్‌షిప్ డీల్ లభించే వరకు.. ఫ్రాంచైజీలే లీగ్ కోసం నిధులు సమకూర్చాలని ప్రభుత్వ సలహా ఇచ్చింది.

బుమ్రా.. క్రికెట్ చరిత్రలో కొత్త మైలురాయి

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా క్రికెట్ చరిత్రలో మరో రికార్డ్ సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో 100 వికెట్లు సాధిస్తూ, మూడు ఫార్మాట్లలో 100 వికెట్లు సంపాదించిన తొలి భారత బౌలర్‌గా నిలిచ

ఆ ఆసక్తి.. హద్దులు దాటితే?

ఓటీటీ ఫ్లాట్‌ఫామ్ జీ5 మరోసారి తనదైన శైలిలో విలక్షణమైన తెలుగు ఒరిజినల్ సిరీస్ 'నయనం'తో అలరించనుంది. వరుణ్ సందేశ్, ప్రియాంక జైన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్‌లో అలీ రెజా, ఉత్తేజ్, రేఖా నిరోషా తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ ఒరిజినల్ జీ5లో ఈనెల 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ సీట్ ఎడ్జ్ సైకో థ్రిల్లర్‌ను స్వాతి ప్రకాశ్ డైరెక్ట్ చేశారు. మంగళవారం 'నయనం' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. ఈ వేడుకలో మ్యూజిక్ డైరెక్టర్ అజరు అరసాడ, ఎడిటర్ వెంకట కృష్ణ, సినిమాటోగ్రాఫర్ షోయబ్ సిద్దికీ, అలీ రెజా, డైరెక్టర్ రాజేష్, డైరెక్టర్ శేఖర్, జీ 5 తెలుగు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జయంత్ రాఘవన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ విద్యాసాగర్, జీ5 తెలుగు ఒరిజినల్ కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ సాయితేజ, జీ 5 చీఫ్ కంటెంట్ ఆఫీసర్, బిజినెస్ హెడ్ అనూరాధ, ప్రియాంక జైన్, వితికా శేరు తదితరులు పాల్గొన్నారు. నిర్మాత రజినీ తాళ్లూరి మాట్లాడుతూ,'లాస్ట్ ఇయర్ ఇదే టైమ్‌కి 'వికటకవి' రిలీజైంది. బ్లాక్‌బస్టరైంది. జీ5తో కలసి చేస్తోన్న మూడో ప్రాజెక్ట్ ఇది. మంచి కంటెంట్‌తో మరోసారి ప్రేక్షకుల ముందుకొస్తున్నాం' అని అన్నారు. 'పది మందిలో ఎడెనిమిది మంది పక్కవారి లైఫ్‌లో ఏం జరుగుతోంది అని తెలుసుకోవాలనే కుతూహలం ఉంటుంది. అలాంటి క్యూరియాసిటీ పీక్స్‌లో ఉంటే ఏం జరుగుతుందనేదే ఈ సిరీస్' అని డైరెక్టర్ స్వాతి ప్రకాష్ చెప్పారు. వరుణ్ సందేశ్ మాట్లాడుతూ,''శేఖర్ ఈ స్టోరీ గురించి చెప్పారు. స్వాతి, సాధిక ఇచ్చిన నరేషన్ వినగానే షాకింగ్‌లో ఉండిపోయాను. ఏం ఆలోచించకుండా ఎలాగైనా నయన్ క్యారెక్టర్ చేయాలని డిసైడ్ అయిపోయాను. జీ5 టీమ్ ఇలాంటి ఓ వండర్ఫుల్ ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తుండటం గొప్ప విషయం. ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్ రామ్, రజినీకి థ్యాంక్స్' అని తెలిపారు.

'నారి నారి నడుమ మురారి'.. రిలీజ్‌కు డిఫరెంట్ ప్లాన్

చార్మింగ్ స్టార్ శర్వా ఫీల్ గుడ్ ఎంటర్‌టైన్మెంట్ మూవీ 'నారి నారి నడుమ మురారి' సంక్రాంతి బరిలో నిలవనుంది. 'సామజ వరగమన'తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న రామ్ యిటింగ్ అప్‌డేట్ ఇచ్చారు. సినిమాను ఈ సంక్రాంతికి జనవరి 14న విడుదల చేయనున్నామని.. ప్రీమియర్ షో సమయం సాయంత్రం 5:49 గంటలకు ఉంటుందని మేకర్స్ ప్రకటించారు. సాధారణంగా సినిమాలు ఉదయం లేదా తెల్లవారుజామున షోలతో ప్రారంభమవుతాయి. కానీ మొదటిసారిగా ఈ సినిమా సాయంత్రం రిలీజ్‌ని ఎంచుకుంటోంది. ముహూర్తం ఇంత త్వరగా ఖరారు కావడం టీమ్ ఖచ్చితమైన ప్లానింగ్‌ను తెలియజేస్తోంది. అంతేకాదు హీరో శర్వా గత సంక్రాంతి బ్లాక్‌బస్టర్‌లు 'శతమానం భవతి', 'ఎక్స్‌ప్రెస్ రాజా' కూడా జనవరి 14న విడుదలయ్యాయి. బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాయి. సెలవుల సీజన్‌లో తీవ్రమైన పోటీ ఉన్నందున ఈ పండుగ సందర్భంగా రిలీజ్ కాస్త ఆలస్యంగా రావడం సినిమాకు బెనిఫిట్ కానుందని అంటున్నారు విశ్లేషకులు.

సరదాగా సాగే సిరీస్

అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ సినిమాను అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఏకే ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు.సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటించిన సినిమాకు సంబంధించిన ప్రతి ప్రమోషనల్ మెటీరియల్ ప్రేక్షకులలో బజ్ క్రియేట్ చేసింది. ఈ క్రమంలోనే మూవీ రిలీజ్ గురించి మేకర్స్ ఎగ్జ ప్రధాన పాత్రల్లో నటించిన ఆహా సీజన్ 2 ఈ అవుతోంది. ఎస్ కేఎన్ హరిస్తు వారం ఈషా రెబ్బా, సత్య, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు పాత్రల్లో నటించిన ఓటీటీలో నెల 12వ ఈ న్నారు. 'సీజన్ ఆ వెబ్ సిరీస్ 'త్రీ రోజెస్'. సూపర్ హిట్ అయిన ఈ సిరీస్ తేదీ నుంచి స్ట్రీమింగ్‌కు రెడీ సిరీస్‌ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై నిర్మించగా, డైరెక్టర్ మారుతి షో రన్నర్‌గా వ్యవ కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. మంగళ హీరోయిన్ ఈషా రెబ్బా మీడియాతో మాట్లాడుతూ, 2లో నేను కంటిన్యూ కావడం హ్యాపీగా ఉంది. సీజన్ 1లో ఫీమేల్ క్యారె క్టర్స్‌కు వేర్వేరు సీన్స్ ఉంటా యి. ఈ సీజన్ 2లో క్యారెక్టర్స్ అన్నింటికి కలిపి కాంబినేషన్ సీన్స్ ఉంటాయి. నేను, రాశీ, కుషిత మూడు కీ రోల్స్ చేశాం. రాశీ ఫైర్ బ్రాండ్‌లా ఉంటుంది. కుషిత చిన్న పిల్ల లా అల్లరి చేసేది. వీళ్లిద్దరితో కలిసి నటించడం ఎంజారు చేశాను. ఈ సిరీస్‌లో గ్లామర్ డోస్ పెంచలేదు. యూత్, ఫ్యామిలీ అంతా కలిసి సిరీస్ చూడొచ్చు. సీజన్ 2లో మొత్తం 6 ఎపిసోడ్స్ ఉంటాయి. ఒక్కో ఎపిసోడ్ 30 నిమిషాల నిడివితో సాగుతుంది. సీజన్ 3కి లీడ్ ఇస్తూ సీజన్ 2 కంప్లీట్ అవుతుంది. నేను హర్ష చేసిన సీన్స్ అంత వైరల్ అవుతాయని మేము సీజన్ 1 చేసేప్పుడు అనుకోలేదు. జీరో ఎక్స్ పెక్టేషన్స్‌తో నటించాం. సీజన్ 1లో మా పెయిర్‌కు వచ్చిన రెస్పాన్స్‌తో సీజన్ 2లో ఇంకా బాగా కాన్ఫిడెంట్‌గా చేశాం. ఈ వెబ్ సిరీస్ మా కెరీర్‌లో ఒక స్పెషల్ ప్రాజెక్ట్‌గా మిగిలిపోతుంది' అని తెలిపారు.

ఒంట్లో వణుకు పుట్టిస్తున్న డ్రైవ్ ట్రైలర్

ఆది పినిశెట్టి హీరోగా నటిస్తున్న థ్రిల్లర్ మూవీ 'డ్రైవ్'. మడోన్నా సెబాస్టియన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. భవ్య క్రియేషన్స్ బ్యానర్‌పై వి. ఆనంద్ ప్రసాద్

నిర్మించారు. జెనూస్ మొహమద్ దర్శకత్వం వహించిన సినిమాను ఈ నెల 12న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్. ప్రజా మీడియా కార్పొరేషన్ సౌతిండియాలో పేరున్న మీడియా సంస్థ. ఈ సంస్థ అధిపతి జే. తన ఫియాన్సితో కలిసి లండన్‌లో స్థిరపడేందుకు సిద్ధమవుతుంటాడు. ఇంతలో అతని సంస్థ అకౌంట్స్ ఓ హ్యాకర్ హ్యాక్ చేస్తాడు. జే ప్రతి మూవ్మెంట్ గమనిస్తూ అతన్ని చంపేస్తానని బెదిరిస్తుంటాడు. ప్రజా మీడియా కార్పొరేషన్‌కు సంబంధించిన ప్రతి విషయాన్ని ఆన్‌లైన్‌లో పెడుతూ..ఆ సంస్థ పరువు, గౌరవాన్ని రోడ్డున పడేస్తాడు. తన పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌తో ఆడుకుంటున్న ఆ హ్యాకర్ ఆట కట్టించేందుకు సిద్ధమవుతాడు జే. ఆ హ్యాకర్ ఎవరు? జే అతన్ని పట్టుకున్నాడా లేదా? అనేది ట్రైలర్‌లో ఆసక్తికరంగా చూపించారు. యాక్షన్, ఎమోషన్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో 'డ్రైవ్' మూవీ ట్రైలర్ ఆకట్టుకోగా.. మూవీ కచ్చితంగా సూపర్ హిట్ అవుతుందని ఆశిస్తున్నారు మేకర్స్.

హిమాలయాలంత స్వచ్ఛమైన సినిమా 'ఓహ్'

జీవిత బడుగు సమర్పణలో ఏకారి ఫిల్మ్స్ పతాకంపై రఘు రామ్ హీరోగా, శృతి శెట్టి, నైనా పాశక్ హీరోయిన్స్‌గా నటిస్తున్న చిత్రం 'ఓహ్'. ఇదివరకే పలు చిత్రాలకి దర్శకత్వం వహించిన సత్యనారాయణ ఏకారి స్వీయ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.కాశ్మీర్, కులుమునాలి, ఆగ్రా, ఢిల్లీ, గోవా, హైదరాబాద్, వరంగల్‌లోని అందమైన ప్రదేశాలలో షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈ నెల 19న విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా మాట్లాడిన మేకర్స్.. 'ఓహ్' మూవీని అద్భుతమైన క్వాలిటీతో ప్రేక్షకులకు అందిస్తున్నామని చెప్పారు. క్రోమో ఫోబియాను పాయింట్‌గా తీసుకొని ఈ చిత్రాన్ని రూపొందించామన్నారు. సిల్వర్ స్క్రీన్ మీద ఇంత వరకు రానటువంటి అందమైన ప్రేమ కావ్యంతో ఈ చిత్రం వస్తుందన్నాడు హీరో రఘు రామ్. తన మొదటి చిత్రం కథ కోసం ఎంతో రీసెర్చ్ చేసి ఈ అద్భుతమైన కథ కథనం మాటలు రాశానని.. మీ అందరిచే ఓహ్ ఓహ్ అనిపిస్తానని ధీమా వ్యక్తం చేశాడు. సాక్షాత్ ఆ పరమశివుడు కొలువై ఉన్న హిమాలయాలు అంతా స్వచ్ఛమైనది ఈ చిత్రమని తెలిపాడు.

సినిమా

మహేష్ బాబు స్టార్ హీరో అని నాకు తెలీదు



ప్రిన్స్ మహేష్ బాబు.. అగ్ర హీరోగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. సూపర్ స్టార్ కృష్ణ వారసత్వాన్ని అందిపుచ్చుకొని ఇండస్ట్రీలో అడుగుపెట్టిన మహేష్ బాబు, తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాడు. లవ్, ఫ్యామిలీ, యాక్షన్, కామెడీ ఇలా అన్ని కథలు చేసి, తెలుగుపేక్షకులకు బాగా దగ్గరయ్యారు మహేష్ బాబు. ముఖ్యంగా మహేష్ బాబు సినిమాలంటే అమ్మాయిలు పడి చచ్చిపోతారు. ఇప్పటికీ అతని హవా ఇండస్ట్రీలో కొనసాగుతోంది. ఇప్పుడు వారణాసితో సరికొత్త చరిత్ర సృష్టించబోతున్నాడు మమేష్. అయితే అలాంటి అగ్ర హీరో ప్రిన్స్ మహేష్ బాబు పై బాలీవుడ్ హీరోయిన్ కృతి సనన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎన్నో బాలీవుడ్ సినిమాలు నేను చూశాను..కానీ మహేష్ బాబు ఇంత పెద్ద స్టార్ హీరో అని తనకు తెలియదంటూ బాంబు పేల్చారు. మహేష్ బాబు, కృతి సనన్ కాంబినేషన్ లో 1 – నేనొక్కడినే సినిమా వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో మహేష్ బాబు హీరోగా చేయగా కృతిసనన్ హీరోయిన్ గా నటించారు. ఈ మూవీకి సుకుమార్ దర్శకత్వం వహించారు. 2014 సమయంలో రిలీజ్ అయిన ఈ సినిమా పెద్దగా జనాలను ఆకట్టుకోలేదు. అయితే ఈ సినిమా చేసేటప్పుడు మహేష్ బాబు పెద్ద స్టార్ హీరో అని తనకు తెలియదంటూ తాజాగా కృతి సనన్ వెల్లడించారు. కానీ ఆ సినిమా చేస్తున్న నేపథ్యంలో ఇతర నటీనటుల ద్వారా అతని క్రేజ్ తెలుసుకున్నట్లు వివరించారు. ఆ తర్వాత మహేష్ బాబు క్రేజ్ ఏంటో తనకు పూర్తిగా అర్థమైందని వ్యాఖ్యానించారు.

చాంపియన్ నుంచి మరో సాంగ్

క్రియేట్ చేసింది.జీ స్టూడియోస్ సమర్పణ లో ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్‌స్‌తో కలిసి నిర్మిస్తున్నఈ చిత్రంలో రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. నందమూరి కళ్యాణ్ చక్రవర్తి, అర్చన కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే ప్రమోషన్స్ స్టార్ట్ కాగా మేకర్స్ సెకండ్ సింగిల్ 'సల్లంగుండాలే' రిలీజ్ చేశారు. వివాహానికి ముందు వధువు నిశ్శబ్దంగా కూర్చుని..తన ఇల్లు, గ్రామాన్ని విడిచిపెట్టాలనే ఆలోచనతో బాధపడుతోంది. తండ్రి ఆమెను ఓదార్చడానికి వస్తాడు. అక్కడే పాట ప్రారంభమవుతుంది. ఆమె సంతోషంగా, ప్రశాంతంగా ఉండాలని అతను ఆశీర్వదించడం.. ప్రతి కుటుంబ సభ్యుడు వివాహానికి అందిస్తున్న బహుమతుల గురించి మాట్లాడే విధానం సాంప్రదాయ వేడుక సారాంశాన్ని అందంగా చూపించింది. అప్పగింతల సమయంలో భావోద్వేగాలు అందరికి కనెక్ట్ అయ్యాయి. మిక్కీ జె మేయర్ తన మ్యూజిక్‌తో మ్యాజిక్ క్రియేట్ చేయగా.. చంద్రబోస్ సాహిత్యం.. గాయకులు రితేష్ జి రావు, మనీషా ఈరబత్తిని వోకల్స్ ఈ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. బృందా గోపాల్ మాస్టర్ కొరియోగ్రఫీ పర్ఫెక్ట్‌గా వుంది.

కొత్త లవ్ స్టోరీతో వస్తోన్న హీరో నితిన్

టాలీవుడ్ స్టార్ హీరో నితిన్ గురించి తెలియని వారు ఉండరు. జయం, దిల్ లాంటి సినిమాలతో సక్సెస్ అందుకున్న హీరో నితిన్, రాజమౌళితో సై లాంటి సినిమాలు కూడా చేశారు. ఇక మధ్యలో గుండెజారి గల్లంతయిందే, ఇష్క్ , భీష్మ లాంటి సినిమాలతో మెరిసి, మళ్లీ డిజాస్టర్ హీరోగా మారిపోయాడు. ఎన్ని ప్రయోగాలు చేసిన హీరో నితిన్ సక్సెస్ అందుకోవడం లేదు. మొన్నటికి మొన్న తమ్ముడు, రాబిన్ హుడ్ లాంటి సినిమాలు చేసినప్పటికీ జనాలను ఆకట్టుకోలేకపోయాడు నితిన్. ఇక అటు జబర్దస్త్ వేణు దర్శకత్వంలో ఎల్లమ్మ ప్రాజెక్టులో ఛాన్స్ వస్తే వదులుకున్నాడట. త్వరలో లిటిల్ హార్ట్స్ దర్శకుడితో ఓ సినిమా కూడా చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇంతలో నితిన్ వద్దకు మరో లవ్ స్టోరీ వచ్చినట్లు ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. కొత్త లేడీ డైరెక్టర్ నీరజ కోన దర్శకత్వంలో నితిన్ సినిమా చేయబోతున్నాడట. ఈ మూవీ కంప్లీట్ గా లవ్ స్టోరీ అని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. నీరజ కోన ఇప్పటికే తెలుసు కదా అనే సినిమాతో మంచి మార్క్ వేసుకున్నారు. ఇప్పుడు నితిన్ తో ప్రయోగం చేయబోతున్నారు నీరజ కోన. మరి ఈ సినిమాతో అయినా హీరో నితిన్ హిట్ బాట పడతాడా? లేదా ? చూడాలి.

నిబంధనలు జనజీవితాలకు భారంగా కాకూడదు

కేంద్ర మంత్రులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ కీలక సందేశమిచ్చారు. చట్టాలు, నియమ నిబంధనలు అనేవి జన జీవితాలను సులభతరం చేసేలా ఉండేలా తప్ప, వారిపై భారంగా మారకూడదని మంత్రులకు ప్రధాని హితవు పలికారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నూతన మార్గదర్శకాల కారణంగా ఇండిగో ఎయిర్ లైన్స్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో ప్రధాని మోదీ చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

బుధవారం దిల్లీలో జరిగిన అధికార ఎన్‌డీఏ కూటమి ఎంపీల సమావేశంలో ప్రధానమంత్రి మోదీ ఈమేరకు సందేశాన్ని ఇచ్చారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి రాకుండా చూడాలని ఎంపీలు, మంత్రులకు ప్రధాని సూచించారని తెలిపారు. మంచి నియమ నిబంధనలు అనేవి వ్యవస్థలను మెరుగుపర్చేలా ఉండాలే తప్ప, ప్రజలను వేధించేలా ఉండకూడదని ప్రధాని తేల్చి చెప్పారని రిజిజు పేర్కొన్నారు. అనవసరంగా సాధారణ పౌరులకు ఇబ్బందిని, అసౌకర్యాన్ని కలిగించే చట్టాలు కానీ, నియమ నిబంధనలు కానీ లేకుండా చూడాలని కేంద్ర మంత్రులకు ప్రధాని సూచించారని తెలిపారు. ప్రభుత్వ రూల్స్ వల్ల ప్రజలకు సౌకర్యం కలగాలనే అభిప్రాయాన్ని నరేంద్రమోదీ వ్యక్తం చేశారన్నారు.

షోకాజ్ నోటీసులకు బదులిస్తూ ఇండిగో లేఖ

విమాన పైలట్ల పనిగంటలపై పరిమితులను విధిస్తూ గత సంవత్సరం కొన్ని నూతన మార్గదర్శకాలను డీజీసీఏ జారీ

చేసింది. ఈ మార్గదర్శకాలను అమల్లోకి తెచ్చేందుకు అన్ని విమానయాన సంస్థలకు నిర్దిష్ట గడువును ఇచ్చింది. అయితే ఈ గడువులోగా మార్గదర్శకాల మేరకు సంస్థాగత ఏర్పాట్లను ఇండిగో ఎయిర్ లైన్స్ చేసుకోలేకపోయింది. ఈనేపథ్యంలో గత వారం రోజుల వ్యవధిలో ప్రతిరోజు వందలాది విమానాలను ఇండిగో రద్దు చేసుకుంది. ఫలితంగా దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దీనిపై ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్, సీఓఓ ఇసిడ్రె పోర్క్వెరస్‌లకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన డీజీసీఏ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా ఇండిగో విమాన సర్వీసులు ఎందుకు రద్దు అవుతున్నాయి అనే దానిపై వివరణ ఇవ్వమని ఆ నోటీసుల్లో కోరారు. దీనికి బదులిస్తూ సోమవారం రోజు కేంద్ర ప్రభుత్వానికి ఇండిగో ఓ లేఖను పంపింది. ఇందులో పలు కీలకమైన అంశాలను ప్రస్తావించినట్లు సమాచారం. దీనిపై చర్చించి, ఇండిగో సంక్షోభానికి త్వరితగతిన ఒక పరిష్కారాన్ని కనుగొనేందుకు తాజాగా మంగళవారం రోజు అత్యున్నత స్థాయి సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహించనుంది. ఇందులో కేంద్ర పౌర విమానయాన శాఖ, విమానయాన సంస్థలు, డీజీసీఏ, ఇతర అనుబంధ విభాగాల సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు.

ఇండిగోకు డీజీసీఏ కఠిన ఆదేశాలు

మరోవైపు ఇండిగోకు డీజీసీఏ కీలక ఆదేశాలు జారీ చేసింది. సకాలంలో విమాన సర్వీసులను అందించడంలో విఫలమైనందున, విమాన సర్వీసుల సంఖ్యను 5 శాతం మేర తగ్గించాలని ఇండిగోకు నిర్దేశించింది. విమానయాన సేవల అన్ని విభాగాల్లో సర్వీసులు సకాలంలో అందుబాటులో ఉండేలా సమీక్షించుకోవాలని, తగిన ఏర్పాట్లు తీసుకోవాలని సూచించింది. ఒక రూట్‌లో ఒకే విమానంతో విమాన సర్వీసులను నడిపే పద్ధతిని ఆపాలని ఇండిగోను డీజీసీఏ హెచ్చరించింది. విమాన సర్వీసుల రద్దుకు దారితీసే పద్ధతులను పాటించడాన్ని ఆపాల్సిందే అని తేల్చి చెప్పింది. విమాన సర్వీసుల రివైజ్డ్ షెడ్యూళ్ల సమాచారాన్ని గురువారం సాయంత్రం 5 గంటల్లోగా తమకు సమర్పించాలని ఇండిగోను కోరింది. మొత్తంమీద ఇండిగో సంక్షోభం గురించి నేరుగా ప్రస్తావించకుండానే, ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. ప్రధాని సూచన మేరకు విమానయాన రంగానికి సంబంధించిన నిబంధనలను సరళతరం చేస్తూ ఏదైనా నిర్ణయం వెలువడుతుందా ? లేదా ? అనేది వేచిచూడాలి.

'ఈసీ'ని కేంద్రం కబ్జా చేసింది

ఎన్నికల కమిషన్ (ఈసీ)ను కేంద్రం కబ్జా చేసిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓట్ల చోరీకి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని చెప్పారు. ఆరెస్సెస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదన్నారు. దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సంస్కరణల అంశంపై లోక్‌సభలో ఆయన ప్రసంగిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో వివరించారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రానికి మూడు ప్రశ్నలు వేశారు.

ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా?

సర్ ప్రక్రియపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న సమయంలో.. ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఈసీ నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా? నరేంద్ర మోదీ షెడ్యూల్‌కు అనుగుణంగానే ఈసీ ఎన్నికలు! నిజాలు మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. దేశంలోని వ్యవస్థలన్నింటిపైనా ఆధిపత్యం చెలాయిస్తోందని మండిపడ్డారు. మహాత్మా

గాంధీ హత్య తర్వాత దేశంలోని సంస్థాగత చట్టాన్ని స్వాధీనం చేసుకునే ప్రాజెక్ట్?ను ఆరెస్సెస్ చేపట్టిందని రాహుల్ అన్నారు. ఆరెస్సెస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదన్న రాహుల్, సమానత్వ భారతం కోసం తపించిన జాతిపితను హత్య చేశారని వ్యాఖ్యానించారు. దేశంలోని వైవిధ్యాన్ని ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందన్నారు. ఆర్ఎస్ఎస్‌కు నచ్చని నిజాలను క్రమానుగతంగా ప్రజలకు దూరం చేస్తున్నారని రాహుల్ ఆందోళన వ్యక్తంచేశారు. ఆర్ఎస్ఎస్ ఒక్కొక్కటిగా అన్ని వ్యవస్థలను కబ్జా చేస్తోందన్నారు. దేశంలోని వ్యవస్థలన్నిటిపైనా ఆధిపత్యం చూపిస్తోందని విమర్శించారు.

150 కోట్ల ప్రజలతో కుట్టిన వస్త్రమే భారత్?

ఈసీ, ఈడీ, సీబీఐ వంటి స్వతంత్ర సంస్థలను కేంద్రం కబ్జా చేసిందని వ్యాఖ్యానించారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్‌కు అనుగుణంగానే ఈసీ ఎన్నికలను నిర్వహిస్తోందని మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ గెలిచిన అన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలోని అవకతవకలను బయటపెట్టామని రాహుల్ గాంధీ చెప్పారు. వారి స్వార్థం కోసం ఎన్నికల కమిషనర్లకు రక్షణ కల్పించేలా కేంద్రం చట్టాలను తీసుకొచ్చిందని ధ్వజమెత్తారు. పోలింగ్ తర్వాత 45 రోజులకు సీసీ ఫుటేజీ ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఓట్ల చోరీకి సంబంధిచిన ఆధారాలన్నీ ప్రజల ముందుకు తీసుకువచ్చినప్పటికీ ఇప్పటి వరకు వాటిపై ఈసీ తమకు సమాధానం ఇవ్వలేదని పేర్కొన్నారు. హరియాణా ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన మోడల్‌కు 23 ఓట్లు ఉన్న అంశాన్ని ఆయన మళ్లీ గుర్తు చేశారు. మన దేశం 150 కోట్ల ప్రజలతో కుట్టిన వస్త్రమన్న రాహుల్, దాన్ని ఓట్లతో కలిపి అల్లారని చెప్పుకొచ్చారు. ఓట్ల చోరీకి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య నాశనం కోసం ఈసీని బీజేపీ వాడుకుంటోందని, పథకం ప్రకారమే ఈసీ ఎంపిక ప్యానల్ నుంచి సీజేఐను తొలగించారని వివరించారు.

అమిత్ షా వర్సెస్ ఖర్గే

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో జరిగిన ప్రత్యేక చర్చలో వందే మాతరం గీతం ప్రాముఖ్యాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రత్యేకంగా వివరిస్తూ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ గీతం 150 ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని జరిగిన చర్చపై కొన్ని పార్టీలు వ్యక్తం చేసిన అనుమానాలకు సమాధానాలిచ్చారు. అప్పట్లో వందేమాతరం పాడిన వారిని ఇందిరా గాంధీ జైలులో పెట్టారని అమిత్ షా ఆరోపించారు.

వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాదు!

వందే మాతరం భారతీయుల దేశభక్తి భావనకు ప్రతీక, జాతీయ సంస్కృతి, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించే అమర సృజన అని అమిత్ షా తెలిపారు. ప్రత్యేక చర్చను బంగాల్ అసెంబ్లీ ఎన్నికలతో అనుసంధానం చేయడం తప్పని స్పష్టం చేశారు. బంకిం చంద్ర చట్టోపాధ్యాయ బంగాల్‌కు చెందినవారు అయినా, వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాలేదని చెప్పారు. మొత్తం దేశాన్ని, విదేశాల్లోని స్వాతంత్ర్య సమరయోధులను కూడా ప్రేరేపించిందని పేర్కొన్నారు. "ఈ రోజు కూడా సరిహద్దుల్లో దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసే సైనికుల చివరి మాట వందే మాతరమే" అని అమిత్ షా అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవం పెంపొందేలా యువతకు, రాబోయే తరాలకు దీని చరిత్రను, భావజాలాన్ని అవగాహన చేయడం కీలకమని తెలిపారు. వందే మాతరం స్ఫూర్తి 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గదర్శకం అవుతుందని అన్నారు.

ప్రతిపక్ష విమర్శలకు సమాధానం

ఈ చర్చను బంగాల్ ఎన్నికలతో అనుసంధానిస్తున్న ప్రతిపక్షాలపై స్పందిస్తూ, "ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు తమ ఆలోచనను మరోసారి పునరాలోచించాలి. దేశభక్తిని రాజకీయ కళ్లజోడుతో చూడకూడదు" అని షా తీవ్రంగా విమర్శించారు. వందే మాతరం గీతం స్ఫూర్తి గతంలో అందించిన శక్తి భవిష్యత్తులో కూడా భారత అభివృద్ధికి దారితీస్తుందని అన్నారు.

బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు: ఖర్గే విమర్శలు

ఆ తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికర్జున ఖర్గే ప్రభుత్వం, ముఖ్యంగా బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "1921లో మహాత్మా గాంధీజీ

సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించగా, వేలాది మంది కాంగ్రెస్ స్వాతంత్ర్య సమర వీరులు వందే మాతరం నినాదాలు చేస్తూ జైళ్లకు వెళ్లారు. కానీ అప్పటి మీ సిద్ధాంత పూర్వీకులు ఎక్కడ ఉన్నారు? వారు బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు. మీ చరిత్ర అదే" అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీ తరచూ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని, అమిత్ షా కూడా అదే ధోరణిని అనుసరిస్తున్నారని ఆయన అన్నారు.

లోక్‌సభలో 12 గంటలపాటు సాగిన చర్చ

వందే మాతరం 150 ఏళ్ల ప్రయాణంపై లోక్‌సభలో సోమవారం జరిగిన ప్రత్యేక చర్చ దాదాపు 12 గంటలు కొనసాగింది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని గీతం స్వాతంత్ర్య సమరంలో పోషించిన పాత్రను వివరించారు. బీజేపీ, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం విమర్శలు చేసుకున్నప్పటికీ, గీతం దేశ చరిత్రలో ఉన్న ప్రాముఖ్యంపై అంగీకారం వ్యక్తమైంది.

వందే మాతరంఏ150 ఏళ్ల ప్రయాణం

1875 నవంబర్ 7న బంకిం చంద్ర చట్టోపాధ్యాయ గారు బంగదర్శన్ పత్రికలో వందే మాతరంను మొదట ప్రచురించారు. అనంతరం 1882లో ఆయన రచించిన ఆనందమఠంలో ఈ గీతాన్ని చేర్చారు. రవీంద్రనాథ్ ఠాగూర్ దీనికి స్వరపరిచారు. స్వాతంత్ర్య సమరంలో వందే మాతరం ఒక నినాదంగా, దేశాన్ని ఏకం చేసిన శక్తిగా నిలిచింది. 2024 నవంబర్ 7న 150వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు జరిగాయి.

18వ లోక్‌సభ 6వ సెషన్, రాజ్యసభ 269వ సెషన్‌లు డిసెంబర్ 1న ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 19తో ముగియున్నాయి. ఈ నేపథ్యంలో వందే మాతరం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రత్యేక చర్చలు జరిగాయి. దేశభక్తి భావనను పునరుద్ధరించేలా పార్లమెంటు వేదికగా జరిగిన ఈ చర్చ దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది.

సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు

న్యూ డిల్లీ : కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు ఇచ్చింది 1983లో భారత పౌరసత్వం పొందడానికి మూడేండ్ల ముందే అంటే 1980 లో సోనియా గాంధీ ఓటు హక్కు పొందారని మోసం, ఫోర్జరీ ద్వారా ఓటు హక్కు పొందిన ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌కు సమాధానం చెప్పాలని కోర్టు నోటీసుల్లో పేర్కొంది. సోనియా గాంధీతోపాటూ ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు జారీ చేసింది.సోనియాగాంధీ 1983 ఏప్రిల్ 30న భారత పౌరసత్వం పొందిన విషయం తెలిసిందే. అయితే, అంతకు ముందే అంటే 1980లోనే ఆమె పేరు ఓటర్ల జాబితాలో చేర్చారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఢిల్లీకి చెందిన న్యాయవాది వికాస్ త్రిపాఠి రౌస్ అవెన్యూ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ ఏడాది సెప్టెంబర్‌లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు సరైన ఆధారాలు లేవని ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. దీంతో కోర్టు తీర్పును సవాల్ చేస్తూ న్యాయవాది వికాస్ త్రిపాఠి రౌస్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై రౌస్ అవెన్యూ కోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. ఈ మేరకు పౌరసత్వం రాకముందే ఓటర్ల జాబితాలో పేరు ఉండటంపై వివరణ ఇవ్వాలని సోనియా గాంధీకి నోటీసులు జారీ చేసింది. అదేవిధంగా ఢిల్లీ పోలీసులకు కూడా నోటీసులు పంపింది. అనంతరం కేసు తదుపరి విచారణను వచ్చే ఏడాది (2026) జనవరి 6కు వాయిదా వేసింది.ఇటలీలో జన్మించిన సోనియా గాంధీ 1968లో రాజీవ్ గాంధీని వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత 1983 ఏప్రిల్ 30న ఆమె భారత పౌరసత్వాన్ని అధికారికంగా స్వీకరించారు. అయితే, పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే అంటే 1980లోనే ఆమె పేరు ఓటర్ల జాబితాలో ఉంది. అయితే, ఈ విషయంపై 1982లో నిరసనలు వ్యక్తమవ్వడంతో ఆమె పేరును తొలగించారు. 1983 జనవరిలో తిరిగి చేర్చారు. ఆ ఏడాది ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం మంజూరైంది.

మిమ్మల్ని నిరాశపరిచాం... క్షమాపణలు కోరుతున్నా

ప్రయాణికులను తీవ్రంగా నిరాశపరిచినందుకు క్షమాపణలు కోరుతున్నామని ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను విడుదల చేశారు. ఇండిగో కొన్ని రోజులుగా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. సర్వీసుల రద్దు ఈ రోజు కూడా కొనసాగినప్పటికీ, పరిస్థితులు గాడిన పడుతున్నాయి. ఈ నేపథ్యంలో సంక్షోభంపై సీఈవో స్పందించారు. సంక్షోభం తర్వాత ఇండిగో మళ్లీ తన కాళ్లపై నిలబడిందని ఆయన తెలిపారు. తమ వైఫల్యం కారణంగా ప్రయాణికులను తీవ్రంగా నిరాశపరిచినందుకు చింతిస్తున్నామని పేర్కొన్నారు. వివిధ కారణాలతో ప్రయాణాలు చేస్తుంటారని, సంక్షోభం కారణంగా వేలాది మంది తమ ప్రయాణాలను కొనసాగించలేకపోయారని, ఇందుకు హృదయపూర్వక క్షమాపణలు కోరుతున్నానని పేర్కొన్నారు.లక్షలాది మంది ప్రయాణికులు రిఫండ్లను పొందినట్లు గుర్తుచేశారు. మిగిలిన ప్రయాణికులకు కూడా రిఫండ్ ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. విమానాశ్రయాల్లో చిక్కుకుపోయిన వారి లగేజీని ఇంటి వద్దకు చేర్చామని అన్నారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. నిన్నటి నుంచి వందకు పైగా గమ్యస్థానాలకు ఇండిగో సర్వీసులు ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రభుత్వానికి తమ సహకారం అందిస్తున్నామని అన్నారు. తాము విమానాల రద్దును నివారించలేకపోయామని, తమ ఇండిగో బృందం కష్టపడి పని చేస్తుందని హామీ ఇస్తున్నామని అన్నారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడం తమ ముఖ్య ప్రాధాన్యత అని అన్నారు. సంక్షోభం ఉన్నప్పటికీ తమ సేవలను వినియోగించుకుంటున్నారని, విమానాలను బుక్ చేసుకుంటున్నారని తెలిపారు. ఇది తమకు ప్రోత్సాహకరంగా ఉందని, తాము తప్పుల నుంచి పాఠాలను నేర్చుకున్నామని అన్నారు. ఈ పరిస్థితి ఎందుకు తలెత్తిందో అధ్యయనం చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రతి రాష్ట్రంలో కొనసాగాల్సిందే

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రతి రాష్ట్రం తప్పనిసరిగా కొనసాగించాల్సిందేనని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో, ఆ సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు నేడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ నిర్వహణలో ఎదురవుతోన్న పరిస్థితులను పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. పిటిషన్లపై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. బెంగాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగమైన బీఎల్ఓ (బూత్ లెవల్ అధికారులు), ఇతర అధికారులకు బెదిరింపులు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ ఘటనలను తీవ్రంగా పరిగణిస్తున్నామని, వీటిని తమ దృష్టికి తీసుకురావాలని లేకపోతే గందరగోళ పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. బీఎల్ఓలకు బెదిరింపులు వస్తే, ఎస్ఐఆర్ ప్రక్రియలో అంతరాయాలు ఏర్పడితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వారి భద్రతకు సంబంధించి తగిన ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. బీఎల్ఓలు ఒత్తిడికి గురైతే వారి స్థానంలో వేరే వారిని తీసుకోవడం వంటి పరిష్కార మార్గాలను అనుసరించాలని సూచించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రక్రియ నిర్వహణలో ఎటువంటి అవాంతరాలు ఏర్పడినా అధికారులను రక్షించడానికి పోలీసుల సహకారం తీసుకుంటున్నామని ఎన్నికల సంఘం కోర్టుకు తెలియజేసింది.

పోలీసులను వాడతాం!

రాకేశ్ ద్వివేదీ తన వాదనలు వినిపిస్తూ, 'పరిస్థితి మరింత తీవ్రమైతే, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని పోలీసులను తమ డిప్యుటేషన్ కిందకు తీసుకురావడం తప్ప ఈసీకి మరో మార్గం లేదని' అన్నారు. అయితే 'ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యే వరకు పోలీసులను ఈసీ తన అధికార పరిధిలోకి తీసుకోలేదని' జస్టిస్ బాగ్చి స్పష్టం చేశారు. దీనితో 'ఎస్ఐఆర్ విధులు నిర్వహిస్తున్న బీఎల్ఓలు, ఇతర అధికారులను బెదిరింపులకు గురిచేసినప్పుడు, అలాంటి సమస్యలను పరిష్కరించడానికి ఎలక్షన్ కమిషన్?కు అన్ని రాజ్యాంగ అధికారాలు ఉన్నాయని' రాకేశ్ ద్వివేది అన్నారు. 'ఎలాగైనా పరిస్థితులను చక్కదిద్దండి లేకపోతే అది అరాచకానికి దారితీస్తుంది. ఇది తీవ్రమైన సమస్య' అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఇక బంగాల్‌లో తీవ్ర ఒత్తిడికి గురికావడం వల్లే బీఎల్ఓలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనే వాదనను రాకేశ్ ద్వివేదీ తోసిపుచ్చారు. బీఎల్ఓలు ఒత్తిడికి గురవుతున్నారనే ప్రశ్నే లేదని పేర్కొన్నారు. ఎందుకంటే బీఎల్ఓలు రోజుకు 6 లేదా 7 ఇళ్లను, 30 నుంచి 35 మంది ఓటర్ల వివరాలను మాత్రమే తీసుకుంటారని చెప్పారు. దీనితో "బీఎల్ఓలు చేసేది డెస్క్ పని కాదు. వాళ్లు ఇంటింటికీ వెళ్లి, ఎన్యూమరేషన్ ఫారమ్‌లను నింపాల్సి ఉంటుంది. ఆపై దానిని అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇది పైకి కనిపించేంత సులభమైన పనికాదు" అని జస్టిస్ బాగ్చి అన్నారు. ఇక పిటిషనర్ సనాతని సంసద్, ఇతరుల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది వి.గిరి తన వాదనలు వినిపిస్తూ, ఎస్ఐఆర్ పని చేస్తున్న బీఎల్ఓలను, ఇతర అధికారులను హింసిస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అంతేకాదు వారిని రక్షించాలని ఎన్నికల కమిషన్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA**, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. **Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702**. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.